సూర్య 18వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

సోమవారం | 24 ఫిబ్రవరి 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

సంపుటి 18 | సంచిక 124

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం: శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం బ.ఏకాదశి ఉ.10.44, పూర్వాషాఢ సా.4.31, వర్జ్యం రా.12.36 నుంచి 2.13 వరకు రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.36 నుంచి 1.02 వరకు తిరిగి మ.2.51 నుంచి 3.36 వరకు

# పాక్‌పై భారత్ ఘనవిజయం

● ఐసీసీ ఈవెంట్లలో పాక్‌పై ఆధిపత్యాన్ని నిలుపుకున్న భారత్ ● ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి పాక్ ఔట్ ? ● కోహ్లీ సెంచరీ ● 6 వికెట్ల తేడాతో పాక్‌ను ఓడించిన టీమిండియా ● 111 బంతుల్లో 100 పరుగులు చేసిన కోహ్లీ ● రాణించిన శ్రేయాస్ అయ్యర్, శుభ్ మన్ గిల్

ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ వరుసగా రెండో విజయం సాధించింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో సూపర్ విక్టరీ సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్.. 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటైంది. ఈ టార్గెట్‌ని టీమ్‌ఇండియా 42.3 ఓవర్లలో వికెట్లు 4 కోల్పోయి ఛేదించింది.

వివరాలు-6లో



## 100*

దుబాయ్‌లో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన పాక్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. టీమిండియా బౌలర్లు విజృంభించడంతో పాక్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం, 242 పరుగుల లక్ష్యఛేదనలో టీమిండియా సునాయాసంగా విజయాన్ని అందుకుంది. కేవలం 4 వికెట్లు కోల్పోయి 42.3 ఓవర్లలో 244 పరుగులు చేసింది.

## ఏఐ రంగంలో ముందుకెళదాం



6 లో

● చంద్రయాన్ విజయం దేశానికి ఎంతో గర్వకారణం ● ఏఐతో గిరిజన భాషను పరిరక్షించిన తెలంగాణ ఉపాధ్యాయుడు ● అంతరిక్ష రంగంపై యువత ఆసక్తి చూపుతోంది ● దేశంలో ఊబకాయులు పెరుగుతున్నారు ● ఆహారంలో నూనెను తక్కువగా వాడితే.. ఊబకాయంతో పోరాడగలం ● మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ

## ఘనంగా మహా కుంభాభిషేకం

● వైభవంగా మహా సంప్రోక్షణ కార్యక్రమం ● హాజరైన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు ● స్వర్ణమయ పంచతల విమాన గోపురం వద్ద ప్రత్యేక ప్రార్థనలు

ఎన్నాళ్లో వేచిన సువర్ణ సంకల్పం సాకారమైంది. భక్తుల కొంగు బంగారం యాదగిరి గుట్ట బంగారు కొండగా సువర్ణశోభతో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. దివ్య సువర్ణ రాజగోపురాన్ని లక్ష్మీ నారాసింహుడికి అంకితం చేశారు. యాదగిరిగుట్ట స్వర్ణ విమాన గోపురాన్ని ఆవిష్కరించారు సీఎం రేవంత్ రెడ్డి. ఆలయంలో దివ్యవిమాన స్వర్ణ గోపుర మహాకుంభాభిషేకంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. పీఠాధిపతి మధుర కవి రామానుజ జీయర్‌తో కలిసి సంప్రోక్షణ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు సీఎం. 108 కలశాల్లో 40 జీవ నదుల నుంచి సేకరించిన పవిత్ర జలాలతో సంప్రోక్షణ చేశారు. ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కొత్త రూపు సంతరించుకుంది.



3 లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఎర్రన్నాయుడు తిరుగులేని నాయకుడు

● ఆత్మీయ బంధువు జయంతి సందర్భంగా ఎక్స్ వేదికగా చేసుకుని సీఎం వెల్లడి

తెలుగుదేశం పార్టీ నేత దివంగత కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులర్పించారు. ప్రజా సేవలో తిరుగులేని నిబద్ధత, నిజాయితీ, ఆత్మీయత కలబోసిన నాయకుడు ఎర్రన్నాయుడని కొనియాడారు. మూడు దశాబ్దాలకు మించిన రాజకీయ జీవితంలో మచ్చలేని చరిత్రను సొంతం చేసుకున్న తన ఆత్మీయ నేస్తం ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించు కుందామని సీఎం చంద్రబాబు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.



2 లో

## వేగవంతంగా బీటీ పిఎస్ పనులు పూర్తి


● నిర్దిష్ట గడువులోగా పనుల్లో వేగం పెంచడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసి టార్గెట్ విధించాలి ● సాంకేతిక సమస్యల సత్వర పరిష్కారానికి ఇంజనీర్లతో త్రిసభ్య కమిటీ ● భద్రాద్రి పవర్ ప్లాంటులో నాన్ టెక్నికల్ ఉద్యోగాలకు స్థానికులకు అవకాశం ● బిటిపిఎస్ అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క సమీక్ష

భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు జెన్‌కో అధికారులను ఆదేశించారు. ఆదివారం ప్రజాభవన్‌లో భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం అభివృద్ధి పురోగతి పనులపై జెన్‌కో అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్షించారు.



3 లో

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి




2 లో

● కనీస పెట్టుబడి రాక మిర్చి రైతులు నష్టాల పాలువుతున్నారు ● ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలి : వైఎస్ షర్మిల

మిర్చి, టమాట రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆదుకోవాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ధరలు పడిపోవటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని వైఎస్ షర్మిల చెప్పారు. రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోందని ఆమె అన్నారు.

## అంతా ఇంతే!




ఉత్పత్తులను ఆపేస్తే ఖచ్చితంగా దూరంగా ఉంటారు సార్

## క్షణక్షణం ఉత్కంఠ సన్నగిల్లుతున్న ఆశలు



3 లో

● శ్రీశైలం ఎడమగట్టు ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో ప్రమాద ఘటన ● శిథిలాల్లో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు సహాయ చర్యలు ● లోపల 8 మీటర్ల మేరకు మట్టి, నీరు చేరడంతో సహాయక చర్యలకు అడ్డంకులు

## కాన్షీరాం స్ఫూర్తిగా బీసీ పోరాటం



6 లో

మన మను అధర్మశాస్త్రాలు శూద్రులకు ఆస్తి ఉండకూడదని బోధించాయి.శూద్రులు మిగతా మూడు వర్ణాలకు సేవకులని తేల్చాయి తద్వారా బీసీలు కేవలము శ్రమ శక్తి పై ఆధారపడి బతికే వర్గాలుగా మారిపోయారు. స్వాతంత్ర్యానంతరం పరిశ్రమలు ,వ్యాపారాలు,స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతున్నా వారి వాటా నామ మాత్రమే.మెజారిటీ పరిశ్రమలు,వ్యాపారాలు రాజకీయ అండతో అగ్ర వర్ణ,అధిపత్య కులాలోచేతి లోకి వెళ్లి పోయాయి.

● అంబేద్కర్ రాజ్యాంగ సిద్ధాంతాలతో ముందుకు ● చత్రపతి శివాజీ, సాహూ మహారాజ్, పెరియర్, నారాయణ గురులు ఆదర్శంగా తీసుకుంటాం ● సర్వాయి పాపన్న, పండుగ సాయన్న, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య త్యాగాల స్ఫూర్తితో ముందుకు ● తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని పోరాటం చేస్తాం ● బిసి ఇంటెలెక్చువల్స్ ఫోరమ్ అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు

## శాంతి భద్రతల సమస్యలు సృష్టించే ప్రయత్నాలు



2 లో

● ఆ ప్రయత్నాలు సాగనివ్వం ● 11 సీట్లకు పరిమితమైనా వైసీపీలో మార్పు రాలేదు : రామ్మోహన్ నాయుడు

మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సంచలన ఆరోపణలు చేశారు. ఏపీలో శాంతిభద్రతల సమస్య సృష్టించాలన్నది ఆ పార్టీ అభిమ తమని.. ఆ పార్టీ కుట్రలను సాగనివ్వమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హెచ్చరించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 50 సంవత్సరాలు వెనక్కు వెళ్లిపోయిందని ఆయన ఆరోపించారు.



# ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలు తనకు మద్దతు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆదివారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో కృష్ణా - గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆలపాటి రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా మాట్లాడుతూ.. విద్యా వ్యాప్తి కోసం ఎటువంటి అదనపు పనులు లేకుండా చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి డీఎస్సీ ప్రకటించారని గుర్తు చేశారు. దీని ద్వారా ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కలుగుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ స్కూల్‌లో ఖాళీలు ఉన్నాయో.. వాటి ఆధారంగా ఉద్యోగాలను భర్తీ చేసే దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయ లేదని గుర్తు చేశారు. అప్పటి ప్రభుత్వంతో ఉపాధ్యాయులు సమస్యలపై పోరాడకుండా లాలూచీ పడ్డారని ఆరోపించారు. శాసనమండలిలో అమరావతి రాజధాని బిల్లు పెట్టినప్పుడు మీ గొంతు ఎందుకు లేవ లేదని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో మద్యం దుకాణాల ముందు ఉపాధ్యాయులను కాపలా ఉంచారని విమర్శించారు. ప్రభుత్వం వద్ద మీకు గౌరవం దక్కక పోతే మీ తరుపున తాను పోరాడతానని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యులు ఉపాధ్యాయులు తనకు మద్దతు తెలుపుతోన్నందుకు ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం కోసం పోరాడే వారిని గెలిపించాలంటూ ఉపాధ్యాయులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు.. ఫిబ్రవరి 28న జరగనున్నాయి.

## కాకినాడ పోర్టు సమీపంలో
# 92 టన్నుల రేషన్ స్వాధీనం



విజయవాడ: కాకినాడ పోర్టు సమీపంలో 92 టన్నుల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బియ్యం తరలిస్తున్న నాలుగు లారీలను సీజ్ చేశారు. రేషన్ బియ్యం తరలింపుపై కేసు నమోదు చేశాం. సీజ్ చేసిన బియ్యాన్ని గిడ్డంగికి తరలించాం. దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. రూ. 50 లక్షల విలువైన 420 ఫోన్లను విజయవాడ పోలీసులు రికవరీ చేశారు. వాటి యజమానులకు అందించాం. సాంకేతికత ఆధారంగా ఫోన్లను గుర్తించి రికవరీ చేశాం. ఫోన్ చోరీకి గురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. పెట్టుబడుల పేరుతో సైబర్ నేరాలు బాగా పెరుగుతున్నాయి. దురాశతో సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. తొలుత రూ. పది, వంద ఇచ్చి.. తర్వాత రూ. వేలు, లక్షలు లాగేస్తారు. రోడ్ సేఫ్టీ, సైబర్ సేఫ్టీపై ప్రజలు అవగాహన పెంచుకోవాలి. బైక్ చోరీ చేస్తే వెంటనే తెలిసే సాంకేతికత అందుబాటులోకి తెస్తున్నాం. అని విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. రేషన్ బియ్యం తరలింపుపై కేసు నమోదు చేసినట్లు జేసీ రాహుల్ మీనా తెలిపారు. రేషన్ బియ్యం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది

ఏపీలో నేడు గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. రోస్టర్ విధానంలో మార్పులు చేయాలంటూ అభ్యర్థులు గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేపడుతున్నప్పటికీ, ఏపీపీఎస్సీ ఈ పరీక్ష నిర్వహించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈ దశలో పరీక్ష వాయిదా వేయలేమని నిన్ననే స్పష్టం చేసింది. కాగా, నేడు పరీక్ష నిర్వహణపై ఏపీపీఎస్సీ స్పందించింది. రాష్ట్రంలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని వెల్లడించింది.

# ఎర్రన్నాయుడు తిరుగులేని నాయకుడు

- ఆత్మీయ బంధువు జయంతి సందర్భంగా ఎక్స్ వేదికగా చేసుకుని సీఎం వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ నేత దివంగత కేంద్రమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులర్పించారు. ప్రజా సేవలో తిరుగులేని నిబద్ధత, నిజాయితీ, ఆత్మీయత కలబోసిన నాయకుడు ఎర్రన్నాయుడని కొనియాడారు. మూడు దశాబ్దాలకు మించిన రాజకీయ జీవితంలో మచ్చలేని చరిత్రను సొంతం చేసుకున్న తన ఆత్మీయ నేస్తం ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందామని సీఎం చంద్రబాబు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

**ఎర్రన్న ఘాట్‌ను సందర్శించిన మంత్రులు**

కాగా శ్రీకాకుళం జిల్లా, కోటబొమ్మాళి మండలం, నిమ్మాడలోని దివంగత నేత మాజీ కేంద్ర మంత్రి కింజరావు ఎర్రన్నాయుడు ఘాట్‌ను ఎర్రన్న తనయుడు, కేంద్ర మంత్రి కింజరావు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు (ఎర్రన్నాయుడు సోదరుడు) ఆదివారం (ఈనెల 16న) సందర్శించారు. ఆదివారం (23న) ఎర్రన్నాయుడు జయంతి వేడుకల నిర్వహణపై ఆయన సోదరులు కింజరావు ప్రభాకర్, హరివరప్రసాద్‌లతో చర్చించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రన్నాయుడు సమాధి వద్ద ఆయన కుటుంబ సభ్యులు నివాళులర్పించారు.

## రిజిస్ట్రేషన్ల శాఖ డైరీ ఆవిష్కరణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రిజిస్ట్రేషన్ల శాఖకు వీలైనంత త్వరగా కొత్త బిల్డింగుల నిర్మించి ఇస్తామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ఇవాళ(ఆదివారం) ఆంధ్రప్రదేశ్ సబ్ రిజిస్ట్రార్ల అసోసియేషన్, రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ ఉద్యోగుల సంఘం సంయుక్త సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ పాల్గొని డైరీ ఆవిష్కరించారు. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు రద్దు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసినందుకు ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ ఉద్యోగులు కృతజ్ఞతలు తెపారు. ప్రజలతో మమేకమై మంచి సేవలు అందించి ప్రభుత్వానికి పేరు తీసుకురావాలని ఉద్యోగులను మంత్రి అనగాని సత్య ప్రసాద్ కోరారు. ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేసే విషయంలో ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకువస్తానని మంత్రి అనగాని సత్య ప్రసాద్ హామీ ఇచ్చారు. రిజిస్ట్రేషన్ శాఖలో ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని, ఆ పోస్టులను సచివాలయ సిబ్బందితో భర్తీ చేయిస్తామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ హామీ ఇచ్చారు.

## కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంను
# భారీ విజయంతో గెలిపించాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉభయ గోదావరి ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గం ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయమే లక్ష్యంగా పనిచేద్దామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం రాజమహేంద్రవరంలోని తన కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మంత్రి దుర్గేష్ అవగాహన సదస్సును నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, యువత బంగారు భవిష్యత్ కు కూటమి ప్రభుత్వం ఇస్తోన్న ప్రాధాన్యతను వివరించి కూటమి అభ్యర్థి రాజశేఖరం గెలువు ఆవశ్యకతను తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ మరో నాలుగు రోజుల్లో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువత తమ అమూల్యమైన తొలి ప్రాధాన్యత ఓటుతో ఉభయ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కు వేసి గెలిపిద్దామన్నారు. పేరాబత్తుల రాజశేఖరంను శాసనమండలికి పంపించే క్రమంలో ఆయన గెలువు కోసం నిరంతరం శ్రమిద్దామన్నారు. పట్టభద్రుల సమస్యలపై పూర్తి అవగాహన ఉండి పోరాట పటిమ చూపగలిగిన వ్యక్తి రాజశేఖరం అని, నిజాయితీ గలిగిన నాయకుడు, యువతకు అందుబాటులో ఉండే సేవకుడు రాజశేఖరం అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో మాదిరి విద్యావంతులంతా పట్టభద్రుల ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పిలువునిచ్చారు. నిరుద్యోగ నిర్మూలన, విద్యారంగ పటిష్టత, ఉద్యోగ అవకాశాల కల్పనే ధ్యేయంగా పని చేస్తున్న కూటమి నిబద్ధత వైపే పట్టభద్రులంతా మొగ్గుచూపాలని కోరారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా ఓటు వేయాలని అభ్యర్థిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

# ఏపీలో శాంతి భద్రతల సమస్యలు సృష్టించే ప్రయత్నాలు

- ఆ ప్రయత్నాలు సాగనివ్వం
- 11 సీట్లకు పరిమితమైనా వైసీపీలో మార్పు రాలేదు



సాగనివ్వమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హెచ్చరించారు.

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సంచలన ఆరోపణలు చేశారు. ఏపీలో శాంతిభద్రతల సమస్య సృష్టించాలన్నది ఆ పార్టీ అభిమతమని.. ఆ పార్టీ కుట్రలను సాగనివ్వమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హెచ్చరించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 50 సంవత్సరాలు వెనక్కు వెళ్లిపోయిందని ఆయప ఆరోపించారు. జగన్ అహంకారం లెక్కలేనితనం కారణంగానే ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని.. అయినా ఆ పార్టీ ధోరణిలో ఇంకా మార్పు రావటం లేదని అన్నారు. ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శలు చేశారు. ఇవాళ స్వర్గీయ కింజరావు ఎర్రన్నాయుడు 68వ జయంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లా టీడీపీ కార్యాలయంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, జిల్లా టీడీపీ నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఎర్రన్న ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. ఎర్రన్నాయుడు బడుగు బలహీన వర్గాల నాయకుడని రామ్మోహన్ నాయుడు కొనియాడారు. దివంగత ఎన్టీఆర్ ఆశయ సాధనకు ఎర్రన్న పనిచేశారని తెలిపారు. నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేశారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుర్తుచేశారు. వైసీపీని ప్రజలు మర్చిపోయారు... కాబట్టే ఏదో ఒక హంగామా చేస్తున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై వైసీపీ పోరాటం చేయటం లేదని అన్నారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా రాలేదని, జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇవ్వలేదని పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేశారని ధ్వజమెత్తారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మను గెలిపించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కోరారు. ప్రజలు కూటమి ప్రభుత్వ కార్యక్రమాలను స్వాగతిస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పెద్దఎత్తున జరుగుతుందని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం , వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికు ఎన్నికల కోడ్ తెలియదా అని ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతల సమస్య సృష్టించడానికి వైసీపీ కుట్ర పన్నిందని.. ఆ పార్టీ కుట్రలను సాగనివ్వమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హెచ్చరించారు.


## గవర్నర్ ప్రసంగానికి సభ్యులంతా హాజరుకావాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అసెంబ్లీ ఏర్పాట్లకు సంబంధించి ఆది వారం స్పీకర్ అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణ రాజు , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తాతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశవు ముఖ్యాంశాలపై చర్చ జరిగింది. ముఖ్యంగా గవర్నర్ ప్రసంగం జరిగే రోజు ఉదయం 9.30 గంటలకు సభ్యులందరూ సభలో హాజరు కావాల్సి ఉంటుంది. బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు, అధికారుల వ్యక్తిగత సహాయకులకు () పాసులు జారీ చేయబడవు. అందువల్ల వారికి ప్రవేశం ఉండదు. సభ్యులు సహకరించాలని విజ్ఞప్తి చేయబడింది. ముఖ్యమంత్రిని కలిసే సందర్శకులు, ప్రతినిధులు శాసనసభ ప్రాంగణంలో అనుమతించరు. కావున, వారు ముఖ్యమంత్రిగారి కార్యాలయంలోనే భేటీ కావాలి. శాసనసభ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పోలీసు శాఖకు సహకరించాలని అందరినీ కోరారు. సమావేశాల సమయంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియా పాయింట్, కొత్తగా నిర్మిస్తున్న క్యాంటీన్‌ను గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

- కనీస పెట్టుబడి రాక మిర్చి రైతులు నష్టాల పాలువుతున్నారు
- ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మిర్చి, టమాట రైతులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆదుకోవాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ధరలు పడిపోవటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని వైఎస్ షర్మిల చెప్పారు. రాష్ట్ర రైతాంగాన్ని ఎర్రబంగారం ఏడిపిస్తోందని ఆమె అన్నారు. మిర్చి పంట నష్టాల ఘాటుకు రైతన్న ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడికి పెట్టిన పైసలు రాక అడ్డికి పావుషేరు కింద అమ్ముకుంటూ రైతు కన్నీళ్లు పెడుతున్నారని చెప్పారు. క్వింటాకు రూ. 15 వేల నష్టంతో అమ్ముకుంటుంటే.. అండగా నిలవాల్సిన కూటమి ప్రభుత్వం .. మిర్చి రైతుల కళ్లలో కారం కొడుతుందని ఆరోపించారు. ఇవాళ(ఆదివారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో షర్మిల మాట్లాడారు. మిర్చి రైతులకు రూ.11 వేల మద్దతు ధర ఇచ్చి ఉద్ధరించినట్లు .. కూటమి ప్రభుత్వం గప్పాలు కొడుతుందని వైఎస్ షర్మిల చెప్పారు. ఎకరాకు లక్షన్నర పెట్టుబడి పెడితే వచ్చే ఆదాయం .. లక్షన్నర లేదని రైతులు కంటతడి పెడుతున్నారని వాపోయారు. కౌలు రైతుకు అదనంగా రూ.50 వేలకు నష్టమే అంటూ అల్లాడుతున్నారని చెప్పారు. నిజంగా రాష్ట్ర రైతులపై కేంద్రానికి ప్రేమనే ఉంటే.. వెంటనే మిర్చి పంటకు కనీస మద్దతు ధర రూ.26 వేలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే నష్టపోతున్న మిర్చి రైతును ఆదుకొనేలా.. ధరల స్థిరీకరణ నిధిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. కేంద్రం ఇచ్చే ధరతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతుకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మిర్చి రైతు విలవిల లాడుతుంటే టమాట సాగు చేస్తున్న రైతులకు తీరని కష్టాలు వచ్చి పడ్డాయని వైఎస్ షర్మిల అన్నారు. గిట్టుబాటు ధర, కనీసం పెట్టుబడి రాక, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ధరలు పడిపోవటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని చెప్పారు. మార్కెట్‌లో కేజీ టమాట రూ.15లు పలుకుతుంటే .. రైతుకు కిలో రూ. 3 నుంచి రూ. 4లు కూడా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రెండున్నర లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన చోట రూ. 50 వేలు కూడా ఆదాయం లేదంటే .. టమాటా రైతుకు ఎంత అన్యాయం జరుగుతుందో అర్థం అవుతుందని తెలిపారు. వెంటనే టమాటా రైతును ఆదుకోవాలని, టమాటా ధరలు పడిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## మూలాలు మరచిపోని
## ప్రజా నాయకుడు కింజరాపు ఎర్రన్నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరచిపోని ప్రజా నాయకుడు కింజరావు ఎర్రన్నాయుడు అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఆయన స్పందించే విధానం, అనేక క్లిష్టమైన సమస్యలపై పోరాటం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. రాష్ట్రానికి, తనిని నమ్ముకున్న ప్రజలకి న్యాయం చెయ్యాలనే బలమైన సంకల్పం ఉంటే భాష అసలు సమస్యే కాదంటూ ఢిల్లీ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసారు ఎర్రన్న. ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన ఉత్తరాంధ్ర ముద్దు బిడ్డ కింజరావు ఎర్రన్నాయుడు గారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నానని ఆయన వివరించారు.

# ప్రజా సమస్యలు గురించి కాదు, సభ్యత్వం గురించే అసెంబ్లీకి

- బడ్జెట్ సమావేశాలకు హాజరవుతున్న జగన్‌పై కూటమి విమర్శలు
- టీడీపీ సభ్యులంతా సభకు హాజరు



ప్రతిపక్ష హోదా నాయకుడిగా తనకు హోదా కేటాయిస్తానే అసెంబ్లీకి హాజరవుతానంటూ గతంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ సిహెచ్ అయ్యన్నపాత్రుడికి వైఎస్ జగన్ లేఖ రాశారు. సభలో సంఖ్య బలం లేకుంటే.. అలా ఇవ్వడం కుదరదని ఆయన స్పష్టం చేశారు. దీంతో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఏపీ హైకోర్టును మాజీ సీఎం వైఎస్ జగన్ ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో విచారణలు కొనసాగుతోన్న సంగతి తెలిసిందే.

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి అంటే.. సోమవారం నుంచి ఈ సమావేశాలు ప్రారంభమవుతోన్నాయి. అయితే ఈ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలని వైసీపీ నిర్ణయించింది. ఎమ్మెల్యే జగన్.. తన సభ్యులతో కలిసి సభకు వస్తోంది ప్రజా సమస్యలపై చర్చకు కాదు.. సభలో సభ్యత్వాన్ని కాపాడుకోవడానికి అంటూ అధికార పక్షం ఎద్దేవా చేస్తోంది. 60 రోజులు వరుస పని దినాల్లో అసెంబ్లీకి హాజరు కాకుంటే.. సభలో సభ్యత్వాన్ని రద్దు చేసే హక్కు ఉందంటూ నిబంధనలను అసెంబ్లీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఇప్పటికే ప్రకటించారు. ఆ క్రమంలో ఆర్టికల్ 101 క్లాజ్ 4 ప్రకారం వరుసగా 60 రోజులు సభకు రాకుంటే.. సభ్యత్వం రద్దు చేయొచ్చుంటూ నిబంధన చెబుతోందని వారు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు అధికార టీడీపీ సభ్యులు అందరూ ఈసారి నేరుగా సభకు వచ్చే అవకాశముందని సమాచారం. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ఈ సారి వెంకటపాలెంలోని వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ అధినేత, సీఎం చంద్రబాబుతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా నివాళులు అర్పించే కార్యక్రమంపై తీవ్ర సంగ్దిగ్దత నెలకొంది. అయితే సోమవారం ఉదయం 9.45 గంటలకు సీఎం చంద్రబాబు అసెంబ్లీకి చేరుకోనున్నారు. ఉభయసభల నుద్దేశించి గవర్నర్‌కు గార్డ్ ఆఫ్ ఆనర్ అనంతరం సీఎం చంద్రబాబు ఆయనకు స్వయంగా స్వాగతం పలకనున్నారు. సీఎంతో పాటు శాసన మండలి చైర్మన్, అసెంబ్లీ స్పీకర్ సైతం గవర్నర్‌కు అసెంబ్లీ వద్ద స్వాగతం పలక నున్నారు. ఆ తర్వాత అసెంబ్లీలో ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ సందేశం చదివి వినిపించనున్నారు. అనంతరం ఏపీ అసెంబ్లీ వాయిదా పడనుంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మార్చి 28వ తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజు.. వ్యవసాయ బడ్జెట్‌ను ఆ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టనున్నారు. అందుకు తగిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఇక అసలు అయితే రాష్ట్ర బడ్జెట్‌ను మార్చి 4వ తేదీన సభలో ప్రవేశపెట్టాలంటూ గతంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఫిబ్రవరి 28వ తేదీనే సభలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీకి వస్తున్న వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. అసెంబ్లీ సమావేశాలు అన్నింటికి హాజరవుతారా? లేకుంటే.. తొలి రోజు వచ్చి.. అటెండెన్స్ వేయించుకొని వెళ్లి పోతారా? అనేది సందేహమనే ఓ చర్చ సైతం సాగుతోంది. ఎందుకంటే..


## అపోలోకు పవన్
# దుబాయ్‌లో మంత్రి లోకేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈసారి సమావేశాల్ని సుదీర్ఘంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే తిరిగి అసెంబ్లీకి రావాలని వైసీపీ అధినేత జగన్ నిర్ణయించారు. గతంలో ఏడు నెలల క్రితం ప్రభుత్వం విపక్ష హోదా ఇవ్వనందుకు నిరసనగా అసెంబ్లీకి బాయ్ కాట్ చేసి వెళ్లిపోయిన జగన్.. ఆ తర్వాత తిరిగి రాలేదు. అయితే తాజాగా డిప్యూటీ స్పీకర్ రఘురామ .. జగన్ వరుసగా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే రూల్స్ ప్రకారం వేటు వేస్తామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో జగన్ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకున్నారు. అపోలోలో పవన్ కు స్కానింగ్, ఇతర పరీక్షలు చేశారు. రిపోర్ట్స్ పరిశీలించిన వైద్యులు పలు సూచనలు చేశారు. మరికొన్ని వైద్య పరీక్షలు అవసరం ఉందని తెలిపారు. దీనిపై వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ స్పందించారు. పవన్ కళ్యాణ్ ఏపీ ఆస్పత్రుల్ని వదిలి ఇలా తెలంగాణలోని హైదరాబాద్ అపోలో ఆస్పత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవడమేంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆస్పత్రులపై ఆయనకు నమ్మకం లేదా అని అడిగారు.

# ఉపాధ్యాయుల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించాలి
- తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అభివృద్ధి, సంక్షేమం కోసం పోరాడే వారిని గెలిపించాలంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు ఉపాధ్యాయులకు సూచించారు. ఆదివారం నాడు పొన్నూరు టౌన్ లో శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర గారి నేతృత్వంలో జరిగిన ఉపాధ్యాయుల సంఘ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ, ఎనిమిది నెలల కూటమి పాలనలో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను అధిగమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు, ఉపాధ్యాయులు సమస్య లను చెప్పడానికే భయపడే పరిస్థితులు ఉన్నాయని, ప్రస్తుతం ప్రజాస్వామ్య వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి మొదటి ప్రాధాన్య ఓటు వేయాలని పిలువునిచ్చారు. ఉపాధ్యాయులు, ప్రైవేటు టీచర్లు, ఇతర ఉద్యోగుల సమస్యలను శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. జగన్‌రెడ్డి పాలన లో వ్యవస్థలు నాశనమైన తీరును వివరించారు. గత ఆరు పర్యాయాలుగా శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర గారిని మంచి మెజారిటీతో గెలిపించారని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అదే విధంగా గెలిపించి పొన్నూరు నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలబెట్టాలని కోరారు.



## పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా
# ప్రజల పక్షాన పోరాటం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖ రీజినల్ కోఆర్డినేటర్‌గా తనను నియమించినందుకు వైఎస్సార్‌సీపీ నేత మాజీ మంత్రి కురసాల కన్న బాబు పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లా డుతూ.... వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు అంతా ఒక టీమ్ వర్క్‌గా పనిచేయాలని పిలుపిచ్చారు. గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించి విశాఖ యువత రోడ్డు ఎక్కితే... రాష్ట్రం అంతా ఈ సమస్య తీవ్రత తెల్సిందని అన్నారు. అసలైన యువగళం ఎలా ఉంటుందో... పాలకులకు తెలిసిందన్నారు. పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా వైఎస్సార్‌సీపీ ప్రజల పక్షాన పోరాడుతుందని కన్నబాబు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు మడత పెట్టి బీరువాలో పెట్టేశారని విమర్శించారు. రాష్ట్రంలో రెండే రెండు పథకాలు అమలు అవుతున్నాయని, అవి చంద్రన్న పగ, దగా పథకాలు మాత్రమేనని అన్నారు. త్వరలోనే ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటన చేస్తానని.. జనసేన పార్టీని ఉద్దేశించి కన్నబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగన్ సైన్యంలా ముందుకు కదులుతామని... మాది జగన్ సేన అని, రాష్ట్రంలో ఉన్న అన్ని సేనల కంటే జగన్ సేన చాలా బలమైనదని అన్నారు. పార్టీకి కీలక నేతలు రాజీనామాపై స్పందించిన ఆయన... పార్టీని కొంతమంది విడిచిపెట్టడం, మరి కొంతమంది రావడం రాజకీయాలలో సర్వసాధారణమని అన్నారు. వెళ్లిన వారు వెనక్కి వస్తారని...కొత్తగా ఎవరూ వెళ్లరని కన్నబాబు స్పష్టం చేశారు.

# నీరా కేఫ్ను ఎత్తివేయాలని కుట్ర



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: నెక్లెస్ రోడ్డులో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీరా కేఫ్ను సుల్తాన్ బజార్లోని చాట్ భండార్లాగా మార్చారని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్పై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. త్వరలోనే నీరా కేఫ్ను ఎత్తేస్తున్నారని వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆదివారం ఆ కేఫ్ను శ్రీనివాస్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నీరా కేఫ్ రూపురేఖలు మార్చారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో కేఫ్ ఎత్తివేసే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. అంతరించిపోతున్న కులవృత్తులను పునరుద్ధరణ చేసి.. కులవృత్తులను బాగుచేయాలని నాడు కేసీఆర్ ఆలోచన చేశారు. ఈ నేపథ్యంలో అంతరించిపోతున్న నీరాను అందుబాటులోకి తెచ్చి గౌడన్నలకు ఆసరాగా నిలవాలనుకున్నాం. కల్లు, నీరాలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. నా జాతిలో ఉన్న అమృతం లాంటి నీరాను ప్రపంచానికి మరోసారి పరిచయం చేశాం. బీసీ కార్పొరేషన్ ద్వారా రూ. 20 కోట్లతో దేశంలో ఎక్కడా లేనివిధంగా నీరా పాలసీ తీసుకొచ్చాం. ఆ పాలసీలో నీరాను గౌడ కులస్తులే అమ్మాలని నిర్ణయించామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.
ఈ క్రమంలోనే నెక్లెస్ రోడ్డులో ఆధునికీకరించిన బిల్డింగ్లో నీరా కేఫ్ను ఏర్పాటు చేశాం. ఇవాళ ఈ నీరా కేంద్రాన్ని ప్రైవేట్ పరం చేసి శంకర్ రెడ్డి అనే వ్యక్తికి ఇచ్చారని తెలిసింది. దీన్ని సుల్తాన్ బజార్లో ఉండే చాట్ భండార్ లాగా మార్చారు. మేము ఏర్పాటు చేసిన ఏసీ, అద్దాలు అన్నీ తీసేసి నీరా కేంద్రం రూపురేఖలు మార్చారు. ఈ కేఫ్ను ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చి గౌడన్నల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. గౌడన్నల గుండెలపై తన్నారు. నీరా పాలసీ ఎత్తేస్తూ, నీరా కేంద్రాన్ని ఎత్తేస్తూ ప్రైవేట్ పరం చేయడం బాధాకరం అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

## తెలంగాణలో టీడీపీకి పునర్వైభవం

### టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పునర్ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని ఆ పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల నాటికి పార్టీని మరింత బలోపేతం చేస్తామని, యువనేత, ఏపీ మంత్రి నారా లోకేష్ బాబు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ తమ పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తలను సమీకరించుకుంటూ..ప్రజల్లోకి వెళ్తామని తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన తప్పుల తడకగా ఉందన్నారు. ఏ కులానికి అన్యాయం జరుగకుండా చర్యలు చేపట్టాని, ఆన్లైన్ విధానం కాకుండా..ప్రభుత్వ సిబ్బందితో పకడ్బందీగా కులగణన నిర్వహించి, కులాల లెక్కలు తేల్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తెలంగాణలో 3 రోజులు మద్యం దుకాణాలు బంద్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి : మందు బాబులకు బ్యాడ్ న్యూస్. ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు మద్యం దుకాణాలను మూసివేయ నున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు వైన్ షాపులు మూసి ఉండనున్నాయి. మద్యం దుకాణాలతో పాటు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు కూడా బంద్ కానున్నాయి. వరంగల్ %-% ఖమ్మం %-% నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ %-% నిజామాబాద్ %-% ఆదిలాబాద్ %-% కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. మెదక్ %-% నిజామాబాద్ %-% ఆదిలాబాద్ %-% కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి కూడా అదే రోజు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల పరిధిలో మద్యం దుకాణాలను మూసివేయనున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు

## రాజన్న సేవలో ప్రభుత్వ విప్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వేములవాడ నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి సెక్రటరీ విశ్వనాథన్, ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచంగా నిలుస్తున్నదని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. అమృత్ టెండర్ల స్కామ్ నుంచి మొదలుకొని సివిల్ సప్లైస్ స్కామ్ వరకు కేంద్ర ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించి స్కామ్ లకు పాల్పడుతున్నా కాపాడుతున్నదని ఆయన మండిపడ్డారు. సాక్ష్యాదారాలతో సహా అనేకసార్లు కేంద్రానికి ఫిర్యాదు చేసిన మౌనం వహిస్తున్నదన్నారు కేటీఆర్. గతంలో కాళేశ్వరం ప్రమాదంపైన అఘామేగాలపై స్పందించిన కేంద్రం%ొ% మెన్న సుంకిశాల ప్రమాదం పైన కానీ, నేడు ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై స్పందించడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. బీజేపీ పార్టీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ ను కాపాడుతున్నదన్నది మిలియన్ డాలర్ ప్రశ్నగా మారిందని ఆయన అన్నారు. సరైన సమయంలో రేవంత్ బీజేపీలో చేరతానని హామీ ఇవ్వడం వల్లనే కేంద్రం అయనను కాపాడుతుందన్న అనుమానం ఉందని కేటీఆర్ ఆరోపించారు.

## ప్రజలకు లబ్ధి చేకూర్చే కార్యక్రమాలు చేస్తున్నాం

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: ప్రజలకు లబ్దిచేకూర్చే కార్యక్రమాలను చేపడు తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఆదివారంకరీంనగర్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, ఉద్యోగ నియామక ప్రక్రియ వంటి కీలక అంశాలపై స్పందించారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ వైఖరి ఏమిటి? అంటూ ప్రశ్నించిన మంత్రి, త్వరలో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. బీజేపీ నిజంగా బీసీలకు న్యాయం చేయాలనుకుంటే పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేస్తుందా లేదా? అని సూటిగా ప్రశ్నించారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో కూడా పరిష్కార మార్గాన్ని సూచించింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని పదేళ్లు ఎదురుచూశారని గుర్తుచేసిన శ్రీధర్ బాబు, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శకంగా ఉద్యోగ నియామక ప్రక్రియను ప్రారంభించామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో చిన్న చిన్న సాంకేతిక సమస్యల కారణంగా వేలాది మంది యువతకు ఉద్యోగాలు దక్కలేదని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీలు ఒకరికొకరు మద్దతుగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించిన మంత్రి, తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రూప్-1 నోటిఫికేషన్ ఒక్కటే ఇచ్చారని.. అది కూడా కాంగ్రెస్ హయాంలో మాత్రమే విడుదలైనట్లు గుర్తుచేశారు. బీజేపీకి నిజంగా ఉద్యోగ నియామకాలపై చిత్తశుద్ధి ఉంటే ఆ సమయంలో ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

# ఘనంగా మహా కుంభాభిషేకం

- వైభవంగా మహా సంప్రోక్షణ కార్యక్రమం
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు
- స్వర్ణమయ పంచతల విమాన గోపురం వద్ద ప్రత్యేక ప్రార్థనలు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఎన్నాళ్లో వేచిన సువర్ణ సంకల్పం సాకారమైంది. భక్తుల కొంగు బంగారం యాదగిరి గుట్ట బంగారు కొండగా సువర్ణశోభతో దేదీప్యమానంగా వెలిగిపోతోంది. దివ్య సువర్ణ రాజగోపురాన్ని లక్ష్మీ నారాసింహుడికి అంకితం చేశారు. యాదగిరిగుట్ట స్వర్ణ విమాన గోపురాన్ని ఆవిష్కరించారు సీఎం రేవంత్ రెడ్డి. ఆలయంలో దివ్యవిమాన స్వర్ణ గోపుర మహాకుంభాభిషేకంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. పీఠాధిపతి మధుర కవి రామానుజ జీయర్తో కలిసి సంప్రోక్షణ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు సీఎం. 108 కలాశాల్లో 40 జీవ నదుల నుంచి సేకరించిన పవిత్ర జలాలతో సంప్రోక్షణ చేశారు. ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో ఏ దేవాలయంలో లేని విధంగా ఆలయ విమానం గోపురం స్వర్ణమయమైంది. బంగారు తొడుగులతో స్వామివారి ప్రతిమ దేదీప్యమానంగా వెలుగుతూ ఆకర్షణీయంగా కనువిందు చేస్తోంది. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురంగా రికార్డు సృష్టించింది.
యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని మాజీ సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచి పోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ ఉద్ఘాటన తర్వాత లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయాలని నిర్ణయించారు. ఆలయ హుండీ కానుకలు, భక్తుల దాతలతో వచ్చిన 68.84 కిలోల బంగారంతో ప్రధానాలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడం చేయించారు. యాదగిరిగుట్ట ఆలయంలో బంగారు గోపురాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఆలయంలో జరిగిన దివ్య విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేక మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మహా పూర్ణాహుతిలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణకుంభ స్వాగతం పలికి రేవంత్ దంపతులకు వేదపండితులు ఆశీర్వాదం ఇచ్చారు. ఐదు రోజులుగా స్వర్ణ విమానావిష్కరణ, మహా సంప్రోక్షణ, మహా కుంభాభిషేకాలను ఆలయ అర్చకులు వేద పండితులు వైభవంగా నిర్వహించారు. ఆలయ ఉత్తర తిరువీధిలో నారసింహ హోమం, మహా కుంభాభిషేకంతో పాటు పంచకుండాత్మక యాగం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. హోమ గుండాల మధ్యలో స్వామివారిని ఆవాహన చేసి ప్రతిష్టించి 108 మంది రుత్వికులు యజుర్వేదాలు ఆలపించారు. వానమామలై మధుర పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 60మంది రుత్వికులు లక్ష్మీ, నరసింహ, సుదర్శన, రామాయణం, భాగవతం, మూల మంత్ర హవనాలు, మూల మంత్ర జపాలతో పాటు ఉదయం సాయంత్రం విష్ణు, నరసింహ, రామాయణం, భాగవత పారాయణాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు.

**దివ్య విమాన రాజగోపురం విశేషాలు**

ప్రధానాలయ పంచతల విమాన గోపురం ఎత్తు 47 అడుగులతో అతి ఎత్తైన స్వర్ణ గోపురంగా రికార్డు సృష్టించింది. స్వర్ణ గోపురానికి ఆరడుగుల ఎత్తుతో సుదర్శన చక్రాన్ని రూపొందించారు. 16 కర్ణకూటములు, 16 ముఖశాలలు, నాలుగు మహా నాసికాలు, 24 కేశమూర్తి, నాలుగు తార్క్ష్య,పక్ష్య,గరుడ, సుపర్ణ మూర్తులు, నాలుగు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధ మూర్తులు, ఐదు నరసింహ మూర్తులు, 8 సింగం మూర్తుల రూపాలు రూపొందించారు. విమానంపై ఉన్న నరసింహ అవతారాలు, కేశవ నారాయణ, లక్ష్మి, గరుడ మూర్తి ఆకారాలు భక్తులకు ఆధ్యాత్మిక శోభతో కనువిందు చేస్తున్నాయి.

**నానో టెక్నాలజీ.. 50 ఏళ్ల గ్యారంటీ..**

మహాబలిపురంలో రాగి తొడుగులను తయారు చేసి చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీ ద్వారా స్వర్ణ కవచాలను ఆలయ గోపురానికి ఏర్పాటు చేశారు. గత ఏడాది దసరా రోజున చేపట్టిన స్వర్ణ తాపడం పనులు ప్రారంభించారు. స్వర్ణ తాపడం పనుల కోసం స్వామి వారికి హుండీల ద్వారా 1300 కిలోల వెండి, నగల రూపంలో వచ్చిన బంగారాన్ని విమాన గోపురం తయారీకి వినియోగించింది. గర్భాలయంపై 49.5 అడుగుల ఎత్తు, 10,857 చదరపు అడుగుల మేర ఉన్న విమానానికి 68 కిలోల బంగారంతో తాపడం పనులు పూర్తి చేశారు. 50.5 అడుగులతో దేశంలోనే అత్యంత ఎత్తయిన పంచతల గోపురంగా నిలుస్తోంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ఆలయ గోపురానికి స్వర్ణ తాపడం లేదు. నానో టెక్నాలజీతో 24 క్యారెట్ల బంగారం తాపడంతో 50 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేశారు.





# వేగవంతంగా బిటిపిఎస్ పెండింగ్ పనులు పూర్తి

- నిర్దిష్ట గడువులోగా పనుల్లో వేగం పెంచడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసి టార్గెట్ విధించాలి
- సాంకేతిక సమస్యల సత్వర పరిష్కారానికి ఇంజనీర్లతో త్రిసభ్య కమిటి
- వేగవంతంగా విద్యుత్తు ఉత్పత్తి పుణరుద్ధరణకు కమిటి దోహదం
- భద్రాద్రి పవర్ ప్లాంటులో నాన్ టెక్నికల్ ఉద్యోగాలకు స్థానికులకు అవకాశం
- ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ద్వారా నాన్ టెక్నికల్ఉద్యోగుల నియామకం
- బొగ్గు బూడిదతో ఇటుకల తయారీకి యువతకు ప్రోత్సాహం
- బిటిపిఎస్ అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క సమీక్ష



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మల్లు జెన్కో అధికారులను ఆదేశించారు. ఆదివారం ప్రజాభవన్లో భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం అభివృద్ధి పురోగతి పనులపై జెన్కో అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్షించారు. ఈ సమావేశానికి ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా హాజరయ్యారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బిహెచ్ఎల్ కంపెనీ వారు అగ్రిమెంట్ ప్రకారం చేయాల్సిన ఎలక్ట్రికల్, సివిల్, మెకానికల్ పెండింగ్ పనులను పూర్తి చేయడానికి నిర్దిష్ట గడువు నిర్దేశించి దానికి అనుగుణంగా పనులు చేయించాలని అధికారులకు సూచించారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ యూనిట్-1ఉత్పత్తికి సంబంధించి కాలిపోయిన జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల గురించి ఆరా తీశారు. మరమత్తు పనులు చేయడానికి టెండర్ పిలిచామని, పనులు పురోగతిలో ఉన్నాయని చీఫ్ ఇంజనీర్ పి.వి శ్రీనివాస్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఇలాంటి సంఘటన మళ్లీ పునరావృతమైనప్పుడు విద్యుత్తు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ఉండడానికి స్పేర్ గా జనరేటర్ ట్రాన్స్ఫార్మర్ మరొక్కొటి కొనుగోలు చేస్తున్నామని, దీనికి కూడా టెండర్ పిలిచినట్లు చెప్పారు. ఎలక్ట్రికల్, మెకానికల్ కు సంబంధించిన అదనపు పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. జెన్కో పరిధిలోని విద్యుత్తు కేంద్రాల్లో సాంకేతిక సమస్యలతో ఏదైనా సంఘటన జరిగి ఉత్పత్తి నిలిచిపోతే వీలైనంత తొందరగా పునరుద్ధరణ చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవడానికి డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్ అధికారులతో త్రి సభ్య కమిటీ వేయాలని ఆదేశించారు. విద్యుత్తు ఉత్పత్తిలో తలెత్తిన సాంకేతిక సమస్యను పరిష్కరించడానికి తీసుకోవలసిన అన్ని చర్యల గురించి త్రీ మెన్ కమిటీ నిర్దిష్ట గడువులోగా సమీక్షించి తగిన నివేదికను బోర్డుకు సమర్పించాలని, ఆ తర్వాత బోర్డు నుంచి అనుమతి తీసుకొని విద్యుత్ ఉత్పత్తి పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి చేసి సంస్థకు నష్టం రాకుండా దోహదపడాలన్నారు. సరైన నిర్ణయం సకాలంలో తీసుకునే విషయంలో ఆలస్యం కాకుండాత్రి సభ్య కమిటీ ఉపయోగ పడుతుందని వివరించారు. భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి బి.హెచ్.ఈ.ఎల్ వారు చేయాల్సిన పెండింగ్ పనులు, భద్రాద్రి థర్మల్ విద్యుత్తు ప్లాంటు పనితీరు, వర్షాకాలంలో బొగ్గు నిల్వ చేయడానికి కావలసిన షెడ్డు నిర్మాణ పనులు, సింగరేణి మైనింగ్ నుంచి భద్రాద్రి పవర్ ప్లాంట్ వరకు బొగ్గు రవాణా చేయడానికి ఏర్పాటు చేస్తున్న రైల్వే లైన్ పనులు, సిబ్బంది వసతి గృహ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసు కున్నారు. పవర్ ప్లాంట్ కు సంబంధించి బిహెచ్ఇఎల్ వారు చేయాల్సిన పెండింగ్ మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ పనుల్లో తప్పనిసరిగా వారు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడొద్దన్నారు. వర్షాకాలం సీజన్లో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు తడి బొగ్గుతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం వల్ల సంస్థకు నష్టం వస్తుందని అధికారులు పేర్కొనడంతో బొగ్గు నిల్వ చేయడానికి కావలసిన షెడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సింగరేణి మైనింగ్ ప్లాంట్ మణుగూరు నుంచి భద్రాద్రి, థర్మల్ పవర్ స్టేషన్ ప్లాంట్ వరకు కొనసాగుతున్న రైల్వే లైన్ నిర్మాణ పనుల పురోగతి గురించి ఆరా తీశారు. 18.67 కిలోమీటర్ల పొడవునా రైల్వే లైన్ నిర్మాణ పనులకు 201.30 ఎకరాలు భూసేకరణ జరుగుతుందన్నారు. రైల్వే లైన్ పనుల్లో వేగం పెంచడానికి ప్రతి వారం సమీక్ష జరపడంతో పాటు క్యాలెండర్ ఫిక్స్ చేసి పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మరియు సిబ్బంది వసతి గృహ నిర్మాణ పనుల వేగం పెంచాడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసి టార్గెట్ విధించాలని సూచించారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రంలో ఏ చిన్న సంఘటన జరిగిన పవర్ ప్లాంటు ఛీఫ్ ఇంజనీర్ పూర్తి బాధ్యత వహించాలని, వెంటనే ఆ విషయాన్ని తనతో పాటు సీఎండి దృష్టికి తీసుకురావాలన్నరు. ఈ విషయంలో ఆలసత్వం వహిస్తే చర్యలుంటాయన్నారు. పవర్ ప్లాంటులో పని చేయడానికి కావాల్సిన నాన్ టెక్నికల్ కార్మికులను ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ద్వారా స్థానిక గిరిజనులను నియామకం చేసుకోవాలని సూచించారు. విద్యుత్తు ఉత్పత్తికి వాడుతున్న బొగ్గు ద్వారా వస్తున్న బూడిదను వినియోగంలోకి తీసుకురావాడానికి ఆలోచన చేస్తున్నట్టు వివరించారు. స్థానికి ట్రైబల్ యువతను స్వయం ఉపాధి రంగంలో ప్రోత్సహించడానికి బూడిదతో ఇటుకలు తయారు చేయించే యూనిట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో బూడిదతో ఇటుకలు తయారు చేసుకునే యువతకు మంచి లాభం చేకూరుతుందన్నారు. భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి సంబంధించి త్రి-డి వాక్ వే మోడల్ తయారు చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెన్కో డైరెక్టర్లు ఆజయ్, సచ్చిదానంధం, లక్ష్మయ్య, ఛీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్ రావు, రత్నాకర్ రావు, పి.వి శ్రీనివాస్, జేవాకూమార్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# క్షణక్షణం ఉత్కంఠ - సన్నగిల్లుతున్న ఆశలు!

- శ్రీశైలం ఎడమగట్టు ఎస్ ఎల్ బి సీ టన్నెల్లో ప్రమాద ఘటన
- శిథిలాల్లో చిక్కుకున్న కార్మికులను రక్షించేందుకు సహాయ చర్యలు
- లోపల 8 మీటర్ల మేరకు మట్టి, నీరు చేరడంతో సహాయక చర్యలకు అడ్డంకులు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః శ్రీశైలం ఎడమగట్టు ఎస్ఎల్బీసీ టన్నెల్లో జరిగిన ప్రమాద ఘటన ఉత్కంఠను పెంచుతోంది. ప్రమాదం జరిగి దాదాపు 24 గంటలవుతున్న, చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికుల ఆచూకీ ఇంకా తెలియరాలేదు. శిథిలాల్లో చిక్కుకున్న ఈ కార్మికులను రక్షించేందుకు సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. సంఘటన స్థలంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అయితే, చిక్కుకున్న కార్మికుల ప్రాణాలను కాపాడేందుకు అధికారులు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నా వారి క్షేమంపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. ఈ టన్నెల్ ప్రమాదంలో ఇద్దరు ఇంజినీర్లు, ఆరుగురు కూలీలు మట్టి బురదలో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. వీరంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారేనని సమాచారం. వారిని కాపాడేందుకు ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ బృందాన్ని సహాయక చర్యల కోసం రంగంలోకి దింపారు. అంతేకాకుండా భారత సైన్యం, రెస్క్యూ టీమ్ సహాయం కూడా కోరినట్లు మంత్రులు తెలిపారు. సహాయక బృందాలు టన్నెల్లోని నీటిని బయటకు పంపేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగిస్తున్నాయి. డీ-వాటరింగ్ కోసం ప్రత్యేక బృందాలు టన్నెల్లో ప్రవేశించాయి. 12 కిలోమీటర్ల తరువాత బురద, నీరు అధికంగా ఉండటంతో ఎన్డీఆర్ఎఫ్ బృందం వెనుదిరిగింది. విద్యుత్ పునరుద్ధరణ, ఆక్సిజన్ పైప్ల ఏర్పాటు, నీటి తొలగింపు కోసం ఇంజినీర్లు చర్యలు తీసుకుంటున్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్తో సహాయక చర్యలు ప్రారంభించగా.. లోపల 8 మీటర్ల మేరకు మట్టి, నీరు చేరిందని అధికారులు తెలిపారు.
అధికార బృందాలు శ్రమిస్తున్న ఇప్పటికి లోపల చిక్కుకున్న కార్మికుల గురించి ఎటువంటి స్పష్టమైన సమాచారం లేదు. సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, వారి ప్రాణాలను రక్షించగలమా అనే అనుమానాలు పెరుగుతున్నాయి. రెస్క్యూ టీమ్ల ప్రయత్నాలు వేగంగా సాగుతున్నా.. లోపల భారీగా నీరు, బురద ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. ప్రభుత్వం, విపత్తు నిర్వహణ విభాగం, రక్షణ బృందాలు సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నాయి. ఇక త్వరలోనే చిక్కుకున్న కార్మికులను రక్షించి సురక్షితంగా బయటకు తీసుకురావాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా పథకాల అమలు

### రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతగా మెరుగుగా లేకపోయినా, గత పథకాలతో పాటు కొత్త పథకాలను కూడా కొనసాగిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రస్తావన గురించి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు ప్రజలు మెజారిటీ ఇచ్చినట్లే ఇప్పుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలవాలనే లక్ష్యంతో పార్టీ కార్యకర్తలు పనిచేయాలని ఆయన సూచించారు. గ్రామస్థాయిలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పట్టభద్ర ఓటర్లను స్నేహపూర్వకంగా కలుసుకొని, వారిని ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్య పరచాలని కోరారు. ఇక మహాశివరాత్రి రోజున ఓటింగ్ జరుగుతుందని, తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు మాత్రమే ఓటింగ్ జరుగుతుందని తెలిపారు. అందుకే, ప్రతి ఓటర్ ముందుగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థికి అత్యధిక మెజారిటీ రావాలని ఆకాంక్షిస్తూ, అందరూ అప్రమత్తంగా ఉండి ఓటింగ్ ప్రక్రియను విజయవంతంగా ముగించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక
# అక్షరం
4 సోమవారం 24 ఫిబ్రవరి 2025
suryaeditpage@gmail.com

# పంకజభవుడి జన్మ వృత్తాంతం



వనం జ్వాలా నరసింహారావు
80081 37012

**కం॥ చదివెడిది భాగవతమిది,
చదివించును కృష్ణు, డమృతఝరి పోతనయున్
చదివినను ముక్తి కలుగును,
చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

పూర్వం ప్రళయ సమయంలో అనంతమైన దివ్యజలాలు తప్ప వేరేమీ లేవు. అప్పుడు శ్రీమన్నారాయణుడు ఆదిశేషువును పాన్పుగా చేసుకుని ఆ దివ్య జలాల మీద పవళించాడు. ఆయన నిద్రిస్తున్నట్లుగా కళ్లుమూసుకుని అద్వితీయ, ఆనందమయుడై విరాజిల్లాడు. అలా వెల యుగాలు గడిచిన తరువాత సృష్టికార్యానికి పూనుకున్నాడు. అప్పటిదాకా తన గర్భంలో ఉంచుకున్న అనేక బ్రహ్మాండాలను తిరిగి సృజించడానికి సాధనమైన సూక్ష్మ పదార్థాన్ని చిత్తంలో భావించి కాలానుగుణమైన రజో గుణాన్ని సృష్టించాడు. దానివల్ల పరమేశ్వరుడి నాభిలో తామరతూడు పుట్టింది. తన తేజస్సుతో ఆ మొగ్గను సూర్యుడిలాగా వికసింప చేసి, సర్వలోకాలకు ఆశ్రయం ఇచ్చే స్థితిని, సర్వ గుణాలతో ఒప్పే గతిని కలిగి ఉన్న ఆ పద్మంలో పరమేశ్వరుడు తన కళను కలిపాడు. దాని మూలాన చతుర్ముఖ బ్రహ్మ పుట్టాడు. ఆయన కళ్ళుతెరిచి లోకాలను, దిక్కులను, ఆకాశాన్ని తన నాలుగు ముఖాలతో చూశాడు. ఇదంతా, ఇవన్నీ ఏమిటో తెలియక తనలో తానే తర్కించుకున్నాడు.

నీళ్లలో పద్మం మూలం ఎక్కడ ఉందో కనుక్కుందామని చతుర్ముఖ బ్రహ్మ ఆ తామర తూడు లోపలి బ హాగం నుండి ప్రవేశించాడు. అలా వేల దివ్య సంవత్సరాలు వెతికి-వెతికి, తామర తూడు మూలాన్ని కనిపెట్టలేక, భగవంతుడి మాయా ప్రభావానికి భయపడి తిరిగి తాను బయల్దేరిన ప్రదేశానికే వచ్చాడు. అలా చేరిన బ్రహ్మ పద్మ పీఠంమీద కూర్చుని తల్పంగా చేసుకుని శయనిస్తున్న శ్రీహరిని చూడగలిగాడు. ఆయన నాభి నుండి పుట్టిన కమలాన్ని, జలాన్ని, అగ్నిని, ఆకాశాన్ని, భువన నిర్మాణం చెయ్యాలనే దృష్టిని చూశాడు బ్రహ్మ. ఆయనకు ఇంకేమీ కనిపించ లేదు. తాను నెరవేర్చబోయే సృష్టి కార్యానికి కారణభూతమైన రజోగుణం అనే బీజం తనలో ప్రభవించగా అంతం లేని ప్రజాసృష్టికి కారణభూతుడై నిలిచాడు. శ్రీహరి తత్త్వాన్ని బ్రహ్మ స్తుతించాడు అనేక విధాలుగా.

బ్రహ్మ ప్రార్థనను మన్నించిన స్వామి ప్రసన్నుడై ఈ సృష్టి చేయాలనే సంకల్పంతో ప్రళయకాలంలో పుట్టిన అనంతమైన జలరాశిని అవలోకించాడు. బ్రహ్మతో ఇలా అన్నాడు: 'జీవులను సృష్టిస్తూ, ఆ జీవ సమూహంలో ఉంటూ, నన్ను ఎప్పుడూ తలచుకో. నా ప్రీతికోసమే నిన్ను సృష్టించాను. నాలో అణిగి కదలకుండా ఏకరూపంలో వున్న లోకాలన్నిటినీ అహంకారమే మూల తత్త్వంగా నువ్వు పుట్టించు' అని చెప్పి శ్రీమహావిష్ణువు అంతర్థానమయ్యాడు.

విష్ణువు వరప్రభావం వల్ల బ్రహ్మ నూరు దివ్య సంవత్సరాలు భగవంతుడిని గురించి తపస్సు చేశాడు. అప్పుడు వీచిన కాల వాయువుకు తన నివాసమైన పద్మం కదిలింది. నీరు చలించింది. దాన్ని చూసిన బ్రహ్మ తన తపశ్శక్తితో వాయువును బంధించి కనిపిస్తున్న మహా జలాన్నంతా ఇక్క గుక్కతో తాగి గగన వ్యాప్తమైన జలాన్ని చూశాడు. భాగంతుడిని మళ్లీ ధ్యానించాడు. అప్పుడు ఆయనకు గగనతలంలో ఒక పద్మం, దానిలో దాగి ఉన్న లోక సమూహం కనిపించాయి. వెంటనే బ్రహ్మ తాను విష్ణువు నియమించిన వాడిగా తలచి, అ అపద్మం లోపలి పోయి, అందులో ఉన్న మూడు లోకాలను చూసి, ఆ తరువాత, తన మహిమతో చతుర్దశ భువనాలను సుందరంగా సృష్టించాడు. తన ధర్మానికి ఫలస్వరూపంగా దేవతలు, పశుపక్ష్యాదులు, నరులు, ఇతరాలతో కూడిన ఈ అనంత సృష్టిని బ్రహ్మ నిర్మించాడు.

ఆది, అంతం లేనిది, అవ్యయమైనది అయిన తత్త్వమే ఈ సృష్టికి మూల కారణం. ఈశ్వరుడు కాలానికి తగిన రూపం ధరించి, కాలానికి తగిన



## శ్రీ మహాభాగవత కథ-24

ఈశ్వరుడిలోనే లోకాలన్నీ ఉంటాయి. అన్ని లోకాలలోనూ ఈశ్వరుడు ఉంటాడు. ఈ అనంత విశ్వానికి కార్యం, కారణం రెండూ ఆయనే! ఆ మహాపురుషుడి నుండి వెలువడి ఈ విశ్వం ప్రకాశిస్తున్నది. శ్రీమహావిష్ణువు మాయవల్ల ఈ విశ్వమంతా ఒక పద్ధతిలో పుట్టి, పెరిగి, నాశనమవుతూ ఉంటుంది. భవిష్యత్తులో కూడా ఇలాగే జరుగుతుంది.

ఇలాంటి సృష్టి తొమ్మిది విధాలు. వాటిలో 'ప్రాకృతాలు', 'వైకృతాలు' అనేవి కాల, ద్రవ్య, గుణాలు అనే మూడు విధాలైన భేదాలతో పరస్పరం సంకరం అవుతుంటాయి. అందులో 'మహత్తత్వం' మొదటి సృష్టి. అది నారాయణుడి సమీపంలో గుణభేదాన్ని పొందుతుంది. ద్రవ్యజ్ఞాన క్రియాత్మకమైన 'అహంకార తత్త్వం' రెండవ సృష్టి. శబ్దస్పర్శరూపరసగంధాలు అనే పంచతన్మాత్రల ద్రవ్యశక్తితో కూడిన పృథ్వి మొదలైన 'పంచభూతాల' సృష్టి మూడవది. జ్ఞానేంద్రియాలైన చర్మం, కన్నులు, చెవులు, నాలుక, ముక్కుబీ కర్మేంద్రియాలైన వాక్కు, చేతులు, కాళ్లు, పాయువు, ఉపస్థబీ అనే 'పది ఇంద్రియాల పుట్టుక' నాలుగవ సృష్టి. సాత్త్వికాహంకారం వల్ల పుట్టిన 'దేవతాగణాల' సృష్టి ఐదవ సృష్టి. ప్రాణి సమూహానికి అజ్ఞానకృత్యాలైన ఆవరణ విక్షేపాలు కలిగించే 'తామస' సృష్టి ఆరవది. ఈ ఆరు భగవంతుడి లీలా విలాసాలైన 'ప్రాకృత' సృష్టులు.


వనస్పతులు, ఓషధులు, తీగలు, వెదుళ్ళు, దుబ్బులు, పొదలు, ఫల వృక్షాలు, అవ్యక్తమైన చైతన్యంతో పైకి పెల్లుబుకుతూ తమోమయాలై లోపల మాత్రమె స్పర్శ జ్ఞానం కలవై కదిలిపోలేని ఇవన్నీ ఏడవ సృష్టి. ఎనిమిదవ సృష్టిలో 28 భేదాలున్నాయి. రేపు అనే జ్ఞానం లేనివి, ఆహారం మీదే ఆసక్తి కలవి, పెద్దగా ఆలోచన చేయనివి, చీలిన గిట్టలు (ఎద్దు, ఎనుము, మేక లాంటివి) కలవి, చీలని గిట్టలు (గాడిద, గుర్రం లాంటివి) కలవి, ఐదు గోళ్లు (కుక్క, నక్క లాంటివి) కలవి, జలచరాలు (మొసలి), రాబందు, గద్ద, కొంగ, డేగ లాంటి ఆకాశంలో తిరిగే తిర్యక్కులు, ఇవన్నీ ఎనిమిదవ సృష్టి. తొమ్మిదోది 'మానవ' సృష్టి. ఏడు, ఎనిమిది, తొమ్మిద సృష్టులు 'వైకృత' సృష్టులు.

దేవ సర్గం కూడా ఎనిమిది విధాలు. అందులో విబుధులు, పితృదేవతలు, సురాదులు మూడు భేదాలు. గంధర్వులు, అప్సరసలు ఒకటిబీ యక్షులు, రాక్షసులు ఒకటిబీ భూత, ప్రేత పిశాచాలు ఒకటిబీ సిద్ధ, చారణ, విద్యాధరులు ఒకటిబీ కిన్నర కింపురుషులు ఒకటి. ఈ ఎనిమిది కలిసి దేవ సర్గం అయింది. ఈ విధంగా బ్రహ్మదేవుడు పది విధాలైన సృష్టులను నిర్మించాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

## రాజకీయ రక్త చరిత్ర!

మనుషుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టు
రంకు రాజ్యాలు,
నిండు బాలింత రొమ్ములో గునపాలు
దింపుతున్నాయి
మాటల వెనుక కత్తులున్నాయ్, ముసుగుల
వెనుక కుట్రలున్నాయ్,
రాజకీయ పతాకాలు మట్టి వాసన
మరిచిపోయాయి
ఇంకా,
న్యాయమెక్కడిది? నీతి ఎక్కడిది?
ఇక్కడ,
ఏరులై పారేది స్వచ్ఛపు నీరు కాదురక్తపు
జలధి!
బాధలు పెట్టిన చేతులే శాంతి బోధిస్తే,
దండాల వెనకున్న ధర్మం ఎవరిది?
ముక్కు పచ్చలారని,
ఈ పసిపాప గుండెల్లో గుబులు రేగి,
తన తల్లి కన్నీళ్లలో వేదనల్ని నింపింది
అభయమంటే భయమేనని తెలిసొచ్చింది ,
చివరికి ఆశ చూపి అంధకారమే బంధీ
చేసింది



పండగనాటి రంగుల్లా పాలిటిక్స్ చిమ్మిన
రక్తం,
పరువు రక్షణలోనే పతనమైపోయినాయి
విలువలు
నిద్రపోయిన నిజం మేల్కొనాలి,
మనిషి హృదయంలో మానవత్వం మళ్లీ
పుట్టాలి.
కత్తులకన్నా పదునైన మాటలతో,
అస్త్రాలకన్నా బలమైన ఆలోచనలతో,
సత్యాన్ని నిలబెట్టే సమయమొచ్చింది,
రక్తం పారించిన రాజ్యాన్ని తుడిచేయాల్సిందే -
ఇక మిగిలింది!

-బాలాజీ పోతుల
8179283830

## అమ్మ ఋణం

పొద్దు పొడిచే వేళలో
నులివెచ్చని సూర్యుని
కిరణాల
స్పర్శలాగ అమ్మ ప్రేమ
చీకటి పడేవేళలో
చంద్రునిలో చల్లదనం
లాగ అమ్మ ప్రేమ
ఆకాశమంత విశాలమైనది
భూమంత నిస్వార్థమైనది
సృష్టి లో అత్యంత
అరుదైనది
ఒక మాతృ ప్రేమ మాత్రమే

అమ్మ మాత్రమే

ఎంత గొప్పవాడైన
అమ్మకు కొడుకే
మహాత్మునికి కూడా
జన్మ నిచ్చేది
అమ్మ మాత్రమే
కార్య సాధకుడైనా
వివేకవంతుడైనా
గొప్ప వ్యక్తిత్వం
కలవాడైనాజి
అమ్మవలనే కదా



మనం ఓడిపోయినపుడు
ప్రపంచం ముందు దోషిగా
నిలబడినప్పుడుజి
మనకు ఆసరాగా
నిలిచేదిజి
మనకు ఆలంబనగా
ఉండేది అమ్మ
కొంగు మాత్రమే
మన బలం
మన బలహీనత
తెలిసిన ఒకే వ్యక్తి

అమ్మ వయసుమళ్లినాక
ఇంట్లో ఒక మూలన
ఉంటుంది
తిన్నదో లేదో చూసామా
ఆమె ఏ రంగు చీరకట్టిందో
ఆమె చేతి గాజులు
ఏ రంగులో ఉన్నాయో
ఎపుడైనా చూసామా
ఆమె అందాన్ని
ఎపుడైనా పొగిడామా
ఆమె కూడా ఒకప్పటి

యువతి కదా

అమ్మ ఉన్నవారికి
స్వర్గం చెంతనే ఉంది
లేనివారికి నరకమే
మిగిలింది
ఇప్పుడైనా
అమ్మ ఋణం
తీర్చుకుందామా

అరుణ డేనియల్
9000606889


## శతర ఆదివాసీ కవితాసంపుటి ఆవిష్కరణ

మార్చి 2 న ( ఆదిదివారం ) ఉదయం 10 గంటలకు హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సిరికి స్వామినాయుడు రాసిన " శతర " ఆదివాసీ కవితాసంపుటి ఆవిష్కరణ మరియు ప్రత్యమ్నాయ సృజనకారుల సాహిత్య సదస్సు జరుగుతుంది . ఈ సభలో జస్టిస్ బి . సుదర్శన్ రెడ్డి , కె . శ్రీనివాస్ , జయధీర్ తిరుమలరావు , అట్టాడ అప్పలనాయుడు , కె ఎన్ మల్లీశ్వరి , మల్లిపురం జగదీష్ , దాసోజు లలిత పాల్గొంటారు . అనంతరం జరిగిన సాహిత్యసదస్సులో పద్దం అనసూయ , విమలక్క , కొండవీటి సత్యవతి , పలమనేరు బాలాజీ , పల్లిపట్టు నాగరాజు , డా" జిలకర శ్రీనివాస్ , సాలోమోన్ విజయకుమార్ , విద్యాసాగర్ పొల్లా , మోహన్ బాబు , గుమ్మడి లక్ష్మీనారాయణ , వేంపల్లి షరీఫ్ , చెలికంపల్లి కొండారెడ్డి , నెమిలేటి , జూగంటి జగన్నాథం , అపర్ణ తోట , అనిల్ బత్తుల , అరుణాంక్ లత , రాజేంద్ర ప్రసాద్ మహేశ్వరం , అవధానం రఘుకుమార్ పాల్గొంటారు .

## మహా కుంభమేళా పట్టాభిషేకం !

స్వాగతం ! సుస్వాగతం !
రంగ రంగ వైభవంగా జరిగే
మహా కుంభమేళా వైభవం
భారతీయ కళాసంస్కృతి ప్రతిరూపం
ప్రాచీన చరిత్రకు నిదర్శనం

గంగ, యమున, సరస్వతి
త్రివేణి నదీ సంగమ స్నానం
బహు పుణ్యప్రదం
ప్రయాగ రాజ్ తీరం లో
భక్తుల సందడి కోలాహలం
పవిత్ర స్నానం ఆచరించండి
త్రివేణి నదీ స్నానాల



పుణ్య ఫలం పొందండి
మాఘ మాస శుభ వైభవం
హిందూ సంస్కృతి మహోదయం
సకల భక్త కోటికి వందనాలు
మహా కుంభమేళా వైభవం

అశేష భక్త జనావళి కి స్వాగతం
పవిత్ర నదీ తీరం లో సుస్వాగతం
మహా కుంభమేళా శుభోదయం
అందరికీ కావాలి శుభదాయకం
కుంభమేళా వైభవం
యాత్రికులందరికీ పండుగ రోజు
మహోదయం
మహా కుంభ మేళా భక్త కోటికి
శుభాకాంక్షలు !

ఎల్. ప్రఫుల్ల చంద్ర
6300546700

## వింతల ప్రపంచంలో విహరించే తోకలేని పిట్ట

లిచదువు – ఆన్వీక్షికిలి నిర్వహించిన ఉగాది నవలల పోటీ 2024లో బహుమతి పొందిన నవల తోకలేని పిట్ట. ఆన్వీక్షికి ప్రచురణ సంస్థ దీనిని ప్రచురించింది. పుస్తకాలను ప్రచురించడమే గాక 'చదువు ఈ బుక్' యాప్ ను తెలుగు పాఠకులకు అందుబాటులోకి తెచ్చి, తెలుగు సాహిత్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఆన్వీక్షికి ప్రచురణ సంస్థకు శతకోటి వందనాలు. పుల్లా రామాంజనేయులుగారి ఆలోచనా సరళి అమోఘం. కల్పనా చాతుర్యం అనన్య సామాన్యం. పుస్తకాన్ని చదువుతున్నంత సేపు ఊహాలోకంలో, కొత్త ప్రపంచంలో విహరిస్తున్నట్లే ఉంది. 'తోకలేని పిట్ట తొంభై ఆమడలు పోతుంది' అనేది అందరికి తెలిసిన పొడుపుకథ. పుస్తకానికి పెట్టిన తోకలేని పిట్ట అనే పేరు పుస్తకంలో ఎన్నో పొడుపు కథలున్నాయని చెప్పకనే చెబుతున్నది. పుస్తక ముఖచిత్రం కూడా 'మనిషి మెదడులో ఎన్ని ఆలోచనలు పక్షుల్లా విహరిస్తుంటాయో' అని తెలియజేయడానికి నిదర్శనంగా ఉంది. సంఖ్యలో చెప్పే పొడుపుకథలు, అలంకారాల పొడుపు కథలు, అక్షరాల పొడుపుకథలు,ఇలా ఎన్నో రకాల పొడుపుకథలను పుస్తకంలో ఆద్యంతం నింపి, పుస్తకాన్ని ఒక విజ్ఞాన భాండాగారంగా మలిచారు. పొడుపు కథలతోపాటు సామెతలు, కథలు, పదునైన వ్యక్తిత్వానికి పదిహేడు సూత్రాలు, 24 మంది గురువుల గురించి చెప్పడం, ఏయే ప్రాణులనుండి ఏమి నేర్చుకోవాలో చెప్పడం ఇత్యాది విషయాలతో ఈ పుస్తకం విద్యార్థుల పాలిట కల్పవృక్షంగా ఉందని చెప్పవచ్చు.స్వర్ణగిరి రాజ్యం యువరాజు అశోకుడు 14 ఏళ్ల వయసులో రాజ్యం వదిలి వెళ్ళాడని పుస్తకం చదవడం మొదలు పెట్టగగానే అయ్యో! పాపం పిల్లవాడు అంత చిన్న వయసులో రాజ్యం వదిలి ఎందుకు వెళ్ళాడు? ఎక్కడికి వెళ్ళాడు? ఏమైనాడు? అని తెలుసుకోవాలనే ఉత్సుకత మనలో మొదలవుతుంది. రాకుమారుడు "తన ప్రయాణంలో అడుగడుగునా ఎన్నో అడ్డంకులు ఎదురైనా తల్లితండ్రులు తనకు ఎప్పుడూ చెప్పే మంచి మాటలను గుర్తు తెచ్చుకుంటూ, యుక్తితో ఎన్నో కష్టాలు, అవాంతరాలను దాటుకుంటూ వాల్మీకి పురానికి చేరి గురువును కలుసుకున్నాడు"."నా తండ్రికి, మీకు మధ్య వాదన ఎందుకొచ్చిందో చెప్పండి"అని గురువు గారిని అడిగాడు. "మీ తండ్రి రామరాజు పిల్లలకు గురువుగారి దగ్గరే పూర్తిగా విద్యలన్నీ వస్తాయని నాతో వాదించాడు. గురువు ద్వారానే కాదు. ప్రకృతిలో, సమాజంలో కూడా ఎంతో నేర్చుకుంటారని నేను చెబితే వినలేదు. పైగా రామరాజు గురుదక్షిణగా ఏమి కోరినా ఇస్తానని, ఏమి చేయాలో చెప్పమని ఎంతగానో వేడుకున్నాడు. అందుకే 14 సంవత్సరాలు వచ్చాక, నీ కొడుకు నన్ను వెతుక్కుంటూ, నా దగ్గరకు రావాలని గురుదక్షిణగా మీ తండ్రిని కోరినాను . గురుదక్షిణ చెల్లించుకోవడానికి మీ నాన్న నిన్ను ఇక్కడికి పంపాడు కాని కేవలం గురువు ద్వారానే కాదు. ప్రకృతి నుండి, సమాజం నుండి ఎంతో నేర్చుకోవచ్చుని, అనుభవంతో తెలుసుకుంటే అది గుణపాఠం అవుతుందని, అది ఎన్ని సమస్యలు వచ్చినా ఎదుర్కొని, సమాజంలో బ్రతికేలా చేస్తుందని, గమ్యం వైపు తీసుకొనివెళ్తుందని తెలియజేయడం కోసమే నిన్ను ఇక్కడికి రప్పించానన్నారు.మీ తండ్రి నా ఆశయాలు నెరవేర్చ లేదని అన్నారు గురువుగారు. తండ్రి బదులు తాను గురువుగారి ఆశయాలను నెరవేరుస్తానని గురువు గారికి మాటిచ్చాడు అశోకుడు.అశోకునికి లక్ష్యాన్ని చెప్పి,తల్లిదండ్రుల వద్దకు తిరిగి వెళ్ళమన్నాడు.అశోకునికి గురువు గారి దగ్గరికి వాల్మీకి పురానికి రావడానికి ఎన్నో రోజులు పట్టింది. కాని తిరిగి వెళ్లేటప్పుడు వాల్మీకి పురానికి స్వర్ణ గిరి రాజ్యం ఎంత దగ్గరగా ఉందో గురువు ద్వారా తెలిసి, ఆశ్చర్య పోయాడు.ఇక్కడికి చేరడానికి గురువుగారు నన్ను భూమండలమంతా తిప్పారన్న మాట. అలా తిప్పడం వల్లే నాకు అనేక విషయాలు తెలిశాయి అని ఆగకుండా పరుగులు తీసి, కొండ ఎక్కి అవతలికి దిగి స్వర్ణ గిరి రాజ్యం చేరుకున్నాడు.గురువుగారిచ్చిన ఉత్తరాన్ని తండ్రికి ఇచ్చాడు.ప్రతి ఒక్కరూ చదువదగిన సాహసవీరుని కథ.చెట్లు, పక్షులు, జంతువులను కూడా పాత్రలుగా మలిచి, కలల ప్రపంచంలో విహరించేలా మలచిన అమూల్యమైన నవల తోకలేని పిట్ట. ఇంత మంచి పుస్తకాన్ని రచించిన పుల్లా రామాంజనేయులు గారికి నా హృదయ పూర్వక అభి నందనలు.




పుస్తకం పేరు : లి తోకలేని పిట్ట రచయిత పేరు : పుల్లా రామాంజనేయులు, 9491851349 పేజీలు: 186 ధర: 200

సమీక్షకులుః మారంరెడ్డి నాగేశ్వరమ్మ లి
91 81799 50667

## "మౌన మొగ్గలు" పుస్తకావిష్కరణ

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల, తెలుగు శాఖ మరియు పాలమూరు సాహితి సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలను ఫిబ్రవరి 21 న జరుపుకున్నారు. ఈ సందర్భంగా యువకవయిత్రి ఎన్.మౌనిక రచించిన "మౌన మొగ్గలు" పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య వి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నేటి కంప్యూటర్ యుగంలో మన తెలుగుభాష కనుమరుగైపోతున్న దశలో ఉందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. తమ కళాశాల విద్యార్థిని మౌనిక రాసిన "మౌన మొగ్గలు" బాగున్నాయని, ఆమెను స్ఫూర్తిగా తీసుకుని మిగతా విద్యార్థినులు రచనలు చేయడానికి కృషి చేయాలన్నారు. ముఖ్యఅతిథి, ప్రముఖ న్యాయవాది, రచయిత బెక్కెం జనార్దన్ మాట్లాడుతూ నేడు మహిళాలోకం చదవడానికి ప్రధానకారణం తొలి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, ఆమె వారసత్వాన్ని నేటి విద్యార్థినులు కొనసాగించాలన్నారు. ఆంగ్లభాష మోజులో పడి మన తెలుగుభాషను నిర్లక్ష్యం చేయడం వల్ల మన ఉనికిని కోల్పోతున్నామన్నారు. కావున ప్రతి ఒక్కరూ తెలుగు భాషపై మమకారం పెంచుకోవాలన్నారు. గ్రంథావిష్కర్త, ప్రముఖ కవి, తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్దన మాట్లాడుతూ తెలుగుభాషలో కవిత్వం రాయడం వలన తెలుగుభాష సంరక్షించుకోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ కవిత్వం రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఆత్మీయ అతిథి, "మొగ్గలు" సృష్టికర్త, పాలమూరు సాహితి అధ్యక్షులు డా. భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో పురుడుపోసుకున్న మొగ్గలు ప్రక్రియలో ఇప్పటివరకు నలభైకిపైగా పుస్తకాలు వెలువడ్డాయన్నారు. నేటికీ వివిధ సామాజిక మాధ్యమాలలో విరివిగా మొగ్గల కవిత్వం వస్తుందన్నారు. అనంతరం పాలమూరు యువకవుల వేదిక జిల్లా అధ్యక్షులు బోల యాదయ్య పుస్తక సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రధానాచార్యులు డా.పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, ఐ.క్యూ.ఎ.సి. కోఆర్డినేటర్ డా.శ్రీదేవి, తెలుగు శాఖాధ్యక్షులు డా. నాగులవరం లక్ష్మీనరసింహారావు, ఉర్దూ శాఖాధ్యక్షులు డా. మహమ్మద్ అహ్మద్, తెలుగు శాఖ విభాగం అధ్యాపకులు సునీత, హేమలత, ప్రభాకర్, శ్రీకృష్ణుడు, లింగమయ్య, డా.సయ్యద్ అస్మా తదితరులు పాల్గొన్నారు.



## కాలిఫోర్నియా వీక్షణం 150వ అంతర్జాల సమావేశంలో
## ప్రత్యేక కవిత్వ సంచిక ఆవిష్కరణ



నేడు 22-02-2025వ తేదీన జరిగిన నెలవారి కాలిఫోర్నియా వీక్షణం 150వ అంతర్జాల సమావేశంలో సుప్రసిద్ధ కవి, విమర్శకులు శ్రీ నాళేశ్వరం శంకరం గారు 150 మంది కవుల 150 కవితల ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ప్రత్యేక సంచిక అద్భుతంగా ఉన్నదని, కవితలు చాలా గొప్పగా ఉన్నవని ప్రశంచించారు. 150 కవులలో 53 మంది మహిళలు ఉండటం, 42 మంది కవులు అపార అనుభవము ప్రతిభ ఉన్న కవులు ఉండటం గర్వించదగ్గ విషయమని చెప్పారు. వీక్షణం స్థాపించి 12 సంవత్సరాల నుండి అప్రతిహతంగా సాగుతున్నదని, అందుకు సహకరించిన కవులకు ధన్యవాదాలు తెలిపారు. వీక్షణం భారతీయ ప్రతినిధి గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్ అతిధులకు, కవులకు స్వాగతం పలికి, సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

పిమ్మట కవి, రచయిత, వ్యాసకర్త, ఉపన్యాసకుడు, వ్యాఖ్యాత, నటుడు, దర్శకుడు డాక్టర్ కె.జి.వేణు గారు పుస్తకంలోని పెక్కు కవితలపై చక్కని సమీక్ష చేసి అందరిని అలరించారు. వివిధ కవుల కవితలను చదివి, విశ్లేషించి శ్రోతలను ఆకట్టుకున్నారు. డాక్టర్ వేణు గారి ప్రసంగం నదీ ప్రవాహంలాగా, జలపాతంలాగా అరగంటపై సాగింది.

ఈ సమావేశంలో అమెరికా కవులు భిల్లా శ్రీధరరెడ్డి, ఆదిత్య మోపిదేవి, శ్రీనివాస్ చింతా, మృత్యుంజయుడు, వెంకట్ కొత్తూర్ గీతా మాధవి గారు చేస్తున్న సాహిత్యకృషిని అభినందించారు. భారతీయ కవులు కందుకూరి శ్రీరాములు, మౌనశ్రీ మల్లిక్, వసీరా, రామాయణం ప్రసాదరావు, గంటా మనోహర్ రెడ్డి, అయ్యల సోమయాజులప్రసాద్, ఆకుల మల్లేశ్వరరావు, రాధా కుసుమ, మల్యాల మనోహరరావు, యు.వెంకటరత్నం, అవధానం అమృతవల్లి, డాక్టర్ ఎం.ఎన్.బృంద, పరాంకుశం క్రిష్ణవేణి, రామక్రిష్ణ చంద్రమౌళి, డాక్టర్ సమ్మెట విజయ, డాక్టర్ చీదెళ్ళ సీతాలక్ష్మి, సుబ్రహ్మణ్యం, భోగెల ఉమామహేశ్వరరావు, మేడిసెట్టి యోగేశ్వరరావు వీక్షణంచేస్తున్న సాహిత్య సేవలను కొనియాడుతూ కొందరు కవితలను వినిపిస్తూ సభకు హుందతనం ఇచ్చారు.

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ అమ్మభాష అమృతం, మాతృభాష మరందం అంటు మాతృభాష ముచ్చట్లు చెప్పారు. చివరిగా డాక్టర్ గీతా మాధవి అతిధులకు, కవులకు ధన్యవాదాలు తెలిపి సమావేశాన్ని ముగించారు. చక్కని సమావేశం ఏర్పాటుచేసినందుకు కవులు సంతోషం వ్యక్తపరిచారు. ఇకపై నెలనెలా తప్పకుండా వీక్షణం సమావేశాలలో పాల్గొంటామని వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

## పుస్తకాల తోటలో..28

డా:అమ్మిన@77298 83223

ఓరుగల్లు బాలసాహితీ ముద్దుబిడ్డ, ఉపాధ్యాయ రచయిత "దండ్రె రాజమౌళి" గారు వ్రాసిన తొలి బాలసాహితీ కథా సంపుటి "తగిన శాస్తి" నిత్యం బాలబాలికలతో దగ్గరగా స్నేహించే కొలువులో గల రాజమౌళి తనదైన ఆలోచనలను అందంగా.. పసి హృదయాలకు అందించి వారిలో ఎంతో కొంత పరివర్తన తీసుకురావాలని తపించే వారిలో ఒకడుగా నిలుస్తారు. రాజమౌళి తొలి బాల సాహితి సృజన కథా గుచ్ఛంలోని 19 కథాసుమాలు వేటికవే గుభాళించి పాఠకులను అలరిస్తాయి. నిజంగా ఇవి బుద్ధి వికసిత కథలే..!!

పక్కవారిని తక్కువ చేయాలనుకున్న నష్టపరచాలి అనుకున్న ముందుగా మనమే తీవ్రంగా నష్టపోతామనే నగ్న సత్యం పూర్వం నుంచి మనం వింటున్నాం ఇదే విషయాన్ని ఆధునీకరించి అందంగా చెప్పిన చక్కని కథ "చెరపకురా చెడేవు" అత్యాశకు పోతే జరిగే నష్టం గురించి కళ్లకు కడుతూ సుతిమెత్తని చురకతో కూడిన సందేశం పంచిన కథ "మొదటికే మోసం"

ఐకమత్యం లోని బలం, అనైక్యతలోని బలహీనత గురించి చెబుతూ కుక్కలు కొట్లాడి దొరికిన ఆహారం ఎలా కోల్పోయాయో.., ఐకమత్యం గల కాకులు కలిసి మెలిసి హాయిగా విందు ఆరగించిన తీరు గురించి తెలియాలి అంటే "కలసి ఉంటే కలదు సుఖం" కథ విధిగా చదవాలి.

కష్టం అంటే ఎవరిదైనా కష్టమే ఎదుటివారి కష్టం గుర్తించాలి తప్ప మనకు కలిగే కష్టమే నిజమైనది అనుకోవడం ఎంత పొరపాటో వివరించి చెప్పిన కథ "తన దాకావస్తే", పాలపిట్ట మంచిగుణంతో సాక్షాత్తు వాన దేవుని సాయంతో ఎలుకలు చేసిన తప్పు తెలుసుకునేటట్టు చేయడం, మంచిగుణం కలవారికి అందరి సహాయం అందుతుంది అనే నిండు నిజం చెప్పడం, ఈ కథలోని ప్రధాన లక్ష్యం.

పెద్దల మాట విలువను చాటి చెప్పే చక్కని కథ "అడుగడుగునా శత్రువులే" తల్లి మాట పెడచెవిన పెట్టిన చిట్టి చిలుకను తల్లి గద్దబారి నుంచి ఎలా




రక్షించుకుందో ఆసక్తిదాయకంగా సాగిన ఈమంచి కథ అందరిని ఆకట్టుకుంటుంది, ఇదే విధంగా తల్లి మనసు గొప్పదనం చాటిన మరో మంచి యుక్తి కథ "తల్లి ఆరాటం" నీళ్లు ఎండిపోయిన చెరువులోకి తల్లి కప్ప తన తెలివితేటలతో నీళ్లను ఎలా రప్పించిందో చెబుతూ.... బిడ్డల క్షేమం ఆశించి తల్లి దండ్రులు చేసే కృషి విలువ పిల్లలు విధిగా గుర్తు పెట్టుకోవాలి అనే సత్యం చాటిన ఈ కథతో పాటు,.. కొన్ని పురాణ చారిత్రక కథనాలు కూడా ఇందులో అన్వయం చేసి సంపూర్ణ విజ్ఞానం అందించే దిశగా ప్రయత్నించారు రచయిత రాజమౌళి, జీమూత వాహనుడు, దేవుని ఉనికి, వంటి కథలు ఈ కోవకు చెందుతాయి, వీటితోపాటు రెండింటికి చెడ్డ రేవడు, కొండ నాలుకకు మందేస్తే, నక్క తపస్సు, తగిన శాస్తి, తృప్తి, తదితర నీతి,యుక్తి,దాయక కథలు ఈ కథా సంపుటికి సంపూర్ణ సాధికారతలు అందించాయి అనడంలో అతిశయం లేదు.ఽ

**తగిన శాస్తి (పిల్లల కథలు) రచన: దండ్రె రాజమౌళి, పేజీలు:68, వెల :80/- రూ, ప్రతులకు:రచయిత సెల్: 77026 49820.**

## చక్కటి వ్యక్తిత్వ నిర్మాణానికి దోహదపడే ఆధ్యాత్మిక కథలు - యోగక్షేమం వహామ్యహం


ప్రస్తుత కాల పరిస్థితులు మనిషిని ప్రశాంత జీవనానికి దూరం చేస్తున్నవి. ఇంకా ఏదో కావాలన్న తపనతో మనిషి అంతరంగపు వెలితిని పూడ్చుకోలేక, అనునిత్యం సతమతమవుతున్నాడు. దీని నుండి బయటపడే సులువైన మార్గం ఆధ్యాత్మికత. కేవలం ఆధ్యాత్మికతతో మాత్రమే జీవితం ఆనందమయం అవుతుంది. మంచి నడవడిక, సత్ప్రవర్తన, సహనం, సత్సంగం మనిషి సక్రమ మార్గంలో పయనించడానికి మార్గాలు. మనలోకి మనం తొంగి చూసుకొని జీవితాన్ని ఆనందకరం చేసుకోవడానికి ఉపయోగపడే చక్కని పుస్తకం "యోగక్షేమం వహామ్యహం". (

పముఖ కథా రచయిత ఆర్.సి.కృష్ణ స్వామి రాజు గారి 14వ పుస్తకం మరియు ఆధ్యాత్మిక పుస్తకాలలో రెండవది. ఈ రచయిత పనిచేసిన మాతృ సంస్థ ఎల్.ఐ.సి. ఈ సంస్థ పట్ల గల కృతజ్ఞతాభావం ప్రస్తుత పుస్తకానికి శీర్షికగా రూపొందింది. ఇందులోనియాభై రెండు చిన్నచిన్న కథలు చదువరులను ఇట్టే ఆకట్టుకొంటాయి. మానవ నైజాన్ని"ఎవరు అదృష్టవంతులు"కథలో చూస్తాము. "మాట మంచిదైతే!"కథలో మనకి నలుగురు కావాలంటే నోటిమాట మంచిగా ఉండాలంటూహితవు చెబుతారు. మానవుల స్వభావాన్ని గజ స్నానంతో పోల్చుతారు. అత్యాశని విడనాడే కథ "ఎంత చెట్టుకంత గాలి". "కొత్త ఊరు" కథలో మానవ సహజాలైన చిన్న చిన్న పొరపాట్లని సర్దుకుపోవాలంటారు. భగవంతుడు మనకి ఇవ్వదలిస్తే దండిగానే ఇస్తాడు. '

అతనికి తెలిసినట్లుగా మరెవ్వరికీ తెలియదు' అని "గుగ్గిళ్ళ రహస్యం" కథ ద్వారా తెలియపరుస్తారు. ఏ సమస్యా కలకాలం ఉండదు. కాలానికి ఎంత పెద్ద గాయాన్నైనా మాన్పే శక్తి ఉంటుందని తెలియజేసే కథ"గుమ్మడి కూర". ప్రకృతి ముందర అందరూ సమానమే అని తెలియజేసే కథ "తోటలో తుఫాను". మాతృ రుణం, అర్ధాంగి గొప్పతనంఎరుకపరుస్తారు. జీవితంలో ఆశావహ దృక్పథాన్ని పెంపొందింపజేస్తూ, ఉత్తమ మార్గంలో ఆనందకరమైన జీవితం గడపడానికి చక్కటి దిశా నిర్దేశం చేసే " యోగక్షేమం వహామ్యహం" లాంటి ఆధ్యాత్మిక కథలు ఉపయోగపడతాయి. చక్కటి ముఖచిత్రం తో కూడినఈ పుస్తకం తప్పక చదవదగినది.

పుస్తకంవెల:160/-
పుస్తకాల కొరకు సంప్రదించవలసిన చిరునామా: ఆర్.సి.కృష్ణ స్వామి రాజు, 22-4-71, బ్యాంక్ ఎంప్లాయిస్ కాలనీ, మంగళం రోడ్ , తిరుపతి 517507. సెల్:9393662821.

ఎలేదాళ్ళ జయ, 08-790182908,



# యువత నేతృత్వంలో వోక్సెన్ ఫ్యాషన్ వీక్

హైదరాబాద్ - వోక్స్ సెన్ యూనివర్శిటీలో ది స్కూల్ ఆఫ్ ఆర్ట్ & డిజైన్ ద్వారా వోక్సెన్ ఫ్యాషన్ వీక్, లా మోడ్, రెండు రోజుల ఫ్యాషన్ షో సూపర్ మోడల్ల నుండి ఫ్యాషన్ ప్రియుల వరకు చాలా మంది అభిమానుల దృష్టిని ఆకర్షించే మధ్య ఈరోజు ముగిసింది. ఈ కార్యక్రమానికి భారతీయ నటుడు మార్క్ రాబిన్సన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంవత్సరం థీమ్, "సెవెన్ డెడ్లీ సిన్స్ విత్ ఎ సర్ప్రైజ్," మానవ లోపాలు మరియు టెంప్టేషన్లపై దృష్టి సారించింది. పాపం మరియు కోరికను సూచించే ప్రతీకాత్మక వ్యక్తిగా సాతానును ఉపయోగించడం ద్వారా విద్యార్థులు ఈ భావనను అన్వేషించారు. వారి సేకరణలు ఫాబ్రిక్, నమూనాలు మరియు అల్లికల ద్వారా శక్తివంతమైన కథలను చెప్పే బోల్డ్, నాటకీయ మరియు అర్థవంతమైన డిజైన్లను కలిగి ఉన్నాయి. వోక్సెన్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ ఆర్ట్&డిజైన్ హెచ్ఓడి డాక్టర్ అదితి సక్సేనా మాట్లాడుతూ,"లా మోడ్లోని వోక్సెన్ ఫ్యాషన్ వీక్లో మా విద్యార్థులు సృజనాత్మకత మరియు స్థిరత్వం యొక్క సరిహద్దులను అధిగమించడాన్ని చూసి నేను గర్వపడుతున్నాను. అద్భుతమైన దుస్తులను రూపొందించడానికి విస్మరించి న బట్టలు మరియు వస్త్రాలను ఉపయోగిం చడం వారి వినూత్న స్ఫూర్తికి మరియు పర్యావరణ అనుకూల పద్ధతుల పట్ల నిబద్ధతకు నిదర్శనం. ఈ సంవత్సరం థీమ్, 'సెవెన్ డెడ్లీ సిన్స్ విత్ ఎ సర్ప్రైజ్', వారి సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించడమే కాకుండా, మానవలోపాలు మరియు ప్రలోభాల గురించి ముఖ్యమైన సంభాషణలను కూడా రేకెత్తించింది.




కర్ణాటక మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో

## శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్




బెంగళూరు- శామ్‌సంగ్ ఆర్అండ్‌డి ఇన్స్టిట్యూట్ ఇండియా, బెంగళూరు కర్ణాటకలోని మొట్ట మొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల, గీతా శిశు శిక్షణ సంఘ (ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, మైసూరులో శామ్‌సంగ్ ఫ్లాగ్‌షిప్ గ్లోబల్ సిటిజన్షిప్ ప్రోగ్రామ్, శామ్సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ను ప్రారంభించింది. "శామ్‌సంగ్ వద్ద, అవకాశాలు వచ్చినప్పుడు ఆవిష్కరణ వృద్ధి చెందుతుందని మేము నమ్ముతున్నాము. కర్ణాటక లోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ (SIC)-తెలివైన యువ మనస్సులు సాంకేతిక పరిజ్ఞానం యొక్క సరిహద్దులను అన్వేషించి, ప్రయోగాలు చేసి, ముందుకు తీసుకెళ్లే ప్రదేశాన్ని ప్రారంభించడం మాకు ఎంతో గర్వంగా ఉంది. ఇది ప్రభుత్వ #DigitalIndia మరియు #మేక్ ఇండియా ప్రచారాలకు అనుగుణంగా, దేశంలోని సాంకేతిక పురోగతిని ముందుకు తీసుకెళ్లడానికి విద్యార్థు లకు ఒక గొప్ప అవకాశా న్ని అందిస్తుంది. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచాన్ని సృష్టించడం, ఆవిష్కరించడం మరియు మార్చడం ద్వారా భవిష్యత్ మహిళా నాయకులను తయారుచే యాలని మేము ఎదురుచూస్తున్నాము," అని మిస్టర్. మోహన్ రావు గోలి, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, అన్నారు.

### ఐసీఐసీఐ బ్యాంకు తేమ నుంచి నీటిని ఉత్పత్తి చేసే యూనిట్లు




పర్యావరణ హితమైన విధంగా కార్యకలాపాల నిర్వహణలో భాగంగా వాతావరణంలోని తేమ నుంచి తాగు నీరును ఉత్పత్తి చేసే అధునాతన సాంకేతికతను వినియోగం లోకి తెచ్చినట్లు ఐసీఐసీఐ బ్యాంకు వెల్లడించింది. వాతావరణంలోని తేమ నుంచి రోజుకు 8,000 లీటర్ల మేర వినియోగించుకోతగిన నీటిని ఉత్పత్తి చేసే సామర్థ్యం గల యూనిట్లను బ్యాంకు ఇన్స్టాల్ చేసింది. దీనితో బెంగళూరు, హైదరాబాద్, ముంబైలోని ఒక్కో ఆఫీసు మరియు చెన్నైలోని రెండు ఆఫీసులు చొప్పున మొత్తం అయిదు ఆఫీసుల్లోని 4,200 మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. అట్మాస్ఫరిక్ వాటర్ జనరేటర్లుగా (ఏడబ్ల్యూజీ) వ్యవహరించే ఈ యూనిట్లు, వాతావరణంలోని తేమను 100 శాతం సూక్ష్మక్రిముల రహితమైన, స్వచ్ఛమైన, తాజా తాగు నీటిగా మార్చే వినూత్నమైన సాంకేతికతను ఉపయోగిస్తాయి. సాంద్రీకరణ ప్రక్రియతో ఆవిరిని నీటి బిందువులుగా మార్చిన తర్వాత ఆ నీరు పలు దశల్లో శుద్ధి చేయబడుతుంది. ప్రక్రియ ఆఖర్లో కీలకమైన ఖనిజాలు జోడించబడతాయి. వివిధ ఉష్ణోగ్రతల్లో (18°సి- 45°సి), తేమ పరిస్థితుల్లో (25%- 100%) పని చేయగలిగే సామర్థ్యాలున్నందున ఈ ఏడబ్ల్యూజీలు ఏడాది పొడవునా నీటిని అందించగలు గుతాయి. "పర్యావరణం పై ప్రతికూల ప్రభావాలను తగ్గిస్తూ, పర్యావరణ అనుకూలమైన విధంగా వ్యాపార నిర్వహణకు ఐసీఐసీఐ బ్యాంకు కట్టుబడి ఉంది. పర్యావరణ, జీవావరణ సంరక్షణకు 4R (రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్, రెస్పాన్సిబుల్ డిస్పోజల్ సూత్రం ప్రాతిపదికగా మా వ్యూహం ఉంటుంది. ఈ భూమ్మీద ఉన్న అన్ని నదుల్లోకెల్లా అత్యధికంగా తాజా నీరు వాతావరణంలోని తేమలో ఉంటుందని అంచనా. ఈ పునరుత్పాదక వనరును వినియోగంలోకి తెచ్చేందుకు మేము మా కార్యాలయాల్లో ఏడబ్ల్యూజీలను ఇన్స్టాల్ చేశాం. ఇవి ఆవిరిని, తాగు నీటిగా మారుస్తాయి. వాతావరణంలోని తేమను ఉపయోగించుకోవడం వల్ల ప్యాకేజ్డ్ వాటర్పై ఆధారపడటం తగ్గుతుంది" అని ఐసీఐసీఐ బ్యాంక్ గ్రూప్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ Mr.సౌమేంద్ర మత్తగజసింగ్తెలిపారు.

## టాటా ప్లేలో జనక అయితే గనక




కొన్ని సినిమాలు మిమ్మల్ని నవ్విస్తాయి, కొన్ని ఆలోచించేలా చేస్తాయి, మరికొన్ని రెండింటినీ అప్రయత్నంగా చేయిస్తాయి. జనక అయితే గనక ఆ రెండవ కోవకు చెందిన సినిమా. సందీప్ రెడ్డి బండ్ల దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ప్రసాద్గా సుహాస్ మరియు సంగీత విపిన్ అతని భార్యగా నటించారు. ఈ చిత్రం హాస్యం, భావోద్వేగాలు మరియు సామాజిక పరిస్థితులకు అద్దం పట్టే ఆహ్లాదకరమైన సమ్మేళనం.

ఫ్రెష్ కంటెంట్తో, సంబంధిత పాత్రలతో, ఇది కేవలం కామెడీ కన్నా ఎక్కువ- ఇది వినోదాత్మక కుటుంబ నాటకం అని చెప్పవచ్చు. ఇది మిమ్మల్ని నవ్విస్తుంది, కళ్లు చెమర్చేలా చేస్తుంది అలాగే జీవితంలోని చిన్న వ్యంగ్య సందర్భాలను ప్రతిబింబిస్తుంది. ఫిబ్రవరిలో ప్రతిరోజూ టాటా ప్లే తెలుగు సినిమా, సర్వీస్ 1402లో మాత్రమే దీన్ని వీక్షించేందుకు సిద్ధంగా ఉండండి.

### టాటా ప్లే బింగేలో శివకార్తికేయన్- నాని బర్త్‌డేలు



శివకార్తికేయన్ మరియు నాని తమ పుట్టినరోజులను ఆచరించు కుంటున్న నేపథ్యంలో, సినిమా ల్లో వారి అద్భుతమైన ప్రయాణా లను ప్రశంసించేందుకు ఇది సరైన సమయం.

ఇద్దరు నటులు ప్రత్యేకమైన నటనా శైలితో తమదైన ముద్రను ప్రేక్షకులపై వేశారు.

వారి బహుముఖ ప్రజ్ఞ, అప్రయత్నంగా ఆకట్టుకునే శైలి, ఆకర్షణీయమైన పాత్ర ఎంపికలతో ప్రేక్షకుల హృదయాలను గెల్చుకున్నారు. ఫీల్-గుడ్ ఎంటర్టైనర్ల నుంచి ఉత్కంఠత రేకెత్తించే డ్రామా వరకు, వారి ఫిల్మోగ్రఫీ ఆకట్టుకునే వృద్ధిని ప్రతిబింబిస్తుంది. వారి సామర్థ్యాన్ని ప్రతిసారీ రుజువు చేస్తూనే ఉంటుంది. వారిద్దరూ ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న గ్రాఫ్తో, దక్షిణ భారత సినిమాలో అత్యంత ప్రియమైన తారలుగా గుర్తింపు దక్కించుకున్నారు.

## మార్కెట్ రికవరీకి ఆదాయాలు కీలకం



స్టాక్ మార్కెట్లు సరిహద్దులు లేవు. అవి చక్రాకారంగా ఉంటాయి మరియు అప్పుడప్పుడూ సవరణలు జరుగుతాయని డా.వి.కె. విజయ్ కుమార్ చీఫ్ ఇన్వెస్ట్మెంట్ స్ట్రాటజిస్ట్, జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చెప్పారు.

గత 25 సంవత్సరాల్లో, భారతీయ మార్కెట్ 10 శాతం కంటే ఎక్కువగా 22 సార్లు సవరించబడింది. 2025 ఫిబ్రవరి 20 నాటికి, నిఫ్టీ సెప్టెంబర్ 2024 గరిష్ట స్థాయి నుండి 12.5 శాతం పడిపోయింది, ఇది సాధారణ మార్కెట్ సవరణ. అయితే, అధిక విలువైన మధ్య మరియు చిన్న స్థాయి స్టాక్స్ సవరణ తీవ్రమైంది, 70 శాతం మధ్య మరియు చిన్న స్థాయి స్టాక్స్ 40 శాతం కంటే ఎక్కువగా పడిపోయాయి, ఇది కొత్త రిటైల్ పెట్టుబడిదారుల పోర్ట్ఫోలియోలపై ప్రభావం చూపింది.

**మార్కెట్ సవరణ ఎప్పుడు ముగుస్తుంది?**

**మంచి బడ్జెట్ మరియు ఆర్బిఐ వడ్డీ రేటు కోతకు మార్కెట్ ఎందుకు స్పందించడం లేదు?**

**విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఎప్పుడు తిరిగి వస్తారు?**

కోవిడ్ తర్వాత, భారతీయ ఆర్థిక వ్యవస్థ 'వి' ఆకారపు వృద్ధి పునరుద్ధరణను సాధించింది, ఎఫ్ వై 22, ఎఫ్ వై 23, మరియు ఎఫ్ వై 24 లో క్రమంగా 9.1 శాతం, 7 శాతం, మరియు 8.2 శాతం జిడిపి వృద్ధిని నమోదు చేసింది, మరియు కార్పొరేట్ ఆదాయాలు ఈ కాలంలో 20 శాతం సిఏజిఆర్ వృద్ధిని సాధించాయి. ఇది బుల్ ర్యాలీకి మౌలిక మద్దతుగా నిలిచింది, నిఫ్టీని మార్చ్ 2020 లో 7511 నుండి సెప్టెంబర్ 2024 లో 26277 వరకు తీసుకువెళ్లింది.

క్యూ2 ఎఫ్ వై 25 జిడిపి సంఖ్యలు 5.4 శాతానికి గణనీయంగా పడిపోవడం మరియు కార్పొరేట్ ఆదాయాలు తగ్గడం వల్ల ఈ వేడుక ముగిసింది. ఎఫ్ వై 25 సుమారు 7 శాతం సాధారణ ఆదాయ వృద్ధితో ముగిసే అవకాశం ఉంది.

సెప్టెంబర్ 26277 గరిష్ట స్థాయి నుండి 2025 ఫిబ్రవరి 20 నాటికి సుమారు 23000 వరకు నిఫ్టీ సవరణతో, లార్జ్యాప్ విలువలు న్యాయంగా ఉన్నాయి. ముఖ్యంగా, లార్జ్‌క్యాప్స్‌లో ఫైనాన్షియల్స్ వంటి విభాగాలు ఆకర్షణీయమైన విలువలను కలిగి ఉన్నాయి. విస్తృత మార్కెట్లో విలువలు ఇంకా ఎక్కువగా ఉన్నాయి, మరింత సవరణకు అవకాశం ఉంది. అయితే, మధ్య మరియు చిన్న స్థాయి స్టాక్స్ కొన్ని విభాగాలు న్యాయమైన విలువలను పొందుతున్నాయి.

**మార్కెట్ దిగువన చేరుకుంటున్నట్లు కనిపిస్తోంది**

మొత్తం మీద, మార్కెట్ పునరుద్ధరణకు వృద్ధి మరియు ఆదాయాల పునరుద్ధరణ కీలకం. పెట్టుబడిదారులు దీర్ఘకాలిక దృష్టితో, న్యాయమైన విలువల వద్ద ఉన్న లార్జ్ క్యాప్స్ మరియు ఆకర్షణీయమైన విభాగాలను గుర్తించి, వివేకంతో పెట్టుబడులు పెట్టడం మంచిది.

## అభ్యాసనకు అధిక ప్రాధాన్యమివ్వాలి

**ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్**




హైదరాబాద్: తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం (టీడీఎఫ్) సహకారంతో సీఐఐ తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ యూత్ ఎంపవర్మెంట్ ద్వారా 2050 నాటికి తెలంగాణ అభివృద్ధి అనే థీమ్‌తో 'ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి' అనే అంశంపై సదస్సును హైదరాబాద్లో నిర్వహించింది.

ఈ సదస్సులో సీఐఐ తెలంగాణ చైర్మన్ సాయి డి ప్రసాద్ ప్రసంగిస్తూ, తెలంగాణ ఎంఎస్ఎంఇ పాలసీకి సిఫార్సులను రూపొందించడంలో ఇండియన్ ఉమెన్ నెట్ వర్క్ తెలంగాణ చేస్తున్న కృషిని ప్రశంసించారు.

పనిప్రాంతంలో లింగ సమానత్వం సాధించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఒక దేశంగా మనం నిరంతరం అభివృద్ధి చెందుతున్నామని, తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, మానవ మూలధనం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటిని ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.

ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ విద్యకు వెసులుబాటు తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. సరైన నైపుణ్యాలు లేని ఇంజనీర్లకు పెద్ద మార్పు అవసరం కావచ్చని, ఉద్దేశం బలంగా ఉంటే, విద్యా నాణ్యతను మెరుగుపరచడానికి మద్దతు ఇవ్వడానికి చాలా మంది సిద్ధంగా ఉన్నారని అన్నారు.

మన విద్యార్థులు అసాధార ణంగా రాణించేలా విద్యావ్యవస్థలో భారీ మార్పు రావాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సమాచారం అందించడం ముఖ్యమన్నారు.

విద్యలో నాణ్యతను పెంపొందించడానికి విశ్వవిద్యాలయాల పరిపాలనను మెరుగుపరచడం, అవసరమైన నిధులను సమకూర్చడం, కొత్త బోధనా పద్ధతులను ప్రవేశపెట్టడం అవసరమని తెలిపారు.

సీఐఐ తెలంగాణ వైస్ చైర్మన్ ఆర్ఎస్ రెడ్డి ముగింపు ప్రసంగం చేశారు. ఈ సదస్సులో 200 మందికి పైగా పరిశ్రమ నిపుణులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

## ఎక్స్క్లూజివ్ స్టీల్త్ ఎడిషన్ ప్రారంభించిన టాటా




హైదరాబాద్: ప్రముఖ ఎస్యువి తయారీదారు అయిన టాటా మోటార్స్, ప్రత్యేకమైన, పరిమిత స్టీల్త్ ఎడిషన్ను ప్రారంభించడం ద్వారా టాటా సఫారి యొక్క 27 ఐకానిక్ సంవత్సరాలను సగర్వంగా జరుపుకుంటుంది-ఇది లగ్జరీ, పవర్ మరియు ప్రత్యేకత యొక్క బోల్డ్ మరియు అధునాతన స్వరూపం.

కేవలం 2,700 యూనిట్లకు పరిమితం చేయబడిన ఈ ప్రీమియం ఎడిషన్ హారియర్ మరియు సఫారి రీడిఫైనింగ్ ఎక్స్క్లూజివిటీ మరియు అత్యుత్తమ ఎస్యువి సౌందర్యం రెండింటిలోనూ అందుబాటులో ఉంటుంది. సొగసైన, మోనోటోన్తో ఛార్జ్తో ముందంజలో ఉంది, ఈ కస్టోమైజ్డ్ ఒక సరికొత్త వాహనాన్ని సొంతం చేసుకోవడంలో అభివృద్ధి చెందుతున్న కస్టమర్ ప్రాధాన్యతలను ప్రదర్శిస్తూ సరికొత్త అభిరుచిని కలిగిస్తుంది. కేవలం కొన్ని యూనిట్ల విక్రయంతో, స్టీల్త్ ఎడిషన్ బుకింగ్లు ఈరోజు నుండి ఆన్‌లైన్‌లో మరియు దేశవ్యాప్తంగా ఉన్న డీలర్షిప్లలో ప్రారంభమవుతాయి.

ఈ కొత్త రెండిషన్ను ప్రారంభిస్తూ, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ యొక్క చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ శ్రీ వివేక్ శ్రీవత్స మాట్లాడుతూ, "టాటా మోటార్స్ భారతదేశంలో SUV సెగ్మెంట్లో చాలా కాలంగా ముందంజలో ఉంది, లోతుగా పొందుపరిచిన ఆవిష్కరణతో. భారత మార్కెట్కు లైఫ్స్టైల్ SUV అనే కాన్సెప్ట్ను పరిచయం చేసిన టాటా సఫారీ ఈ స్పిరిట్కు మార్గదర్శకంగా నిలుస్తోంది.

27 సంవత్సరాల సాటిలేని వారసత్వంతో, టాటా సఫారి నిరంతరం అభివృద్ధి చెందుతూనే ఉంది మరియు స్టీల్త్ ఎడిషన్ను ప్రారంభించడం దానికి ఒక సెల్యూట్. ఈ ప్రత్యేక ఎడిషన్ ప్రీమియం, ప్రత్యేకమైన విడుదల, కేవలం 2,700 యూనిట్లు మాత్రమే ఎగ్మాటిక్ స్టీల్త్ మ్యాట్ బ్లాక్ ఫినిషింగ్ అందుబాటులోకి వచ్చింది. స్టీల్త్ ఎడిషన్ కేవలం SUV కంటే ఎక్కువ-ఇది ప్రతిష్ట గా ఉంటుందని అన్నారు.

## ది ప్రైడ్ ఆఫ్ భారత్ ఛత్రపతి జయంతి వేడుక




హైదరాబాద్ 5: ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని భారతదేశం జరుపుకుంటున్న సందర్భంగా, 'ది ప్రైడ్ ఆఫ్ భారత్: ఛత్రపతి శివాజీ మహారాజ్' నిర్మాతలు ఆ మహోన్నత యోధుని గొప్ప లక్షణాలు అయిన శక్తి, భక్తి , శౌర్యాన్ని చాటి చెప్పే రీతిలో ఉత్కంఠభరితమైన పోస్టర్ను ఆవిష్కరించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ కేవలం యోధుడు కాదు - ఆయన దార్శనికుడు, ధర్మం, స్వరాజ్యం కోసం తన నిర్భయమైన ప్రయత్నంతో చరిత్రను పునర్నిర్వ చించిన నాయకుడు. ఆయన జన్మదినం ఆయన అసమానమైన శౌర్యం, ఆయన వ్యూహ చతురత మరియు భారతదేశ వారసత్వం పై ఆయన శాశ్వత ప్రభావాన్ని గుర్తుచేస్తుంది. రిషబ్‌శెట్టి మాట్లాడుతూ "ఛత్రపతి శివాజీ మహారాజ్ పవిత్ర జయంతి నాడు, నా హృదయం గౌరవం మరియు బాధ్యతతో ఉప్పొంగుతుంది. ఆయన కేవలం ఒక యోధుడు కాదు, స్వరాజ్య ఆత్మ - ధైర్యం, జ్ఞానం మరియు భక్తికి మణిదీపం. తెరపై ఆయన స్ఫూర్తిని ప్రతిబింబించే అవకాశం కలగటం భగవంతుని ఆశీర్వాదం" అని అన్నారు. దర్శకుడు సందీప్ సింగ్ "ఛత్రపతి శివాజీ మహారాజ్ అజేయ స్ఫూర్తికి ఈ చిత్రం మా హృదయపూర్వక నివాళి, ఆయన ప్రయాణాన్ని సాధ్యమైనంత గొప్పగా జీవం పోయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము" అని అన్నారు. జాతీయ మరియు అకాడమీ అవార్డు గెలుచుకున్న అద్భుత మైన సాంకేతిక నిపుణుల బృందం నేతృత్వంలో నిర్మితమవుతున్న, 'ది ప్రైడ్ ఆఫ్ భారత్ - ఛత్రపతి శివాజీ మహారాజ్' చిత్రం చారిత్రక కథ చెప్పడం లో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందని హామీ ఇస్తుంది. ఈ గొప్ప సినిమాటిక్ దృశ్యం 2027 జనవరి 21న విడుదల కానుంది.

## సోల్ హార్వర్డ్ ఆఫ్ ది ఈస్ట్: కిరణ్ బేడీ




ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన సోల్ (స్కూల్ ఆఫ్ అల్టిమేట్ లీడర్షిప్) లీడర్షిప్ కాన్ క్లేవ్‌లో ఇండియన్ పోలీస్ సర్వీస్లో భారతదేశపు మొదటి మహిళా అధికారిణి అయిన కిరణ్ బేడీ, విద్యార్థులు మరియు నిపుణులతో నిండిన గదిని ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. తన బలమైన నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ, "సోల్ తూర్పు హార్వర్డ్ మరియు ప్రపంచానికి ఆత్మగా మారుతుందని నేను నమ్ముతున్నాను" అని ఆమె చెప్పింది, ఆర్థిక విజయాల కంటే శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను బేడీ నొక్కిచెప్పారు.

"ఆరోగ్యం మరియు సమయం ఉన్న వ్యక్తి అత్యంత సంపన్నుడు," ఆమె వ్యక్తిగత ఆరోగ్యం మొత్తం ఉత్పాదకతను ఎలా నడిపిస్తుందో నొక్కి చెప్పింది.

ఆమె క్రమశిక్షణతో కూడిన జీవనశైలి మరియు ఫిట్నెస్ రొటీన్కు తన నిరంతర శక్తిని జమ చేసింది, టెన్నిస్ క్రీడాకారిణిగా ఆమె ప్రారంభ రోజుల నుండి ఆమె కొనసాగించింది.

ఆమె తన 'ఎబిసిడి ఆఫ్ ఫ్రీడమ్' ఫిలాసఫీని పరిచయం చేసింది- అర్థవంతమైన మరియు క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపడానికి ఒక ఆచరణాత్మక మార్గదర్శిని. "ఏ అంటే ఎబిలిటీ-మీరు విజయవంతం కావడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానం" అని ఆమె వివరించింది, ప్రతిభ మాత్రమే కాకుండా కష్టపడి పనిచేయడం విజయానికి కీలకం.

"బి అంటే సరిహద్దులు-మీ సమయం, శక్తి మరియు శ్రేయస్సును రక్షించడానికి వ్యక్తిగత పరిమితులను సెట్ చేయడం. సి అనేది మనస్సాక్షికి సంబంధించినది-మీ నిర్ణయాలకు మార్గనిర్దేశం చేయడానికి మీ నైతిక దిక్సూచిని ఉపయోగించడం. చివరగా, "డి ఈజ్ ఫర్ డ్యూటీ-సమాజానికి తిరిగి ఇచ్చే బాధ్యత," ఆమె స్వచ్ఛందంగా మరియు సంఘంలో చురుకుగా పాల్గొనడాన్ని ప్రోత్సహిస్తుంది. అని వివరించారు.

ప్రొటీన్ యాప్ ద్వారా

## యువ పెట్టుబడిదారులకు ఎన్పిఎస్ అప్డేట్

ముంబై: ప్రొటీన్ ఇగోవ్ టెక్నాలజీస్ (గతంలో ఎన్ఎస్డిఎల్ ఇ-గవర్నమెంట్), డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్లో టెక్నాలజీ పయనీర్, మరియు నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్పిఎస్) కోసం భారతదేశపు అతిపెద్ద సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీ (సిఆర్ఎ) మరియు అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) ద్వారా వారి పెన్షన్ స్కేల్ యాప్ స్కేల్ అప్డేట్ చేయబడింది.

ఈ సందర్భంగా, ప్రొటీన్ ఇగోవ్ టెక్నాలజీస్ ఎండి & సిఈఓ సురేష్ సేథీ మాట్లాడుతూ, "నవీనత ద్వారా జనాభా స్థాయి ఆర్థిక చేరికను ప్రోత్సహించడానికి ప్రొటీన్ కట్టుబడి ఉంది. ఆర్థిక బడ్జెట్ 2024-25 దేశంలో పెన్షన్ వ్యాప్తిని నడపడంలో ప్రభుత్వ బలమైన ఉద్దేశాన్ని ప్రదర్శించింది. NPS మరియు APY కోసం ప్రముఖ సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీ (CRA)గా, మార్కెట్ విస్తరణకు ఇది ఒక పెద్ద అవకాశంగా మేము భావిస్తున్నాము. భారతదేశంలోని యువత విభిన్న పెట్టుబడి ఎంపికల గురించి మరింత తెలుసుకుని, వారి రిటైర్మెంట్ను చురుకుగా ప్లాన్ చేయడం ప్రారంభించినందున మా కొత్త యాప్ యొక్క మెరుగైన వెర్షన్ సరైన సమయంలో వచ్చింది. కొత్త యాప్ వెర్షన్ కొత్త యుగం డిజిటల్ ఆన్బోర్డింగ్ సామర్థ్యాలు, గోల్ ప్లానింగ్ మరియు అనేక వినూత్న ఫీచర్లతో పాటు అప్రయత్నమైన లాగిన్తో వినియోగదారులకు అతుకులు లేని అనుభవాన్ని అందిస్తుందన్నారు.

### సజ్జన్ జిందాల్‌కు 'బిజినెస్ లీడర్ అఫ్ ది డికేడ్' అవార్డు





జెఎస్ డబ్ల్యూ గ్రూప్ను బహుళజాతి సంస్థగా విస్తరించడంలో ఆయన చూపిన పరివర్తన నాయకత్వానికి గుర్తింపుగా, JSW గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్కు 15వ ఏఐఎంఏ మేనేజింగ్ ఇండియా అవార్డులలో బిజినెస్ లీడర్ అఫ్ ది డికేడ్ (దశాబ్దపు వ్యాపార నాయకుడు) గౌరవం లభించింది. కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ , గౌరవ అతిథి వాణిజ్యం , పరిశ్రమలుబీ ఎలక్ట్రానిక్స్ , ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమక్షంలో జిందాల్కు ప్రదానం చేశారు.

భారతదేశ మౌలిక సదుపాయాల ఆధునీకరణ కార్యక్రమాలతో జెఎస్ డబ్ల్యూ గ్రూప్ను అనుసంధానించడంలో శ్రీ జిందాల్ కీలక పాత్రను ఈ అవార్డు గుర్తించింది. ఆయన నాయకత్వంలో, జెఎస్ డబ్ల్యూ దేశ ఓడరేవుల రంగంలో రెండవ అతిపెద్ద ప్రైవేట్ సంస్థగా అవతరించింది, అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు మరియు సైనిక డ్రోన్లు వంటి భవిష్యత్తు-కేంద్రీకృత రంగాలలోకి కూడా అడుగుపెట్టింది.

ఆల్ ఇండియా మేనేజ్మెంట్ అసోసియేషన్ మేనేజింగ్ ఇండియా అవార్డులు భారతదేశ వ్యాపార రంగానికి అత్యుత్తమ సహకారాన్ని వేడుక జరుపుకుంటాయి. ఈ 15వ ఎడిషన్ అవార్డుల ద్వారా ప్రముఖ అవార్డు గ్రహీతలు, పరిశ్రమ నాయకులు మరియు AIMA ఆఫీస్ బేరర్లను ఈ వేడుక ఒకచోట చేర్చింది.

## నెక్స్ట్-జెన్ సరికొత్త ఆవిష్కర్తలు




హైదరాబాద్: ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలపై దృష్టి సారించిన మొట్ట మొదటి, వాస్తవ - ప్రపంచ కేస్-ఆధారిత పోటీగా నిలిచిన నర్చరింగ్ ఎక్సలెన్స్, స్ట్రెంథనింగ్ టాలెంట్ గ్రాండ్ ఫినాలేను నోవార్టిస్ ఇండియా విజయవంతంగా నిర్వహించింది. నెలల తరబడి కొనసాగిన కఠినమైన పోటీ మరియు మార్గదర్శకత్వం అనంతరం, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు క్లినికల్ డెవలప్మెంట్లో ప్రతిభావంతులు కలిసి, ఔషధాన్ని పునఃరూపకల్పన చేసి రోగి సంరక్షణను మెరుగుపరిచే తమ వినూత్న ఆలోచనలను ప్రదర్శించడం లక్ష్యంగా వచ్చాయి.

ఈ ప్రయాణాన్ని వివరిస్తూ, సాధన జోగలేకర్, హెడ్, డెవలప్మెంట్ హబ్, ఇండియా, నోవార్టిస్ మాట్లాడుతూ "నోవార్టిస్లో, మేము ప్రతిభను వెలికితీసేందుకు, కొత్త అవకాశాలను సృష్టించేందుకు సహకారాన్ని ప్రోత్సహించేందుకు కట్టుబడి ఉన్నాము. అధునాతన సాంకేతిక పరిజ్ఞానం మరియు సమర్థవంతమైన మార్గదర్శకత్వంతో మద్దతు పొందిన తాజా ఆలోచనలు, ఔషధ రంగాన్ని పునఃఆవిష్కరించి, రోగి సంరక్షణను మెరుగుపరిచే పరివర్తనాత్మక పరిష్కారాలను అందించగలవని NEST స్పష్టంగా నిరూపించింది. గత కొన్ని నెలలు ఉల్లాసభరితంగా మారాయి, ఎందుకంటే భారతదేశంలోని యువ, ప్రతిభావంతులు చూపిన శక్తి, అభిరుచి, ఆవిష్కరణలను ప్రత్యక్షంగా అనుభవించాం. మన విజేతలు ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణల్లో భారతదేశం తరఫున కొత్త తరం నాయకులుగా ఎదుగుతారని నాకు పూర్తి విశ్వాసం ఉంది." అన్నారు.

15వ ఏజిస్ గ్రాహంబెల్ అవార్డ్సులో

## ఫైనలిస్ట్‌గా కెమిన్ ఆక్వాసైన్స్





కెమిన్ ఆక్వాసైన్స్™ ప్రతిష్టాత్మకమైన 15వ ఏజిస్ గ్రాహం బెల్ అవార్డ్స్లో ఇన్నోవేషన్ ఇన్ సోషల్ గుడ్ కేటగిరీలో ఫైనలిస్ట్గా గుర్తింపు పొందింది, దాని అద్భుతమైన పరిష్కారం, పాథోరోల్™. కెమిన్ ఆక్వాసైన్స్™ తరపున గ్లోబల్ రీసెర్చ్ & డెవలప్మెంట్ డైరెక్టర్ డాక్టర్. ఎం. రాజలక్ష్మి మరియు రీసెర్చ్ & డెవలప్మెంట్ అసోసియేట్ సైంటిస్ట్ 2హరికుమార్ ఎస్ ఈ అవార్డును అందుకున్నారు.

ఈ ప్రశంసలు స్థిరమైన మరియు లాభదాయకమైన రొయ్యల పెంపకానికి పాథోరోల్™ యొక్క సహకారాన్ని జరుపుకుంటుంది. ఏజిస్ గ్రాహం బెల్ అవార్డులు, డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ మరియు ఎడ్యుకేషన్ మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, భారత ప్రభుత్వ సహకారంతో, సానుకూల సామాజిక ప్రభావాన్ని పెంచే ఆవిష్కరణలను గౌరవిస్తుంది.

కేంద్ర వాణిజ్యం & పరిశ్రమలు మరియు ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి శ్రీ జితిన్ ప్రసాద పాల్గొనే అవార్డు ప్రదానోత్సవం, రొయ్యల వ్యాధి నిర్వహణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి పాథోరోల్™ యొక్క సామర్థ్యాన్ని మరియు పరిశ్రమపై దాని సానుకూల ప్రభావాన్ని హైలైట్ చేసింది. "ఏజిస్ గ్రాహం బెల్ అవార్డ్స్లో ఈ ఫైనలిస్ట్ గుర్తింపు, ఆక్వాకల్చర్లో ఆవిష్కరణ మరియు సుస్థిరత పట్ల కెమిన్ ఆక్వాసైన్స్ యొక్క నిబద్ధతను మరియు సానుకూల సామాజిక ప్రభావానికి దాని అంకితభావాన్ని నొక్కి చెబుతుంది" అని కెమిన్ ఆక్వాసైన్స్™ ప్రెసిడెంట్ సబిన్ ముల్లర్ అన్నారు. "పాథోరోల్™ రొయ్యల రైతులకు వ్యాధి నిర్వహణకు సమర్థవంతమైన మరియు సహజమైన విధానాన్ని అందిస్తుంది, వారి దిగుబడిని మెరుగుపరుస్తుంది మరియు మరింత స్థిరమైన ఆహార సరఫరాకు దోహదపడుతుంది." అన్నారు.

# 1971 తర్వాత పాక్-బంగ్లా మధ్య ప్రత్యక్ష వాణిజ్యం

బంగ్లా: షేక్ హసీనా పదవికోల్పోయిన తర్వాత యూనస్ నేతృత్వంలో బంగ్లాదేశ్ విదేశాంగ విధానంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. భారత్కు దూరం జరుగుతూ పాకిస్థాన్ అనుకూల వైఖరిని ప్రదర్శిస్తోంది. ఈ క్రమంలోనే రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు బలోపేతం అవుతున్నాయి. 1971లో పాక్, బంగ్లాదేశ్లు విడిపోయిన తర్వాత తొలిసారిగా ప్రత్యక్ష వాణిజ్యాన్ని పునఃప్రారంభించాయి. ప్రభుత్వం ఆమోదించిన మొదటి కార్గో కరాచీలోని పోర్ట్ ఖాసిమ్ నుంచి ఢాకాకు బయలుదేరినట్లు పలు మీడియా వర్గాలు వెల్లడించాయి. ఫిబ్రవరి ప్రారంభంలో ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ 50,000 టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసేందుకు అంగీకరించడంతో ఈ ఒప్పందం ఖరారు అయినట్లు తెలుస్తోంది. "1971 తర్వాత మొదటిసారిగా పాకిస్థాన్ నేషనల్ షిప్పింగ్ కార్పోరేషన్ (PNSC) నౌక బంగ్లాదేశ్ ఓడరేవుకు తమ ప్రభుత్వ సరుకును తీసుకెళ్తోంది. ఇది ఇరుదేశాల మధ్య సముద్ర వాణిజ్య సంబంధాలలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తోంది" అని ది ఎక్స్ప్రెస్ ట్రిబ్యూన్ వార్తాపత్రిక పేర్కొంది. ఈ రవాణా రెండు దశల్లో పూర్తవుతుందని..ప్రస్తుతం 25వేల టన్నుల బియ్యం తరలించారని వెల్లడించింది. మరో 25,000 టన్నుల బియ్యం మార్చి ప్రారంభంలో పంపే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గత ఏడాది డిసెంబర్లో 53 ఏళ్లలో తొలిసారి పాక్ నుంచి నేరుగా బంగ్లాకు తొలికార్గో షిప్ వచ్చినట్లు అప్పట్లో స్థానిక మీడియా కథనాలు వెలువడ్డాయి. పనామా జెండాతో ఉన్న ఆ నౌక 811 కంటైనర్లలో సోడాయాష్, మార్బుల్ బ్లాక్, ముడివస్త్రాలు, చక్కెర, ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల వంటి వాటిని మోసుకొచ్చిందని వార్తా సంస్థలు వెల్లడించాయి. 1971లో బంగ్లాదేశ్ తూర్పు పాకిస్థాన్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా ఏర్పడింది. నాటి నుంచి ఇరుదేశాల మధ్య ఎటువంటి వాణిజ్య సంబంధాలు లేవు.



# ఏఐ రంగంలో ముందుకెళ్దాం

- చంద్రయాన్ విజయం దేశానికి ఎంతో గర్వకారణం
- ఏఐతో గిరిజన భాషను పరిరక్షించిన తెలంగాణ ఉపాధ్యాయుడు
- అంతరిక్ష రంగంపై యువత ఆసక్తి చూపుతోంది
- దేశంలో ఊబకాయులు పెరుగుతున్నారు
- ఆహారంలో నూనెను తక్కువగా వాడితే.. ఊబకాయంతో పోరాడగలం
- మన్కీ బాత్లో ప్రధాని నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ: కృత్రిమ మేధ వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న తరుణంలో ఈ సాంకేతికతను వినియోగించుకొని దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రధాని నరేంద్ర మోదీ ) పేర్కొన్నారు. ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే 'మన్కీ బాత్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధ వినియోగం గురించి ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రంలో ఓ ఉపాధ్యాయుడి కృషిని ప్రత్యేకంగా అభినందించారు. అంతరిక్ష రంగంలో ఏటా పురోగతి సాధిస్తున్నామన్నారు. ఇస్రో 100వ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తిచేయడం దేశానికే గర్వకారణం అని మోదీ కొనియాడారు. అంతరిక్షశాస్త్ర సరిహద్దులను అధిగమించాలనే దేశ బలమైన సంకల్పానికి ఇది నిదర్శనమని తెలిపారు.

గత 10 సంవత్సరాల్లో దాదాపు 460 ఉపగ్రహాలను లాంచ్ చేసినట్లు తెలిపిన ఆయన.. అంతరిక్ష రంగంలో ఏటా పురోగతి సాధిస్తున్నామన్నారు. చంద్రయాన్ విజయం దేశానికి ఎంతో గర్వకారణం అని తెలిపారు. అంతరిక్ష రంగంపై యువత కూడా ఆసక్తి చూపుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇస్రో బృందంలో మహిళా శాస్త్రవేత్తల భాగస్వామ్యం పెరగడం అనేది ఇటీవల సాధించిన విజయాల్లో ఒకటన్నారు. "ఇటీవల ఏఐ సదస్సులో పాల్గొనేందుకు పారిస్కు వెళ్లాను. కృత్రిమ మేధ రంగంలో భారత్ సాధించిన పురోగతిని ప్రపంచం ప్రశంసించింది. తాజాగా తెలంగాణ ఆదిలాబాద్లోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు తొడసం కైలాష్ గిరిజన భాషలను పరిరక్షించడంలో మాకు సాయం చేశారు. ఏఐ సాధనాలను ఉపయోగించి కొలామి భాషలో పాటను కంపోజ్ చేశారు" అని మోదీ అన్నారు. అంతరిక్షం లేదా ఏఐ అయినా భాగస్వామ్యం పెరుగుతోందని ప్రధాని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారి జీవితాల్లో స్ఫూర్తి నింపేందుకు ఒక రోజు తన సోషల్ మీడియా ఖాతాను వారికే అంకితం చేస్తామన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటం, రాజ్యాంగం రూపకల్పనలో మహిళల పాత్ర గురించి ఆయన కొనియాడారు. అలాగే ఊబకాయం సమస్యపై అంతా దృష్టి పెట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. అనేక ఆరోగ్య సమస్యలకు ఊబకాయం కారణమవుతోందని తెలిపారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యను అధిగమించవచ్చంటూ పేర్కొన్నారు. దేశంలో తలెత్తుతున్న తీవ్రమైన ఆరోగ్య సమస్య ఊబకాయం (స్థూలకాయం) అని.. దీనిపై ఇప్పటినుంచి అందరూ దృష్టిసారించాలని ప్రధాని మోదీ సూచించారు. దీనికోసం ప్రతి నెల వంట నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించాలని.. వంట నూనె కొనుగోలు చేసే సమయంలో 10 శాతం తక్కువగా కొనుగోలు చేయాలని మోదీ సూచించారు. ఆల్ ఇండియా రేడియో నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' (Mann Ki Baat 119th Episode) తాజా ఎపిసోడ్లో.. ప్రధాని మోదీ ఊబకాయం గురించి ప్రత్యేకంగా మాట్లాడారు.. ఈ సందర్భంగా ఒక పరిశోధనను ఉదహరించారు.. నేడు ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయం సమస్యతో బాధపడుతున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా ఇటువంటి కేసులు రెట్టింపు అయ్యాయని అన్నారు. "పిల్లలలో ఊబకాయం సమస్య నాలుగు రెట్లు పెరగడం మరింత ఆందోళన కలిగించే విషయం" అని ఆయన అన్నారు.

WHO డేటా ప్రకారం, 2022లో, ప్రపంచవ్యాప్తంగా 250 మిలియన్లకు పైగా ప్రజలు ఊబకాయంతో బాధపడుతున్నారని.. వివరించారు. ఈ క్రమంలో ప్రతి నెలా ఆహారంలో 10 శాతం తక్కువ నూనెను ఉపయోగించాలని సూచించారు. ఇది సవాలుగా తీసుకోవాలని సూచించారు. అలా చేయడం ద్వారా.. వారు మరో 10 మందికి ఇలాంటి సవాలు విసరగలరంటూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒలింపిక్ బంగారు పతక విజేత నీరజ్ చోప్రా, బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్ సహా మరికొందరు ప్రముఖుల ఆడియో సందేశాలను కూడా ప్రధానమంత్రి వినిపించారు.. ఊబకాయాన్ని తగ్గించడానికి లేదా నివారించడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరారు. "ఆహారంలో నూనెను తక్కువగా ఉపయోగించడం.. ఊబకాయంతో పోరాడటం అనేది కేవలం వ్యక్తిగత ఎంపిక మాత్రమే కాదు.. కుటుంబం పట్ల మన బాధ్యత కూడా" అని ప్రధాని మోదీ అన్నారు. ఆహారంలో నూనెను అధికంగా వాడటం వల్ల గుండె జబ్బులు, మధుమేహం, అధిక ఒత్తిడి వంటి అనేక వ్యాధులు వస్తాయి. మన ఆహారపు అలవాట్లలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా, మన భవిష్యత్తును బలంగా, ఆరోగ్యంగా, వ్యాధి రహితంగా మార్చుకోవచ్చు... అంటూ మోదీ సూచించారు.

**కార్బోహైడ్రేట్ల వాడకాన్ని తగ్గించండి..**: దేశంలోని ప్రఖ్యాత డాక్టర్ దేవి శెట్టి మాట్లాడుతూ.. దేశంలోని తీవ్రమైన ఆరోగ్య సమస్యలలో స్థూలకాయం ఒకటి. భారతదేశ యువత కూడా ఇప్పుడు దీనికి బలైపోతున్నారు. దీని వెనుక ప్రధాన కారణం ఒకరి జీవనశైలిలో చెడు ఆహారపు అలవాట్లను చేర్చడమేనని ఆయన అన్నారు. కార్బోహైడ్రేట్లను అధికంగా తీసుకోవడం వల్ల ఊబకాయం వస్తుందని ఆయన అన్నారు.

మీ ఆహారంలో బియ్యం, బ్రెడ్, చక్కెరను అధిక మొత్తంలో తీసుకోవడం.. దీనితో పాటు, ఆహారంలో అధిక నూనె వాడటం వల్ల కూడా ఊబకాయం సమస్య వస్తుంది. దీని వల్ల గుండె జబ్బులు, బిపి, ఫ్యాటీ లివర్ వంటి తీవ్రమైన వ్యాధులు తలెత్తుతాయి. దీనికోసం, అందరు యువత తమ ఆహారాన్ని నియంత్రించుకోవాలి.. ప్రతిరోజూ వ్యాయామం చేయాలి.. అని సూచించారు.

# భారత్‌కు మా డబ్బు అవసరం లేదు

- అమెరికా ఎన్నికల్లో వాళ్లే సాయం చేయాలి
- యూఎస్ఎయిడ్‌ను భారత్ అవకాశం తీసుకుంటోందన్న ట్రంప్
- వాస్తవాలు తప్పకుండా వెలుగులోకి వస్తాయి



వాసింగ్టన్: భారత్లో ఓటర్లశాతం పెంచేం దుకు అమెరికా చేస్తున్నసాయంపై అగ్ర రాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దాడి ఉధృతం చేశారు. భారత్కు అమెరికా సాయం అవసరం లేదని, యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ (యూఎస్ఎయిడ్)ను అవకాశంగా తీసుకుని ప్రయోజనం పొందుతోందని అన్నారు.

ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచడానికి సహాయంగా భారతదేశానికి అమెరికా ప్రభుత్వం రూ.182 కోట్లు ఇచ్చిందని ట్రంప్ ఆరోపించారు. తామెందుకు మళ్లీ బ్యాలెట్ పేపర్లకు వెళ్లకూడదని ప్రశ్నించిన ట్రంప్, అమెరికా ఎన్నికల్లో భారత్ను సాయం చేయనివ్వాలన్నారు. వారికి అమెరికా నుంచి డబ్బు అవసరం లేదన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా సుంకాలు విధించే దేశాల్లో ఒకటైన భారత్, అమెరికాను వాడుకుంటుందని విమర్శించారు.

తమ ఎగుమతులపై 200 శాతం సుంకాలు విధిస్తున్న భారత్కు అమెరికా పెద్దమొత్తంలో సాయం చేయటాన్ని ట్రంప్ తీవ్రంగా ఆక్షేపించారు. భారత ఎన్నికల్లో ఓటు వేసేవారి సంఖ్యను పెంచేందుకు అమెరికా ఇస్తున్న 21 మిలియన్ డాలర్ల నిధులను రద్దు చేస్తూ ఎలాన్ మస్క్ సారథ్యంలోని డోజ్ తీసుకున్న నిర్ణయాన్ని ట్రంప్ సమర్థించారు. 2024 లోక్సభ ఎన్నికల్లో ఈ నిధులను వినియోగించి ఉండొచ్చని ఇప్పటికే ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. అయితే, తమ దేశంలో ఓటర్ల శాతాన్ని పెంచాల్సిన అవసరం కూడా ఉందని, అందుకే ఈ నిధులను ఆపివేసినట్లు వివరించారు.

అమెరికా చేస్తున్న ఆరోపణలపై భారత ప్రభుత్వం స్పందిస్తూ, ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు యూఎస్ఎయిడ్ ప్రయత్నించిందనే వార్తలు తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయని పేర్కొంది. మరోవైపు ట్రంప్ ప్రభుత్వం చేసిన ప్రకటనలను ప్రభుత్వం పరిశీలిస్తోందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ శనివారం అన్నారు. పూర్తి సమాచారం వచ్చిన తర్వాతే దీనిపై మరిన్ని వివరాలు వెల్లడిస్తామని, అసలు వాస్తవాలు తప్పకుండా వెలుగులోకి వస్తాయని పేర్కొన్నారు. యుఎస్ఎయిడ్ అనేది ఓ మంచి ఉద్దేశంతో ప్రపంచ దేశాలకు సాయం చేయడానికి రూపొందించిన విభాగమని తెలిపారు. అయినప్పటికీ దాని ద్వారా నిధులు దుర్వినియోగం అయ్యాయని అమెరికా అధ్యక్షుడు ఆరోపించడం ఆలోచించదగ్గ విషయమని అన్నారు.

మరోవైపు దేశంలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. 2024 ఎన్నికల్లో విదేశీ శక్తులు పని చేస్తున్నాయని అప్పట్లో ప్రధాని మోదీ చేసిన ఆరోపణలు తాజాగా ట్రంప్ వ్యాఖ్యలతో నిజమని తేలిందని బీజేపీ పేర్కొంది. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలు అర్థం లేని ఆరోపణలేనని కాంగ్రెస్ స్పష్టం చేసింది. యూఎస్ ఎయిడ్ ద్వారా దశాబ్దాలుగా భారత్లోని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు అందిన సాయంపై కేంద్రం శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

# విపక్షాలది 'బానిసత్వపు మనస్తత్వం'

- 'ప్రజలను విభజించే పనిలో నిమగ్నమైపోయారు
- 'మతాన్ని అపహాస్యం చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలి
- బాగేశ్వర్ ధామ్ మెడికల్ & సైన్స్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ శంకుస్థాపన చేసిన ప్రధాని

భోపాల్: మధ్యప్రదేశ్లోని ఛత్తర్పూర్లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ సెంటర్కు శంకుస్థాపన చేసేందుకు మోదీ వచ్చారు. 'ప్రజలను విభజించే పనిలో నిమగ్నమైన','భారతదేశ మత, సంస్కృతీ సంప్రదాయాలను అపహాస్యం చేసే' వారిపై ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మధ్యప్రదేశ్లోని బాగేశ్వర్ ధామ్ మెడికల్ & సైన్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ శంకుస్థాపన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మరియు బాగేశ్వర్ ధామ్ సీర్ ధీరేంద్ర శాస్త్రి కూడా కనిపిస్తారు మధ్యప్రదేశ్లోని బాగేశ్వర్ ధామ్ మెడికల్ & సైన్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ శంకుస్థాపన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మరియు బాగేశ్వర్ ధామ్ సీర్ ధీరేంద్ర శాస్త్రి కూడా ఉన్నారు. మధ్యప్రదేశ్లోని చత్తర్పూర్లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ సెంటర్కు శంకుస్థాపన చేసేందుకు మోదీ వచ్చారు. సమాజాన్ని విభజించి ఐక్యతను విచ్ఛిన్నం చేయడమే కొందరి ఎజెండా అని అన్నారు. కుంభమేళని ప్రశ్నిస్తూ కాంగ్రెస్, సమాజ్వాదీ, తృణమూల్ కాంగ్రెస్ నేతలు ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. త్రివేణి సంగమంలో స్నానం చేస్తే పేదరికం పోతుందా..? అంటూ కాంగ్రెస్ చీఫ్ ఖర్గే వ్యాఖ్యానించాడు. కుంభమేళాలో తొక్కిసలాటను ప్రస్తావిస్తూ "మృత్యు కుంభ్" అంటూ మమతా బెనర్జీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సమాజ్ వాదీ చీఫ్ అఖిలేష్ యాదవ్ కుంభమేళపై ప్రభుత్వాన్ని నిందిస్తున్నాడు. ఎస్పీ ఎంపీ జాయా బచ్చన్ మాట్లాడుతూ.. గంగానదిలోకి మృతదేహాలను విసిరేశారని అన్నారు. ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ కుంభమేళా పనికిరానిదిగా కొట్టిపారేశారు.

"ఈ రోజుల్లో మతాన్ని అపహాస్యం చేసే, అపహాస్యం చేసే, ప్రజలను విభజించడంలో నిమగ్నమై ఉన్న నాయకుల సమూహం ఉందని మరియు అనేక సార్లు విదేశీ శక్తులు కూడా ఈ వ్యక్తులకు మద్దతు ఇవ్వడం ద్వారా దేశాన్ని మరియు మతాన్ని బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయని మనం చూస్తున్నాము.

హిందూ విశ్వాసాన్ని ద్వేషించే వ్యక్తులు శతాబ్దాలుగా ఏదో ఒక దశలో జీవిస్తున్నారు. బానిస మనస్తత్వంలో పడిపోయిన వ్యక్తులు మన విశ్వాసం, విశ్వాసాలు మరియు దేవాలయాలు, మన మతం, సంస్కృతి మరియు సూత్రాలపై దాడి చేస్తూనే ఉన్నారు. ఈ వ్యక్తులు మన పండుగలు, సంప్రదాయాలు మరియు ఆచారాలను దుర్వినియోగం చేస్తారు. స్వతహాగా ప్రగతిశీలమైన మతం, సంస్కృతిపై దాడికి తెగబడుతున్నారు. మన సమాజాన్ని విభజించడం మరియు దాని ఐక్యతను విచ్ఛిన్నం చేయడం వారి ఎజెండా అని ప్రధాని మోదీ అన్నారు. బాగేశ్వర్ ధామ్ చీఫ్ ధీరేంద్ర కృష్ణ శాస్త్రిని కూడా ప్రధాని ప్రశంసించారు, అతను ప్రజలకు 'ఐక్యత మంత్రం' గురించి అవగాహన కల్పిస్తున్నాడు.

"ఈ సమయంలో, ధీరేంద్ర శాస్త్రి చాలా కాలంగా దేశంలో ఐక్యత మంత్రం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పుడు, అతను సమాజం మరియు మానవాళి ప్రయోజనాల కోసం మరో తీర్మానానికి చేరుకున్నాడు. ఈ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ని నిర్మించే ప్రణాళిక ఇది. అంటే ఇప్పుడు, ఇక్కడ బాగేశ్వర్ ధామ్లో, మీరు భజన, ఆహారం మరియు ఆరోగ్యకరమైన జీవితం యొక్క ఆశీర్వాదాలను పొందుతారు,"అన్నారాయన.

**కొనసాగుతున్న మహా కుంభంపై విమర్శలు:** ప్రయాగ్రాజ్లో జరుగుతున్న మహా కుంభ్లో బిజెపి నేతృత్వంలోని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తొక్కిసలాట మరియు 'తప్పు నిర్వహణ'పై విమర్శలను ఎదుర్కొన్న తరుణంలో ప్రధాని నరేంద్రమోడీ వ్యాఖ్యలు వచ్చాయి. ఆర్జేడీ పోషకుడు లాలూప్రసాద్ యాదవ్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు ఈ సమావేశాన్ని విమర్శించారు. ప్రయాగ్రాజ్లో జరిగే సభ 'భారత ఐక్యతను బలోపేతం చేయడానికి కొనసాగుతుంది' అని మోదీ మహాకుంభ్ను కూడా తాకారు.

# కాన్షీరాం స్ఫూర్తిగా పోరాటం

- అంబేద్కర్ రాజ్యాంగ సిద్ధాంతాలతో ముందుకు
- రాజ్యాంగాన్ని అమలు చేయాలని ప్రశ్నిస్తాం
- చత్రపతి శివాజీ, సాహూ మహారాజ్, పెరియర్, నారాయణ గురులు ఆదర్శం గా తీసుకుంటాం
- సర్వాయి పాపన్న, పండుగ సాయన్న, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య త్యాగాల స్ఫూర్తితో ముందుకు
- ఉద్యమ నినాదాలతో బీసీలను జాగృత పరుస్తాం
- తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని పోరాటం చేస్తాం
- బిసి ఇంటెలెక్చువల్స్ ఫోరమ్ అధ్యక్షులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు



**నిన్నటి తరువాయి బాగం...**

అ) ఆర్తిక రంగం ామన మను అధర్మశాస్త్రాలు శూద్రులకు ఆస్తి ఉండకూడదని బోధించాయి.శూద్రులు మిగతా మూడు వర్ణాలకు సేవకులని తేల్చాయి తద్వారా బీసీలు కేవలము శ్రమ శక్తి పై ఆధారపడి బతికే వర్గాలుగా మారిపోయారు. స్వాతంత్ర్యానంతరం పరిశ్రమలు ,వ్యాపారాలు,స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతున్నా వారి వాటా నామ మాత్రమే.మెజారిటీ పరిశ్రమలు,వ్యాపారాలు రాజకీయ అండతో అగ్ర వర్ణ,అధిపత్య కులాలోచేతి లోకి వెళ్లి పోయాయి.మెజారిటీ బీసీ లు సాంప్రదాయ కులవృత్తులు కోల్పోయి దినసరి కూలీలుగా మారారు.ఆత్మ హత్యలు నిత్య కృత్య మయ్యాయి. బిసి లలో కొన్ని వర్గాలు ఆర్థికంగా ఎదిగినా,చాలామంది బిసిలు దయనీయ స్థితిలో జీవిస్తున్నారు. ఇ) సాంస్కృతికపరంగా ప్రతి బిసి కులానికి ఒక ప్రత్యేక మైన సంస్కృతి ఉంది.బిసి లు అనేవారు సజాతీయ సమూహం కాదు.భిన్న వృత్తుల సమాహారం.గత 77 ఏళ్లుగా జరిగినటువంటి పారిశ్రామికరణ ,ప్రపంచీకరణ ,సాంకేతిక పురోభివృద్ధి వలన వీరి వృత్తులు నాశనమైనాయి .వీరి కళాత్మక జీవన విధానం.సాంస్కృతిక సౌందర్యం దెబ్బ తింది. శ్రమ, పెట్టుబడి, ఉత్పత్తి సంబంధాలు మారిపోయినవి తద్వారా వారు సుదూర పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి తమ సాంప్రదాయ కుల వృత్తులను వదులుకొని కూలి నాలి చేసుకొని బతకాల్సినటువంటి దుర్భర పరిస్థితుల్లోకి నెట్టి వేయబడ్డారు. నవీన జీవన విధానం కు అలవాటు పడ్డారు.ఉమ్మడి కుటుంబ వ్యవస్థ,సామూహిక జీవనం దెబ్బ తిన్నవి.సాంస్కృతిక విధ్వంసం జరిగింది.ఆధునిక వ్యవస్థ లొ ఇమడ లేక ఇబ్బంది పడుతున్నారు. ఇ) రాజకీయంగా కొన్ని రాష్ట్రాలలో బిసి నాయకులు ముఖ్యమైన హోదాల్లో ఉన్నారు. కాని మన తెలుగు రాష్ట్రాలలో ఏనాడు వీరికి తగు ప్రాధాన్యత లభించలేదు. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధాన చట్ట సభలైన లోక సభలో గానీ, రాష్ట్ర శాసనసభలో గాని బిసిల ప్రాతినిధ్యం నామమాత్రమే. అగ్రవర్ణ అధిపత్య కులాల ఆధ్వర్యము లొ ఉన్న రాజకీయ పార్టీల జెండా, ఎజెండా లను మోసే కూలీలుగా మారిపోయారు. పదవుల కోసం యాచకులుగా దిగ జారి పోయారు.బిసి కులాల మధ్య ఐక్యమత్యం లేదు, అలాగే కులములో గూడ లేక పార్టీల వారిగా చీలి పోయారు. వారికి వ్యక్తిత్వము, అస్తిత్వము లేకుండా పోయింది. కోల్పోయిన ఈ అస్తిత్వాన్ని తిరిగి పొందాలంటే వారికి సైద్ధాంతిక భావ జాల పునాది చాలా అవసరం. వారిలో ఈ సిద్ధాంతాలతో ఆత్మవిశ్వాసం నింపాల్సిన అవసరముంది. బానిస మనస్తత్వం పారదోలాలి.ప్రశ్నించే తత్వాన్ని బోధించాలి.ఆత్మన్యూనత భావం పోగొట్టాలి.అందుకే వారికి పూలే, అంబేద్కర్, కాన్షిరాం సిద్ధాంతలను, భావాలను నూరి పోయాలి. చత్రపతి శివాజీ మహారాజ్, సాహూ మహారాజ్, పెరియార్, నారాయణ గురు, సర్వాయి పాపన్న, పండుగ సాయన్న ముదిరాజ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య పోరాటాల చరిత్రను తెలియ చేయాలి.వారి వీర గాథలతో,త్యాగాల తో స్ఫూర్తి పొంది నూతన రాజకీయ చైతన్యం తొ తాము కోల్పోయిన అస్థిత్వమును, అధికారాన్ని తిరిగి పొందాలి. ప్రజా స్వామ్యములో రాజకీయ అధికారమే అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. బిసిలు రాజకీయ పోరాటాలకు సిద్ధము కావాలి. బిసి స్పృహ పెంపొందించుకోవాలి. బిసి స్పృహతో డబ్బు ఉన్న బిసిలు రాజకీయాలలోకి రావాలి. అప్పుడే బిసిల అస్తిత్వానికి గుర్తింపు వస్తుంది ,రాజ్యాధికారం కైవసం అవుతుంది.

**2.బిసి ఆత్మాభిమానం:**

ప్రతి మనిషికి ఆత్మాభిమానం ఉంటుందికాని హైందవ ధర్మ శాస్త్రాలు శూద్రులను మిగతా మూడు వర్ణాల సేవకులు గ పేర్కొని వీరి ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసాయి.నేటికి బిసి లలో చాలా వర్గాలు మనువాద బ్రాహ్మణ భావజాలం లొ చిక్కుకొని శారీరకంగా మానసికంగా గులాంగిరి కి అలవాటు పడినారు.వారిలో ఆత్మాభిమానాన్ని తట్టి లేపాలి.అందుకు విద్య, ఆర్థిక స్వావలంబన, సామాజిక ఐక్యత, మరియు రాజకీయ ప్రాతినిధ్యం కీలకమైనవి.అన్ని రంగాలలో బిసి సమాజం ముందుకు వెళ్తేనే దేశానికి మేలు జరుగుతుంది అనే విషయాన్ని అందరూ గ్రహించాలి.

**3.బిసిల అభివృద్ధి**

గత 77 సంవత్సరాలుగా బిసిల అభివృద్ధికి కొన్ని పథకాలు తీసుకువచ్చిన వారి జీవితాల్లో వచ్చిన మార్పు మాత్రం చాలా స్వల్పము. అగ్రవర్ణాల చేతిలో రాజ్యాధికారం ఉండటం వల్ల ఈ పథకాలు ఏవి కూడా చిత్తశుద్ధితో అమలు కాలేదు. బిసి లు తాయిలాల పై బతికె పరిస్థితు ల లోకి నెట్టి వేయబడినారు. అగ్ర,ఆధిపత్య కుల ప్రభుత్వాలు విసిరే ఎంగిలి మెతుకులు వీరికీ జీవనదారలైనవి.కారణం బిసిల చేతిలో రాజ్యాధికారం లేక పోవడమే .అందుకే బిసిలు అధికారం కొరకు తమ ఓట్లు తమ బిసి అభ్యర్థికే వేసుకొని తమ బిసి ప్రతినిధులను గెలిపించు కోవాలి,రాజ్యాధికారం తెచ్చుకోవాలి అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది. అలాగే ఏ ఉద్యమములోనైనా ప్రజా అవసరాలె కేంద్రముగా కొన్ని నినాదాలు ఉంటాయి.ఈ నిర్దిష్టమైన నినాదాలె ప్రజా బాహుళ్యం లోకి చొచ్చుకొని పోయి వారిని మేల్కొల్పుతావి.అవి ఉద్యమ నినాదములుగా( ట్యాగ్ లైన్) ఉంటాయి. తెలంగాణలో జరిగినటువంటి సాయుధ పోరాటం ముఖ్యంగా భూమి కొరకు, భుక్తి కొరకు, విముక్తి కొరకు జరిగినటువంటి పోరాటం. అదేవిధంగా మన్యం వీరుడు కొమరం భీమ్ జల్, జంగల్, జమీన్ కొరకు పోరాటం చేయడం జరిగింది. అంతేకాకుండా ఈ మధ్యకాలంలో జరిగిన తెలంగాణ పోరాటం నీళ్లు, నిధులు, నియామకాల కొరకు జరిగిన పోరాటం. మరి నేడు జరుగుతున్న బిసిల పోరాటం హిస్సా,ఇజ్జత్,హుకుమత్ ల కోరకు. హిస్సా (వాటా)అన్ని రంగాలలో అణిచివేయబడ్డ బీసీలు తమ న్యాయబద్ధమైన వాటా కొరకు మేమెంతో మాకంత అంటూ ఉద్యమించడమే నేటి బీసీ ఉద్యమ ముఖ్య కర్తవ్యం. చదువు తమ జీవితాల్లో వెలుగు నింపుతుందని తమ పేదరిక నిర్మూలనకు అది మార్గం చూపుతోందని, తల్లిదండ్రులు అష్ట కష్టాలు పడి తమ పిల్లలకు చదువులు నేర్పిస్తే ఈరోజు వారికి ఉద్యోగాలు లేకుండా నిరుద్యోగులగ మారి పోతున్నారు లేదా చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ గిగ్ వర్కర్స్గా మారిపోతున్నారు.ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, సరళీకృత విధానాల వలన ప్రభుత్వ రంగ ఉద్యోగాలు తగ్గి పోవటము వలన వారు తీవ్రంగా నష్ట పోయారు. అదే విధంగా వారి జనాభా దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్లు లేకపోవడం వల్ల కూడా ఈ దుర్గతి పట్టడం జరిగింది. ఈరోజు దేశంలో అన్ని వర్గాలకు రిజర్వేషన్లు ఉన్నాయి. ఎస్సీలకు ఎస్టీలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉన్నాయి, అలాగే 12% ఉన్న అగ్ర వర్ణాలకు కూడా 10% ఇ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు ఉన్నాయి, కానీ 61% బిసిలు (ముస్లింలతో కలసి) ఉన్న ఒబిసిలకు మాత్రం 27% రిజర్వేషన్ లున్నాయి. ఇది ఎక్కడి సామాజిక న్యాయమో అర్థము కావడము లేదు. అందుకే బిసిలకు జనాభా దామాషా ప్రకారము రిజర్వేషన్స్ కావాలంటే రాజ్యాధికారముతోనే సాధ్యం. నిధులు:నేటి మార్కెట్ ఎకానమీలో బీసీలపై శ్రమ దోపిడి కొనసాగుతుంది .రాజకీయ అండతో అగ్ర అధిపత్య కులాలు అందరికి చెందాల్సిన ప్రకృతి సహజ వనరులను దోచుకుని బిలియనీర్స్గా మారుతుంటే బీసీలు పెన్షన్లు,రేషను కార్డులు మో,,వాటి కొరకు ప్రభుత్వము పై ఆధార పడి బతకాల్సి వస్తుంది .ప్రభుత్వాలు సంక్షేమం,అభివృద్ధి పేర నామమాత్రం నిధులు ఖర్చు చేస్తూ డాంబికాలు పలుకుతున్నాయి. ఉదాహరణకు తెలంగాణలో గత పది సంవత్సరాలలో 12 బిసి కార్పొరేషన్లకు రూ. 6023 కోట్లు కేటాయించి, ఖర్చు చేసింది కేవలం 319 కోట్లు మాత్రమే. కేంద్ర ప్రభుత్వం కూడా సంవత్సరానికి 50 లక్షల కోట్ల బడ్జెట్ లో, బిసిల ఆర్థిక అభివృద్ధిపై ఖర్చు పెడుతుంది కేవలం రూ. 2000 కోట్లే. అందుకే నేడు సంచార, అర్ధ సంచార, సేవ, వృత్తి బిసి కులాల బతుకులు దుర్భరంగా మారినవి. బిసిలకు ఎస్సీ ఎస్టీల వలె సబ్ ప్లాన్ ఉండాలి వారి జనాభా దామాషా ప్రకారం వారికి నిధులు కేటాయించాలి. విద్యా, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, న్యాయ అన్ని రంగాలలో మా వాటా మాకు కావాలి,రావాలి అని నినదించాలి, ఉద్యమించాలి. ఇజ్జత్ (ఆత్మ గౌరవం)–ప్రాణం కంటే మానం ముఖ్యమంటారు బీసీ బిడ్డలు.ఇచ్చిన మాటకు కట్టుబడే వ్యక్తిత్వం.,విలువలతో కూడిన జీవితం వీరి స్వంతం..మరి బీసీ బిడ్డలు ఇంకా ఎన్నాళ్ళు ఈ బానిస బతుకులు బతుకుతారు,.యాచక స్థితి లొ ఉంటారు..తమకు జరుగుతున్నటువంటి అన్యాయాలు సహిస్తారు .ఎదురు తిరిగాల్సిన సమయం ఆసన్నమైంది. అన్ని రంగాల్లో వివక్షత ఎదురుకుంటున్న బీసీ బిడ్డలు తమ యొక్క గౌరవాన్ని పెంపొందించుకోవడానికి తగినటువంటి మానసిక స్థైర్యాన్ని ,ధైర్యాన్ని తెచ్చు కోవాల్సిన అవసరముంది. బీసీలు అంటే వెనుకబడ్డ తరగతులు కాదు బ్రిలియంట్ కులాలు అనేటువంటి విషయాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఎదురించే వాడు లేక పోతె బెదిరించే వాడిదే పాలన ముఖ్యంగా వివిధ రాజకీయ పార్టీల్లో బీసీ నాయకులుగా చలామణి అవుతున్నవారందరూ బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై మీ మీ పార్టీ పెద్దల్ని నిలదీయండి అపార్టీలకు గులాము లుగా,చెంచాలుగా మారకుండా ఆత్మగౌరవంతో బతకండి .చేతనైతే సహాయం చేయండి అంతేగాని మీ పార్టి సిద్ధాంతాలని, బీసీల అభివృద్ధికి నిరోధకులుగా మారకండి. ప్రజాస్వామ్యములో మెజార్టీ ప్రజలేదే పాలన మరి బిసి లు సంఘటితమై అగ్రవర్ణాల,ఆధిపత్య కులాలో నుంచి రాజ్యాధికారం కైవసం చేసుకొని ఇజ్జత్ గ బ్రతకాలి,,ఇజ్జత్ గ చావాలి..సామాజిక విప్లవానికి, సామాజిక పరివర్తనకు నాంది పలకాలి. పోరాడితే పోయేది ఏమి లేదు,బానిస సంకెళ్లు తప్ప అనే విషయాన్ని గుర్తించాలి. హుకుమత్ (అధికారం) రాజకీయ అధికారంలో




ప్రాతినిధ్యం లేని సమాజం చనిపోతుంది చాలాకాలంగా మనం వ్యవస్థ తలుపులు తట్టుతూ న్యాయం అడుగుతున్నాను కాని ఏమీ పొందలేకపోతున్నాము. ఇప్పుడు ఆ తలుపులను బద్దలు కొట్టాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు మాన్యశ్రీ కాన్షి రాం రాజ్యాధికారమే సకల సమస్యలకు పరిష్కారమని గుర్తించండి. గత 77 ఏళ్లుగా తెలంగాణలో ఒక్క బిసి కూడా ముఖ్యమంత్రిగా కాలేకపోయాడు దీనికి ముఖ్య కారణం అసెంబ్లీలో బిసి ల ప్రాతినిధ్యం కేవలం నామ మాత్రముగ ఉండడం , అదేవిధంగా బీసీ లు ఎదగ కుండ అగ్రవర్ణాల ,ఆధిపత్య కులాల కుట్రలు. ఈరోజు చూసిన తెలంగాణలో హిందూ బిసిలు 51% , అసెంబ్లీలో బిసి ఎమ్మెల్యేల సంఖ్య 19 మాత్రమే. అగ్రవర్ణాల వారు 10 శాతం లేనప్పటికిని అసెంబ్లీలో 62 మంది వారే ఉన్నారు. అందుకే ఈరోజు రాజకీయ ప్రాతినిధ్యం పెరిగితే తప్ప బిసిలు ఎదగలేరు. కాబట్టే కచ్చితంగా బిసిలకు ఇప్పుడు కావాల్సింది తమ న్యాయబద్ధమైన రాజకీయ వాటా. ఒక్క శాసనసభలోనే కాదు పార్లమెంట్ లోను స్థానిక సంస్థల్లోనూ .అందుకే బిసి లకు నాయకత్వం అనేది చాలాకీలకం. బిసిలను ఆ దిశగా నడిపించి వారిని చైతన్య పరిచి "ఓట్లు మావే సీట్లు మావే" అనే నినాదముతో రాజ్యాధికారం చేపట్టడమే ఈ ఉద్యమ లక్ష్యము చరిత్రను మరిచిపోయిన వారు చరిత్రను సృష్టించలేరు అన్నారు బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్. తెలంగాణ గడ్డ అనేక ఉద్యమాలకు అడ్డ సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటం (1946–51) నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దింపి భారత యూనియన్ లో కలపడం సామాన్య ప్రజలు సాధించిన నికార్సైన విజయం. అలాగే ముల్కీ ఉద్యమము1952, జగిత్యాల, సిరిసిల్ల రైతాంగ పోరాటం 1977. తెలంగాణ రాష్ట్ర సాధన తొలి దశ ఉద్యమం 1969, మలిదశ 2002 – 2014, మావోయిస్ట్ ఉద్యమం 1980 – 2014 ఇలా అనేక ఉద్యమాలు ఈ గడ్డపై పురుడు పోసుకున్నవే. ఇందులో దాదాపు అన్ని ఉద్యమాలు అనుకున్నది సాధించినవే. కాని ప్రతిసారి త్యాగాలు బీసీ లవి.ప్రతి సారి బహుజనులు మోసపోయారు.ఇంకానా? ఇకపై సాగ కూడదు. ప్రజాస్వామ్యంలో బుల్లెట్ కంటే బ్యాలెట్ చాలా శక్తివంతమైంది ఇప్పుడు అధికారం పొందడానికి ప్రజా ఉద్యమం అవసరం. ఆ ప్రజా ఉద్యమాన్ని ఓట్లుగా మార్చడం ,తరువాత ఓట్లను సీట్లుగా మార్చడం ,సీట్లతో రాష్ట్రాలలో ప్రభుత్వాలని కైవసం చేసుకోవడం అలాగే కేంద్రంలో కూడా. అదే మన లక్ష్యం, అదే మన గమ్యం. బిసిలు తమ శక్తిని, బలాన్ని తెలుసుకోలేక పోతున్నారు. ఓటు అనే వజ్రాయుధంతో కూకటి వేళ్ళతో పెకిలించివచ్చు.మద్యానికో,డబ్బుకో అమ్ముడు పోకండి కల్పిత హిందూ భావన ప్రచారములో కొట్టుకు పోకండి .బిసి స్పృహతొ ఓటు హక్కును వినియోగించు కొని అధికారాన్ని చేపట్టవచ్చు.తమ సత్తా చాటవచ్చు. నేటి బిసి ఉద్యమము కూడా హిస్సా ,ఇజ్జత్,హుకుమత్ ల నినాదములతొ బిసిలను చైతన్య పరిచి, సంఘటిత పరిచి, బోధించి, పోరాటం చేయడంలో సఫలీకృతం అవుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అప్పుడే మెజారిటీ ప్రజలకు సామాజిక న్యాయం అందుతుంది. వారి జీవితాలలో సామాజిక పరివర్తన జరుగుతుంది. అంతిమంగా సాధికారత సాధించి మహనీయుల కల లను సాకారం చేసిన వారవుతారు.

24 MAIN 7_Layout 1 23-02-2025 22:27 Page 1



## జై షాతో లోకేశ్ సమావేశం


భారత్ విజయం సాధించాలని దేశవ్యాప్తంగా అభిమానులు పూజలు నిర్వహించారు. దుబాయ్ స్టేడియం మొత్తం అభిమానులతో కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలోనే మంత్రి నారా లోకేశ్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), దర్శకుడు సుకుమార్, సానా సతీష్ స్టేడియంలో ప్రత్యక్షమయ్యారు. ఫొటోలకు ఫోజులిస్తూ సందడి చేశారు. తనయుడు దేవాన్ష్తో కలిసి సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. మరోవైపు లోకేశ్ ఐసీసీ ఛైర్మన్ జై షాతో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్లో క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఆయనతో చర్చించారు. ఈ మేరకు లోకేశ్ ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని పంచుకున్నారు. సీసీ టోర్నీ అంటే అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తారు. కానీ అందరి కళ్లు భారత్, పాకిస్థాన్ మ్యాచ్ కోసమే. క్రికెట్ ప్రపంచమంతా దృష్టిసారించే ఆ పోరు మళ్లీ ప్రారంభమైంది. ఛాంపియన్స్ ట్రోఫీలో దుబాయ్ వేదికగా ఇవాళ ఈ రెండు జట్లూ అమీతుమీ అంటూ బరిలోకి దిగాయి. న్యూజిలాండ్ చేతిలో చిత్తుగా ఓడి ఆత్మవిశ్వాసం సన్నగిల్లిన పాకిస్థాన్కు ఈ మ్యాచ్ చావోరేవో లాంటిదే. ఇది ఓడితే టోర్నీ నుంచి ఆ జట్టు నిష్క్రమించినట్లే. 90వ దశకం తర్వాత మళ్లీ ఇంత కాలానికి ఐసీసీ టోర్నీకి ఆతిథ్యమిస్తున్న పాకిస్థాన్ ఆనందమంతా ఆవిరైపోతుంది. అందుకే ఎలాగైనా ఈ మ్యాచ్ గెలవాలనే పట్టుదలతో రిజ్వాన్ బృందం ఉంది. కానీ పాక్కు రోహిత్సేన అవకాశం ఇవ్వకపోవచ్చు. ఈ మ్యాచ్ గెలిచి పాకిస్థాన్ను ఇంటికి పంపించి, తాము సెమీస్ చేరాలని భారత జట్టు భావిస్తోంది. తన మొదటి మ్యాచ్లో టీమ్ఇండియా బంగ్లాదేశ్పై గెలుపొందిన సంగతి తెలిసిందే.



## మ్యాచ్‌లో తళుక్కుమన్న తారలు









# పాక్ పై భారత్ ఘన విజయం

### ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి పాక్ ఔట్ ?
### కోహ్లీ సెంచరీ..
### 6 వికెట్ల తేడాతో సూపర్ విక్టరీ





దుబాయ్: ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ వరుసగా రెండో విజయం సాధించింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్తో జరిగిన మ్యాచ్లో 6 వికెట్ల తేడాతో సూపర్ విక్టరీ సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన పాక్.. 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌటైంది. ఈ టార్గెట్ని టీమ్ఇండియా 42.3 ఓవర్లలో వికెట్లు 4 కోల్పోయి ఛేదించింది. విరాట్ కోహ్లీ (100లిబీ 111 బంతుల్లో 7 ఫోర్లు) బౌండరీ బాది శతకం పూర్తి చేసుకోవడంతో మ్యాచ్ను ముగించాడు. శ్రేయస్ అయ్యర్ (56బీ 67 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), శుభ్మన్ గిల్ (46బీ 52 బంతుల్లో 7 ఫోర్లు) రాణించారు. రోహిత్ శర్మ (20బీ 15 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. పాక్ బౌలర్లలో షహీన్ షా అఫ్రిది 2, అబ్రార్ అహ్మద్, ఖుల్దిష్ షా ఒక్కో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాక్పై ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకున్నట్లయింది. కోహ్లీకిది వన్డేల్లో 51వ సెంచరీ కావడం విశేషం. ఈ గెలుపుతో భారత్ దాదాపు సెమీస్ చేరగా.. పాక్ నాకౌట్ ఆశలు గల్లంతయ్యాయి.

ఇది ఇలా ఉండగా%ొ% టీమిండియా ఆటగాళ్లలో%ొ% రోహిత్ శర్మ కెప్టెన్ గా తన పాత్ర పోషించాడు. 15 బంతుల్లో 20 పరుగులు చేసి.. అటాకింగ్ గా కనిపించాడు. కానీ%ొ% తొందరగానే రోహిత్ శర్మ ఔట్ అయ్యాడు. రోహిత్ శర్మ ఇన్నింగ్స్ లో ఒక సిక్సర్ అలాగే మూడు బౌండరీలు ఉన్నాయి. అలాగే

తొలుత పాకిస్థాన్ 47 పరుగుల వ్యవధిలో 2 వికెట్లు కోల్పోయింది.

ఆ తర్వాత పాకిస్థాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ (47), సౌద్ షకీల్ (62) 104 పరుగులు జోడించారు. దీంతోమ్యాచ్లో పాకిస్థాన్ తిరిగి పుంజుకుంటుండగా.. అక్షర్ పటేల్ రిజ్వాన్ను అవుట్ చేశాడు. హార్దిక్ పాండ్యా షకీల్ను పెవిలియన్కు పంపాడు. రవీంద్ర జడేజా వెంటనే తయ్యబ్ తాహిర్ (4) ను అవుట్ చేశాడు. సల్మాన్ అఘా,



టీమ్ ఇండియా వైస్ కెప్టెన్ గిల్%ొ% 52 బంతుల్లో 46 పరుగులు చేసి రఫ్ఫాడించాడు. తనదైన కన్సిస్టెన్సీ ని%ొ% కొనసాగించాడు గిల్. తన 46 పరుగుల్లో.. ఏడు బౌండరీలు ఉన్నాయి. అయితే ఇక్కడ టీమిండియా ఓపెనర్లు రోహిత్ శర్మ అలాగే.. గిల్ ఇద్దరు కూడా క్లీన్ బౌల్డ్ అయ్యారు.

అదే సమయంలో నాల్గవ వికెట్ కు వచ్చిన%ొ% శ్రేయస్ అయ్యార్ కూడా మరోసారి తన ఫామ్ కొనసాగించాడు. 67 బంతుల్లో దూకుడుగాడి 56 పరుగులు చేశాడు శ్రేయస్ అయ్యర్. ఇందులో ఐదు బౌండరీలు ఒక సిక్సర్ కూడా ఉంది. అయితే శ్రీయస్ అయ్యర్ అవుట్ అయిన తర్వాత హార్దిక్ పాండ్యా వచ్చి ఒక బౌండరీ కొట్టి అవుట్ అయ్యాడు. కానీ చివరికి విరాట్ కోహ్లీ.. తన ప్రయాణాన్ని కొనసాగించి జట్టును విజయతీరాలకు చేర్చాడు.


అంతకు ముందు టాస్ గెలిచిన పాకిస్థాన్ జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. హర్షిత్ రాణా వేసిన 49.4 ఓవర్కు ఖుష్దిల్ షా (38) ఔటయ్యాడు. దీంతో పాక్ 241 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్ గెలవాలంటే.. 242 పరుగులు చేయాలి

షాహీన్ అఫ్రిది కూడా వెను వెంటనే ఔటయ్యారు. 200 పరుగుల వద్ద పాకిస్థాన్ 7వ వికెట్ కోల్పోయింది.. అనంతరం కుల్దీప్ యాదవ్ వేసిన 46.4 ఓవర్కు నసీమ్ షా (14) ఔటయ్యాడు. నసీమ్ షా.. కోహ్లీకి క్యాచ్ ఇచ్చాడు. హర్షిత్ రాణా వేసిన 49.4 ఓవర్కు ఖుష్దిల్ షా (38) ఔటయ్యాడు.


కాగా.. సౌద్ షకీల్ (62బీ 76 బంతుల్లో 5 ఫోర్లు), మహ్మద్ రిజ్వాన్ (46బీ 77 బంతుల్లో 3 ఫోర్లు) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 3, హార్దిక్ పాండ్య 2, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా తలో వికెట్ పడగొట్టారు.







# ఆంధ్రప్రదేశ్‌ని టెస్లా వరిస్తుందా?




**ఇండియాలో పెట్టుబడులకు మస్క్ రెడీ**
**అర్రులు జాస్తున్న పలు రాష్ట్రాలు**
**ఆంధ్ర ప్రదేశ్‌కే అవకాశాలెక్కువని సమాచారం**

**అంతర్జాతీయం ఈవీ దిగ్గజం టెస్లా సంస్థ భారత్ లోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైందన్న వార్తల నేపథ్యంలో.. అన్ని రాష్ట్రాలు లాబియింగ్ ప్రారంభించాయి. కార్ల తయారీలో మంచి గుర్తింపు ఉన్న టెస్లా పెట్టుబడులు పెడితే.. భవిష్యత్ లో మరిన్ని సంస్థలు వస్తాయనే ఆలోచనతో అనేక రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలతో పాటు ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు.. టెస్లా కోసం అనేక ప్రోత్సహకాలు ఇచ్చేందుకు సిద్ధం అవుతున్నాయి. ఈ సమయంలోనే ఏపీ సీఎం చంద్రబాబు టెస్లాను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరిన్ని వివరాలలోకి వెళితే**

గతంలో ఏపీ సీఎం గా పని చేసినప్పుడు రాష్ట్రానికి కియా పరిశ్రమను తీసుకువచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు సైతం అలాగే బ్రాండెడ్ సంస్థల్ని ఆకర్షించాలని ప్రయత్నిస్తున్నారు. దేశీయ మార్కెట్ సామర్థ్యం భారీగా ఉండడంతో పాటు ఇక్కడి నుంచి ఇతర సమీప దేశాలకు కార్లను ఎగుమతి చేయాలని ప్రణాళికలు రచిస్తున్న టెస్లా.. దేశంలో భారీ పరిశ్రమను నెలకొల్పే అవకాశం ఉంది. దీంతో.. ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి పెరిగేందుకు అవకాశం ఉంది. ఈ కారణంగానే చాలా రాష్ట్రాలు పోటీలు ముందున్నట్లు తెలుస్తోంది.

ఏపీలోని కూటమి ప్రభుత్వంలోని చంద్రబాబు, పవన్ కళ్యాణ్.. యువత, ఉపాధీ అవకాశాల్ని మెరుగుపరుస్తా మని మొదటి నుంచి చెబుతూ వస్తున్నారు. అందుకు తగ్గట్టే.. ఇక్కడి వనరుల్ని, సౌకర్యాల్ని టెస్లా ప్రతినిధులకు వివరించడంతో పాటు.. అవసరమైన భూముల్ని కేటాయించేందుకు సైతం సిద్ధంగా ఉన్నట్లు తెలపనున్నారు. పైగా.. ఏపీకి సుదీర్ఘ సముద్ర తీరం ఉండడంతో.. ఇక్కడి నుంచి విదేశాలకు సైతం కార్లను సులువుగా తరలించే అవకాశాల్ని పరిశీలించమని కోరే అవకాశాలున్నాయి. ఈ బాధ్యతల్ని ప్రభుత్వ ఆర్థిక అభివృద్ధి బోర్డు తీసుకున్నట్లుగా అధికారులు తెలుపుతున్నారు. రాష్ట్రంలో ఉన్న సదుపాయాలతో పాటు భారత్లో అత్యధికంగా విద్యుత్ కార్లు




దక్షిణాధి రాష్ట్రాల్లోనే ఎక్కువనే విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. విద్యుత్ వాహనాల అమ్మకాల గణాంకాలను పరిశీలిస్తే.. దేశంలోని దాదాపు 60% విద్యుత్ కార్ల అమ్మకాలు కేరళ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటకలోనే జరుగుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. ఈ కోణంలో చూసినా కూడా.. టెస్లా సంస్థకు ఆంధ్రప్రదేశ్ ఉత్తమ ఎంపిక అంటున్నారు. అయితే.. 2024 అక్టోబర్లో ఏర్పాటైన టీడీపీ-జనసేనా-బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం టెస్లాతో చర్చలు ప్రారంభించింది. ఇప్పుడే కాదు.. గతంలోనూ ఐటీ మంత్రి నారా లోకేష్ తన అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా సంస్థ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ వైభవ్ తనేజాను కలిసి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. అయితే.. ఇటీవల అమెరికాలో పర్యాటించిన ప్రధాని మోదీతో ఎలాన్ మస్క్ భేటీ తర్వాత టెస్లా.. తన వాహనాల్ని విక్రయించేందు, ఉద్యోగ నియామకాలు సైతం చేపట్టింది.

### కియా విజయవంతం

ఏపీలో విస్తారంగా అందుబాటులో ఉన్న భూములతో పాటు, కొత్త రాష్ట్రంలో అధిక ప్రోత్సహకాలు లభించనున్నట్లు తెలుపుతున్నారు. అలాగే.. కియాను విజయవంతంగా రాష్ట్రంలో ప్లాంట్ ఏర్పాటు చేయించిన నేపథ్యంలో.. టెస్లాకు ఈ ప్రాజెక్టునే ఓ కేస్ స్టడీగా వివరించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెస్లా ఇక్కడ తయారీ యూనిట్ను ప్రారంభించే ముందు ప్రారంభ దశలో కార్లను దిగుమతి చేసుకునేందుకు సైతం అనుమతించాలని రాష్ట్ర సర్కార్ భావిస్తోంది. అయితే.. రాష్ట్ర ప్రభుత్వం టెస్లాతో చర్చించడం ఇదే మొదటిసారి కాదు. 2017 లో చంద్రబాబు నాయుడు.. టెస్లాతో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. రాష్ట్రంలో 4 మెగావాట్ల సామర్థ్యంతో రెండు సౌరశక్తి నిల్వ యూనిట్ల ఏర్పాటుకు సాంకేతిక నైపుణ్యాన్ని విస్తరించేందుకు మస్క్ తో ఒప్పందం కుదిరింది.

### మోడీ అమెరికా పర్యటనలో

అమెరికాకు చెందిన ప్రముఖ విద్యుత్తు కార్ల కంపెనీ టెస్లా తయారీ యూనిట్ను ఏపీకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం రేసులోకి దిగింది. ప్రధాని నరేంద్రమోదీ ఇటీవల అమెరికా పర్యటనలో భాగంగా టెస్లా కంపెనీ అధినేత ఎలాన్ మస్కో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. అనంతరం టెస్లా కార్ల తయారీ యూనిట్ను భారత్లో నెలకొల్పడానికి ఆ కంపెనీ కసరత్తు మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలో ఆ ఈవీ కార్ల తయారీ యూనిట్ను ఏపీలో నెలకొల్పేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. టెస్లాను ఆకర్షించడానికి రాష్ట్ర ఆర్థికాభివృద్ధి సంస్థ (ఈడీబీ) రాష్ట్రంలోని దక్షిణ ప్రాంతంలో పోర్టు కనెక్టివిటీతో ల్యాండ్ బ్యాంక్ను సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.

### ప్రోత్సాహకాలకు భారత్ రెడీ

ఇప్పటికిప్పుడు కార్ల తయారీ యూనిట్ను నెలకొల్పకపోయినా.. పోర్ట్ యాక్సెస్తో టెస్లా రెడీమేడ్ కార్లను దిగుమతి చేసుకోవడానికి వీలుగా అవసరమైన భూమితో పాటు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆఫర్ చేస్తోంది. ఆ తర్వాత క్రమంగా కార్ల తయారీ యూనిట్ను ఏర్పాటు చేసుకునేందుకు టెస్లా కంపెనీకి పూర్తి సహాయ సహకారాలు అందించనుంది. రాష్ట్రంలోని దక్షిణ ప్రాంతంలో టెస్లా కార్ల తయారీ యూనిట్ను ఏర్పాటు చేస్తే దానికి అనుబంధంగా ఆటోమొబైల్ కంపెనీలు, బ్యాటరీ తయారీ యూనిట్లు నెలకొల్పడానికి అవసరమైన ఎకోసిస్టమ్ రెడీగా ఉంది.

### మస్క్కు చంద్రబాబు హామీ

ఆంధ్రప్రదేశ్లో ఈవీ కార్ల తయారీ యూనిట్ను నెలకొల్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎప్పటినుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే టెస్లా ఈవీ కార్ల తయారీ యూనిట్ను ఏపీలో నెలకొల్పేందుకు 2017లోనే ఆ కంపెనీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. రాయలసీమలో 4 మెగావాట్ల సామర్థ్యంతో రెండు సౌరశక్తి నిల్వ యూనిట్ల స్థాపనకు సాంకేతిక నైపుణ్యాన్ని విస్తరిస్తామని టెస్లా కంపెనీ అధినేత ఎలాన్ మస్క్ హామీ ఇచ్చారు. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఇటీవల తన అమెరికా పర్యటనలో భాగంగా టెస్లా కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ వైభవ్ తనేజాను కలిసి ఏపీలో టెస్లా ఈవీ కార్ల తయారీ యూనిట్ నెలకొల్పే అంశంపై చర్చలు జరిపారు. ఇప్పుడు ప్రధాని మోదీ అమెరికా పర్యటనతో భారత్లో అడుగు పెట్టేందుకు టెస్లా సిద్ధమైంది. దీంతో కూటమి ప్రభుత్వం మరోసారి ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

బి.వి.రమణ, 94407 40015

## ఏ ధరలో అంటే...




టెస్లా కార్లు ఏ ధరలో దేశీయంగా తీసుకొస్తారనే దానిపై ఆసక్తి నెలకొంది. ఈ విషయంపై గ్లోబల్ క్యాపిటల్ మార్కెట్ కంపెనీ సీఎల్ఎస్ఏ ఓ నివేదికను విడుదల చేసింది. దిగుమతి సుంకాన్ని 20 శాతం కంటే దిగువకు తీసుకొచ్చినా టెస్లాలో చౌకైన కారు ధర రూ.35 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఉంటుందని అంచనా వేసింది. ప్రస్తుతం అమెరికాలో టెస్లా తన చౌకైన మోడల్ 3 కారు దాదాపు 35 వేల డాలర్లు (సుమారు రూ.30.4 లక్షలు)గా ఉందని సీఎల్ఎస్ఏ తన నివేదికలో తెలిపింది. భారత్లో దిగుమతి సుంకాల్ని 15-20 శాతానికి తగ్గించడంతో పాటు, రోడ్ ట్యాక్స్, బీమా వంటి అదనపు ఖర్చులు కలిపితే ఈ మోడల్ ధర 40 వేల డాలర్లు (సుమారు రూ.35-40 లక్షలు)గా ఉండొచ్చని పేర్కొంది. దేశీయంగా మహీంద్రా ఎక్స్ఈవీ 9ఈ, హ్యుందాయ్ ఇ-క్రెటా, మారుతీ సుజుకీ ఇ-విటారా.. వంటి దేశీయ ఈవీ తయారీ సంస్థలు విక్రయించే మోడళ్లతో పోలిస్తే ధర 20-50 శాతం ఎక్కువే. కాబట్టి ప్రైస్ సెగ్మెంట్లో భారత్లోని ఈవీ సంస్థలకు ఇది పోటీగా నిలిచే అవకాశం లేదని నివేదిక అభిప్రాయపడింది.

## ఏపీకి తరలి రండి



తాజాగా అమెరికా ఆస్టిన్ లోని టెస్లా కేంద్ర కార్యాలయాన్ని లోకేశ్ సందర్శించారు. అంతర్జాతీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగంలో ముందంజలో ఉన్న టెస్లా ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి గల అవకాశాలపై టెస్లా సీఎఫ్ఓ వైభవ్ తనేజాతో లోకేశ్ భేటీ అయ్యారు. చంద్రబాబు నేతృత్వంలో 2029 నాటికి ఏపీలో 72 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి లోకేశ్ వెల్లడించారు. తమ లక్ష్యసాధనకు టెస్లా సహాయ, సహకారాలు అవసరమని కోరారు. ఎలక్ట్రికల్ వెహికల్స్ తయారీ, రెన్యువబుల్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ రంగాలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని వెల్లడించారు. అనంతపురం జిల్లాలో టెస్లాఈవీ తయారీ, బ్యాటరీ ఉత్పత్తుల యూనిట్ల ఏర్పాటుకు వ్యూహాత్మక ప్రదేశంగా ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సౌరశక్తి నిల్వ వ్యవస్థలు, ముఖ్యంగా స్మార్ట్ సిటీలు, గ్రామీణ విద్యుదీకరణకు సౌర ఫలకాలను అమర్చడంలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్త ఈవీ ఛార్జింగ్ నెట్వర్కు అభివృద్ధి చేయడం, సూపర్చార్జింగ్ టెక్నాలజీ అమలులో టెస్లా పాలుపంచుకోవాలని కోరారు. ఆర్ అండ్ డీ, ఇన్నోవేషన్లో కీలక పాత్ర పోషిస్తూ, స్థిరమైన ఇంధన పరిష్కారాలపై దృష్టి సారించిన టెస్లా ఆంధ్రప్రదేశ్లో టెక్నాలజీ పార్కులను ఏర్పాటు చేయాలని టెస్లా %జఖీూ%కు లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిక్ వాహనాలు, క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్, బ్యాటరీ స్టోరేజిలో తమ సంస్థ గ్లోబల్ లీడర్ గా ఉందని వైభవ్ తనేజా తెలిపారు. ఇంటి నుండి గ్రిడ్ వరకూ బ్యాటరీ పవర్ స్టోరేజీ పరికరాలు, సోలార్ ప్యానల్స్, సోలార్ షింగిల్స్, డ్రైవింగ్ ఇన్నొవేషన్, మోడల్ -3, పవర్ వాల్ వంటి ఉత్పత్తుల ద్వారా ఇంధనరంగంలో స్థిరమైన వృద్ధి సాధిస్తున్నట్లు వివరించారు.

# 2047నాటికి చట్టసభల్లో సైతం మహిళల ప్రాతినిధ్యం




**ప్రధాని మోడీ ప్రధాన టార్గెట్ అదే**

**బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి**

రాజమండ్రి: మహిళలు, యువత, రైతులు, పెట్టుబడులు ప్రధాన అంశాలుగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ రూపకల్పన చేశారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. 2047నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని అన్నారు. ఇవాళ(ఆదివారం) రాజమండ్రిలో పురందేశ్వరి పర్యటించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడారు. మోదీ లక్ష్యాలకు అణుగుణంగా 50లక్షల 60వేల కోట్ల రూపాయల పైచిలుకు కేంద్ర బడ్జెట్ ఉందని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను గౌరవించడమే కాకుండా ఆయన ఆలోచనలకు అనుగుణంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఎన్డీయేదని ఉద్ఘాటించారు. చట్టసభల్లో సైతం మహిళల ప్రాతినిధ్యం పెంచేవిధంగా నిర్ణయం తీసుకున్న ఘనత మోదీకే దక్కుతుందని చెప్పారు. యువతకు, రైతులకు మేలు జరిగే విధంగా బడ్జెట్లో కేటాయింపులు జరిగాయని దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు.

# ఎస్ఎల్‌బిసి టన్నల్‌లోకి ఎన్డిఆర్ఎఫ్ బృందం



అచ్చంపేట మేజర్ న్యూస్ : అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలో గల దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్బీసీ టన్నల్ లో శనివారం ఉదయం జరిగిన ఘటనలో 14 కిలోమీటర్ల లోపు సొరంగం పనులు నిర్వహిస్తుండగా స్వరంగానికి ఉన్న రాక్ బోల్ట్ లు ఊడిపోవడంతో

- **శనివారం రాత్రి నుంచి ముమ్మరంగా కొనసాగుతున్న సహాక చర్యలు.**
- **సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రులు.**

మట్టిలో కురుకపోయిన ఎనిమిది మంది సిబ్బంది కోసం శనివారం రాత్రి ఎండ్ ఇయర్ ఆఫ్ బృందం ఎస్ ఎల్ బి సి సొరంగం లోకి వెళ్ళి సహక చర్యలు కొనసాగిస్తున్నారు. జిల్లా యంత్రాంగం, కలెక్టర్, ఎస్పీ టన్నల్ సమీపంలో ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు సమీపంలో మంత్రి జూపల్లి, ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సంబంధిత అధికారులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరియు జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ రఘునాథులతో ఉన్నతాధికారులతో సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు. ఎస్ ఎల్ బి సి టన్నల్ కాల్వ ప్రమాద ప్రాంతంలో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. అధికార యంత్రాంగం ఎన్టీఆర్ %ట% సింగరేణి యంత్రాంగం సొరంగం లో చెక్కుకున్న కార్మికులను కాపాడే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. హైడ్రా కమిషనర్ రంగనాథన్ మంత్రి జూపల్లి మరియు ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సొరంగం లో చిక్కుకున్న సహక చర్యలను చేపట్టాలని కార్మికులకు ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని, సురక్షితంగా రక్షించాలని, ఎన్టీఆర్ బృందాన్ని సింగరేణి బృందాన్ని కోరుతున్నారు.





# గ్రూప్-2 పరీక్షకు 92 శాతం మంది హాజరు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తెలిపింది. ఆదివారం నిర్వహించిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 92,250 మంది అభ్యర్థుల్లో 86,459 మంది హాల్టికెట్లు డౌన్లోడ్ చేసుకోగా.. వారిలో 92శాతం మంది హాజరయ్యారని అధికారులు వెల్లడించారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ప్రభావం :** గ్రూప్-2 ప్రధాన పరీక్షను వాయిదా వేయాలని ప్రభుత్వం సూచించినా ఏపీపీఎస్సీ మాత్రం యథావిధిగా పరీక్ష నిర్వహించింది. పరీక్ష రాసే అభ్యర్థులు డిగ్రీ పూర్తిచేసిన వారని, వాయిదా వేస్తే అది శాసనమండలి ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని ఏపీపీఎస్సీ కార్యదర్శి శనివారం సాయంత్రం ప్రభుత్వానికి లేఖరాశారు. శాసనమండలి ఎన్నికలు నిర్వహించే కేంద్ర ఎన్నికల సంఘం పరిధిలోనే ఏపీపీఎస్సీ ఉన్న విషయాన్ని అందులో గుర్తుచేశారు. వాయిదా నిర్ణయం డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులను ప్రభావితం చేస్తుందన్న విషయాన్ని అందులో పేర్కొన్నారు.

# అసెంబ్లీకి రానున్న వైఎస్ జగన్!

## ఈసారి ఎన్ని రోజులు ఉంటారో?



అమరావతిః మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ అసెంబ్లీకి వస్తే చూడాలని సొంత పార్టీ నేతలతో పాటు కూటమి నేతలు సైతం ఎంతో గానో ఎదురుచూస్తున్నారు. చివరిగా ఆయన ఏడు నెలల క్రితం అసెంబ్లీకి వచ్చారు. అప్పటి నుంచి తిరిగి అసెంబ్లీలో అడుగుపెట్టలేదు. ఎందుకు రావడం లేదు అని మీడియా ప్రతినిధులు ఏమైనా ప్రశ్నిస్తే, తనకి ప్రతిపక్షం కావాలంటూ చిన్నపిల్లోడిలా మారాం చేస్తూ కూర్చున్నారు. అంతే కాకుండా అసెంబ్లీ సమావేశాల సమయంలో తాను ప్రెస్మీట్లో మాట్లాడతానని, ప్రశ్నిస్తానని చెప్పుకొచ్చారు. తద్వారా తనకు ఎక్కువ టైమ్ మాట్లాడటానికి అవకాశం ఉంటుందని అన్నారు. కానీ అవేవీ కూడా ప్రజలకు ఆయనను దగ్గర చేయలేకపోయాయి. ఆయన ఎన్ని ప్రెస్మీట్లు పెట్టినా అవి వర్కౌట్ అవ్వలేదు. దీంతో ఎట్టకేలకు వైఎస్ జగన్ అసెంబ్లీకి రావడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. 24వ తేదీ (సోమవారం) ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. ఆ సమయానికి సభకు హాజరు కావాలని వైఎస్సార్సీపీ శాసనసభాపక్షం నిర్ణయించింది. పార్టీ ఎమ్మెల్యేలు సోమవారం ఉదయం 9 గంటలకు తాడేపల్లిలోని జగన్ క్యాంపు కార్యాలయానికి రావాలంటూ వైఎస్సార్సీపీ అధిష్ఠానం సూచించింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్కడి నుంచి అసెంబ్లీకి వెళ్లనున్నట్లు సమాచారం.జగన్ మోహన్ రెడ్డి చివరిసారిగా గతేడాది జులైలో అసెంబ్లీ సమావేశాలప్పుడు రెండు రోజులు వచ్చారు. తర్వాత నవంబరులో జరిగిన అసెంబ్లీ సమావేశాలకు జగన్ హాజరు కాలేదు. ఇక ఇప్పుడు కూడా గవర్నర్ ప్రసంగం తర్వాతి రోజు నుంచి అసెంబ్లీకి హాజరవుతారా లేదా గతంలో మాదిరే చేస్తారా అన్నది స్పష్టత లేదు. మరోవైపు జగన్ రాకుండా ఎమ్మెల్యేలను మాత్రం సభకు పంపించే అవకాశం ఉందని వైఎస్సార్సీపీ వర్గాలు చెబుతున్నాయి. నవంబరులో ఓ వైపు అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగా, వైఎస్ జగన్ తన క్యాంపు కార్యాలయం నుంచి మీడియా ద్వారా మాట్లాడారు. తర్వాత కూడా అదే పద్ధతిలో తాను అసెంబ్లీకి వెళ్లకుండా మీడియా ద్వారానే మాట్లాడతానంటూ అప్పట్లో ప్రకటించారు. ఈ నెల 6వ తేదీన కేవలం ఎంపిక చేసుకున్న మీడియా ప్రతినిధులను మాత్రమే క్యాంపు కార్యాలయానికి జగన్ పిలిపించుకున్నారు. అప్పుడు కూడా అసెంబ్లీలో వాళ్ల ముందుకు వెళ్లే మాట్లాడాలా ఏంటి? ఇదే విధంగా ఇక్కడే మీడియా ద్వారా మాట్లాడతానని అన్నారు. వాళ్లనే సమాధానం చెప్పమనండి అంటూ ప్రకటించారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపై సర్వత్రా ఆసక్తి

- **తొలిసారి పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమైన కూటమి**
- **- దాదాపు 3 వారాల పాటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించే యోచనలో సర్కారు**

అమరావతిః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. సోమవారం నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలకు సర్వం సిద్ధం చేసింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించాక సభ వాయిదా పడనుంది. అనంతరం జరిగే శాసనసభ సలహా కమిటీ సమావేశం (%దీూజ%)లో అసెంబ్లీ ఎన్నిరోజులు నడపాలన్నది నిర్ణయించనున్నారు. ఎన్నికల హామీల అమలుకు ప్రాధాన్యం ఇస్తూ ఈ నెల 28వ తేదీన 2025-26వార్షిక బడ్జెట్ను ఉభయ సభల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. దాదాపు 3 వారాల పాటు బడ్జెట్ సమావేశాలు నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

15% వృద్ధి సాధనే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. ఉదయం 10 గంటలకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. గత ఎనిమిది నెలల్లో ప్రభుత్వం సాధించిన ప్రగతి, అందిస్తున్న సంక్షేమం, 2047 లక్ష్యాలు, ఆర్థిక ఇబ్బందులు తదితర అంశాలపై గవర్నర్ ప్రసంగం ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 28వ తేదీన 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ను చట్టసభలకు సమర్పించనున్నారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లుగా బడ్జెట్ రూపకల్పన చేసినట్లు సమాచారం. 15% వృద్ధి సాధనే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పనపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. కిందటి ఏడాది సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడంతో తొలుత ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ను పాత ప్రభుత్వం సభకు సమర్పించింది.

రాష్ట్ర నావకు ఒక దిక్సూచిలా బడ్జెట్: ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు, అప్పులు ఇతరత్రా అంశాల కారణంగా మరో నాలుగు నెలల కాలానికి ఓట్ ఆన్ అకౌంట్ను సమర్పించింది. రాష్ట్ర నావకు ఒక దిక్సూచిలా నిలిచి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను, అభివృద్ధిని గాడిన పెట్టడంలో ఈ నెల 28న ప్రవేశపెట్టే పూర్తి స్థాయి వార్షిక బడ్జెట్ ఎంతో కీలకం కానుంది. ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు, మేనిఫెస్టోలో అంశాలకు ఈ బడ్జెట్లో స్థానం కల్పించాల్సి ఉన్నందున, అందుకు తగ్గట్టుగా దీనిని రూపొందించినట్లు తెలుస్తోంది. హామీల అమలుకు తగ్గట్టుగా వనరుల సమీకరణ ఇక్కడ కీలకం కానుంది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈ అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది.

కేంద్ర పథకాలను వీలైనంతగా వినియోగించుకుని: ముఖ్యమంత్రి ఆర్థికశాఖ అధికారులతోను, ఆర్థిక మంత్రితోను బడ్జెట్ రూపకల్పనపై ఇప్పటికే పలుమార్లు సమావేశమయ్యారు. ఆ తర్వాత ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్ని ప్రభుత్వశాఖలకు సంబంధించిన మంత్రులు, ఆయా శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో బడ్జెట్ ప్రతిపాదనలపై కూలంకషంగా చర్చించారు. ఆయా శాఖల్లో వారి ప్రాధాన్యాలపై చర్చించారు. రాష్ట్ర ఆర్థిక చిత్రం పరిమితులు ప్రకారం బడ్జెట్ రూపకల్పన చేసినట్లు సమాచారం. శాఖల వారీగా వారి ప్రాధాన్యాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ఆర్థిక చిత్రం పరిమితులు కూడా తెలుపుతూ ఎన్నికల హామీల ప్రకారం బడ్జెట్ రూప కల్పన, అందుకు తగ్గట్టుగా కేటాయింపులు ఉండనున్నట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రాయోజిత పథకాలను వీలైనంతగా వినియోగించుకుని కేంద్రం నుంచి నిధులు రాబట్టాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉంది. విద్యా, వైద్య శాఖల ద్వారా కేంద్రం నుంచి అదనపు నిధులు లభించవచ్చని అంచనా వేస్తున్నారు.

**అసెంబ్లీ సమావేశాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు - రాకపోకలు, ప్రవేశాలపై నిబంధనలు**

సూపర్ సిక్స్ పథకాలకు కేటాయింపులు: గత ఏడాది జూన్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేస్తుండటంతో పాటు దీపం-2, అన్న క్యాంటీన్లు ఇప్పటికే ప్రారంభించింది. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం భవిష్యత్తు ఆదాయాలను వాడేయటంతో పాటు మూలధన వ్యయానికి ఖర్చు చేయకపోవడంతో ఆర్థిక వ్యవస్థ గాడి తప్పింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉచిత ఇసుక విధానం అమలు చేయడంతో ఆదాయం తగ్గింది. పోలవరం, అమరావతి ప్రాజెక్టులకు కేంద్రం సాయం చేయడం కొంతమేర ఊరటనిచ్చింది. ఈ ఏడాది నుంచి సూపర్ సిక్స్ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నందున బడ్జెట్లో అందుకు తగ్గ కేటాయింపులపై కీలకం కానున్నాయి.

తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు వంటి పథకాలను ఈ ఏడాది నుంచి శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపులు చేయడం సర్కారుకు సవాల్గా మారింది. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రమే సాయం చేస్తున్నందున మిగిలిన ప్రాజెక్టులైన హంద్రీనీవా, వెలిగొండ, చింతలపూడి ఎత్తిపోతల, వంశధార, మహేంద్రతనయ, గాలేరు నగరి తదితర ప్రాజెక్టులతో పాటు ఇతర ప్రాజెక్టులకు నిధులు అవసరం ఉంది. ప్రధానంగా ప్రాజెక్టుల నిర్వహణ నిధులు, గోదావరి, కృష్ణా కరకట్టలు, డెల్టా కాలువల ఆధునికీకరణకు ఖర్చు చేయాల్సి ఉంది.

సభకు వచ్చే ఆలోచనలో వైఎస్సార్సీపీ: ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ప్రతిపక్షం లేకపోవటంతో ఆ పాత్ర కూడా అధికారపక్షమే పోషించాల్సిన పరిస్థితి నెలకొంది. గవర్నర్ ప్రసంగం వరకూ వస్తానని వైఎస్సార్సీపీ ప్రకటించటం కూడా అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకు వేసిన ఎత్తుగడే అనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. గవర్నర్ ప్రసంగం సాకుతో ఒకసారి సభకు హాజరై సంతకం పెడితే మరో 60 రోజుల వరకూ హాజరుకాకున్నా ఏం కాదనే భావనలో జగన్ ఉన్నట్లు తెలుస్తోంది. జగన్ మినహా మిగిలిన 10 మంది సభ్యులు సభకు వచ్చే ఆలోచనా ఆ పార్టీ చేస్తోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కనీసం బీఏసీ సమావేశానికి కూడా వైఎస్సార్సీపీ హాజరు కాలేదు.




24 అంశాలపై చర్చించేందుకు సిద్ధం: సభలో చర్చించేందుకు మొత్తం 24 అంశాలను అధికారపక్షం సిద్ధం చేసింది. ఇందులో ప్రధానంగా 8 నెలల ప్రభుత్వ విజయాలు, పోలవరం-బనకచర్ల అనుసంధానం, ప్రజా రాజధాని అమరావతి, రహదారుల నిర్మాణం మరమ్మతులు, ఆర్ అండ్ బి, దావోస్ పర్యటన, పెట్టుబడులు యువతకు ఉపాధి, స్వర్ణాంధ్ర విజన్ 2047, ఇండస్ట్రీయల్ పాలసీ, ఐటీ పాలసీ వంటి అంశాలు ఉన్నాయి. గత ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించి కుంభకోణాలు, అటవీ భూములు, మఠ భూములు, రెవిన్యూ భూములు కబ్జా, మద్యం కుంభకోణం, కాకినాడ పోర్టు కుంభకోణం, అటవీ భూముల కుంభకోణం వంటి అంశాలపైనా చర్చించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

పెండింగ్ బకాయిలు-చెల్లింపు, వాట్సాప్ గవర్నన్స్ 161 సేవలతో మన మిత్ర, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లింపులు, విద్యారంగం బలోపేతానికి చర్యలు, రెవెన్యూ సదస్సులు పరిష్కరించిన అంశాలు వంటి అంశాలు అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు రానున్నాయి. ధాన్యం, మిర్చి, పత్తి కొనుగోళ్లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రభుత్వ రాయితీలు, ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, గులియన్ బారీ సిండ్రోమ్ (జీబీఎస్), కేంద్ర ప్రయోజిత పథకాలు కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం, గత ప్రభుత్వ నిర్లక్ష్యం, చేనేత పరిశ్రమకు ప్రోత్సాహకాలు, టిడ్కో ఇళ్ల నిర్మాణం అర్హులకు ఇళ్ల పట్టాల పంపిణీ వంటి అంశాలపై ప్రభుత్వం ఉభయ సభల్లో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రకృతి విపత్తులు రెట్టింపు సాయం, రేషన్ బియ్యం అక్రమ రవాణ, గుంటూరు మిర్చి యార్డులో అక్రమాలు, ఐటీడీఏలో సమస్యలు, పంచాయితీరాజ్ రహదారుల నిర్మాణం, జలజీవన్ మిషన్ వంటి అంశాలపైనా దాదాపు 3 వారాల పాటు జరిగే సమావేశాల్లో చర్చించనున్నారు.

పాస్లు ఉంటేనే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతి: అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో రాకపోకలు, ప్రవేశాలపై ఉన్న నిబంధనల్ని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మీడియా, విజిటర్లు, పోలీసు సిబ్బందికి ప్రత్యేక పాస్లు జారీ చేశారు. భద్రతా కారణాల రీత్యా పాస్లు ఉన్నవారిని మాత్రమే అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతిస్తారు. అసెంబ్లీ, మండలిలో వేర్వేరు ప్రాంతాలకు వెళ్లేలా వివిధ కలర్ కోడ్లతో పాస్లు జారీ చేశారు. భద్రతా కారణాల రీత్యా సభ్యుల పీఏలు, వ్యక్తిగత సిబ్బందిని తీసుకురావొద్దని సభాపతి కార్యాలయం స్పష్టం చేసింది.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వై. అశోక్ కుమార్ ను గెలిపించండి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉపాధ్యాయుల సమస్యలపై అవగాహన ఉన్న వై అశోక్ కుమార్ ను టీచర్స్ ఎమ్మెల్సీగా గెలిపించాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కోరారు. కరీంనగర్ నిజామాబాద్ మెదక్ అదిలాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఆయన ఆదివారం ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట ప్రెస్ క్లబ్ ప్రెస్ మీట్ లో ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడారు. సుమారు 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన ఉందని వారి సమస్యల పరిష్కారానికి నిరంత౯రం కృషి చేసిన ఉపాధ్యాయ సంఘం నాయకుడు వై అశోక్ కుమార్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో సైతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం నిరంతరం పోరాటం చేసిన ఘనత వై అశోక్ కుమార్ ది అని అన్నారు. టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ వద్ద డబ్బులు లేకపోవచ్చు కానీ ఉపాధ్యాయుల సమస్యలపై అవగాహన ఉందని అలాంటి వ్యక్తి కౌన్సిల్ ఉంటే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాగలరని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు ముస్త్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంగారు... మీలో పౌరుషం చచ్చిపోయిందా?

- **అవినీతి కేసుల్లో ఆధారాలున్నా కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?**
- **ఢిల్లీలో కేసీఆర్ కాంగ్రెస్ తో డీల్ చేసుకున్నందుకు చేష్టలుడిగిపోయారా?**
- **బీజేపీని అణిచివేయడానికి కాంగ్రెస్ తో లోపాయికారీ ఒప్పందం చేసుకుంటారా?**
- **ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ బీజేపీయే**
- **రేవంత్ రెడ్డిసహా ఏ కాంగ్రెస్ నాయకుడైనా ప్రజా సమస్యపై జైలుకు వెళ్లారా?**
- **కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో పౌరుషం, చీము నెత్తురు చచ్చిపోయినట్లుందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచిర్యాల జిల్లా చెన్నూరు విచ్చేసిన బండి సంజయ్ మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.... మీలో పౌరుషం చచ్చిపోయిందా? చీము నెత్తురు లేదా? ఆనాడు మీ బిడ్డ పెళ్లినాడు కేసీఆర్ ప్రభుత్వం అక్రమంగా మిమ్ముల్ని అరెస్ట్ చేయించి జైల్లో వేయించిందన్నవ్ కదా? మిత్తీతో సహా చెల్లిస్తానని చెప్పినవ్ కదా? మరి ఈనాడు మీరే సీఎంగా ఉన్నారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఫార్ములా ఈ రేసు స్కాముల్లో కేసీఆర్ కుటుంబ పాత్ర ఉందని, ఆధారాలున్నాయని మీరే స్వయంగా చెప్పారు కదా? 14 నెలలైనా ఎందుకు అరెస్ట్ చేయలేదు? మీలో నిజంగా పౌరుషం చచ్చిపోయిందా? లేక ఢిల్లీలో కేసీఆర్ కాంగ్రెస్ పెద్దలతో డీల్ కుదుర్చుకున్నందున



తెలంగాణలో బలపడుతున్న బీజేపీని అణిచివేయడానికి బీఆర్ఎస్ తో కలిసి లోపాయికారీ ఒప్పందం చేసుకుని కేసులు నీరుగారుస్తున్నారా?" అని ప్రశ్నించారు. దేశంలో అధికార పార్టీకి అభ్యర్థులు కరువైన పరిస్థితి కాంగ్రెస్ కే దక్కింది. పోటీ చేసే వాళ్లు లేకపోవడంతో బయట నుండి తెచ్చిన వ్యక్తిని గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా నిలబెట్టారు. మిగిలిన రెండు స్థానాలకు అభ్యర్థులే దొరకలేదు. బీఆర్ఎస్ ఏకంగా పోటీ నుండి తప్పుకునే కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేస్తోంది. ఎందుకంటే బీఆర్ఎస్ స్కాంల్లో అరెస్ట్ కాకుండా ఉండేందుకు కాంగ్రెస్ తో లోపాయికారీ ఒప్పందం చేసుకుంది. ఫలితంగా కాళేశ్వరం, ఫాంహౌజ్ డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ రేసు కేసుల్లో బీఆర్ఎస్ నేతల పాత్ర ఉన్నట్లు అన్ని ఆధారాలున్నాయని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాళ్లను అరెస్ట్ చేయకుండా కాపాడుతున్నారు. కేసీఆర్ సైతం ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో డీల్ మాట్లాడుకుని రావడంతోనే ఆ కేసులన్నీ నీరుగారిపోతున్నాయి. రేవంత్ రెడ్డిని ఆనాడు కేసీఆర్ జైలుకు పంపారు. బిడ్డ పెండ్లిరోజు అరెస్ట్ చేసి లోపలేశారు. మరి కేసీఆర్ కుటుంబం పెద్ద ఎత్తున స్కాములు చేసినా ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. రేవంత్ రెడ్డికి చీము, నెత్తురు, పౌరుషం చచ్చిపోయిందా? తెలంగాణలో బలపడుతున్న బీజేపీని అణిచివేయడానికి బీఆర్ఎస్ తో చేతులు కలపడం సిగ్గు చేటు. 14 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలను నట్టేట ముంచారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నరు. నెలానెలా రూ.4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామన్నరు. 14 నెలలుగా రూ.56 వేల బాకీ పడ్డారు. రుణమాఫీ సగం మందికి ఇవ్వనేలేదు. రైతు భరోసా అతీగతీ లేదు.

సూటిగా అడుగుతున్నా. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటేస్తే 14 నెలల పాలనలో మీకు ఏమిచ్చింది? 6 గ్యారంటీలను అమలు చేయలేదు. కొత్త రేషన్ కార్డు లేదు. ఒక్క ఇల్లు ఇయ్యలే. ఒక్క కొత్త పెన్షన్ ఇయ్యలే. ఒక్క సమస్యను పరిష్కరించలేదు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోవాలని సొంత పార్టీ నేతలే భావిస్తున్నారన్నారు.

# కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపిస్తోంది

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: టీచర్ల విషయంలో 317జీవోను, జరిగిన అక్రమాలను సవరిస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇంతవరకు సవరించలేదనీ ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నాయనీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ కూడా 15 నెలలుగా అందడం లేదు.చివరికి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు బెనిఫిట్స్ రావాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చింది. హెల్త్ కార్డులు ఇతర సమస్యల గురించి మనం చెప్పాల్సిన అవసరం లేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపి మోసం చేసింది.మోసం చేసిన పార్టీకి ఓటు వేద్దామా ? పోరాటం చేయగలిగిన సత్తా ఉన్న బిజెపికి ఓటు వేద్దామా ఆలోచించండి.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డిలో మీడియాయతో మాట్లాడిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు.



# అధికారులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమీక్ష



అమరావతి : ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ఫిబ్రవరి 24 తెరలేవనుంది. ఈ నేపథ్యంలో, అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సాయంత్రం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రేపు ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి హాజరుకావాలని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యేల పీఏలకు పాస్ లు ఉండవని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు వచ్చే సందర్శకులను అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించబోరని వెల్లడించారు. అసెంబ్లీ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పోలీసులను ఆదేశించారు కాగా, అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా పాయింట్ ను, కొత్తగా నిర్మిస్తున్న క్యాంటీన్ ను స్పీకర్ అయ్యన్న పాత్రుడు నేడు పరిశీలించారు.

## అడివిశేష్ 'మెన్షన్ హౌస్ మల్లేష్'



శ్రీనాథ్ మాగంటి, గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలలో బాల సతీష్ దర్శకత్వంలో కనకమేడల ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజేష్ నిర్మిస్తున్న సినిమా 'మెన్షన్ హౌస్ మల్లేష్'. ఇప్పటికే విడుదలలై ఈ సినిమా ఫస్ట్ లుక్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా హీరో అడివి ఈ సినిమా ఫస్ట్ సింగిల్ బంగారి బంగారి సాంగ్ ని లాంచ్ చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి ఈ పాటని లవ్లీ మెలోడీగా కంపోజ్ చేశారు. హరిణి ఇవటూరి సోల్ ఫుల్ వోకల్స్ ప్లజెంట్‌గా వుంది. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అద్భుతంగా వున్నాయి. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ చాలా బ్యూటీఫుల్‌గా వుంది. ఈ చిత్రానికి ప్రముఖ టెక్నిషి యన్స్ పని చేస్తున్నారు. సురేష్ బొబ్బిలి మ్యూజిక్ అందిస్తున్నారు.


## 'బరాబర్ ప్రేమిస్తా' నుంచి సాగే మాస్ సాంగ్



ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ నటిస్తున్న కొత్త సినిమా 'బరాబర్ ప్రేమిస్తా'. ఈ చిత్రానికి సంపత్ రుద్ర దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్ నిర్మిస్తున్నారు. మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘనా ముఖర్జీ హీరోయిన్‌గా నటిస్తోంది. అర్జున్ మహీ ("ఇష్టంగా" ఫేమ్) ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఇది వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో అంచనాల్ని పెంచేశాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ మాస్ బీట్ సాంగ్‌ను ప్రముఖ నిర్మాత దిల్‌రాజు రిలీజ్ చేశారు. 'రెడ్డి మామ' అంటూ హుషారుగా సాగే ఈ పాటను సురేష్ గంగుల రచించారు. నకాష్ అజిజ్, సాహితి చాగంటి ఆలపించగా.. ఆర్ఆర్ ధృవణ్ మంచి ఊపున్న బీట్‌ను అందించారు.

## 'పతంగ్' నుంచి ట్రెండీ సాంగ్ హవ.. హవ..

ఇప్పటి వరకు ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి వుంటారు. కాని అందరిలో ఎంతో మమేకమైన పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్'. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో



ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రెండీ సాంగ్ హవ హవ అనే లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు మేకర్స్. సంగీత దర్శకుడు జోస్ జిమ్మి స్వరాలు సమకూర్చిన ఈ పాటకు ఆయనే సాహిత్యం సమకూర్చి ఆలపించాడు. సినిమాలో ఈ సాంగ్ ఎంతో యూత్‌ఫుల్‌గా నేటి ట్రెండీగా ఉంటుంది. ఇక చిత్రం గురించి నిర్మాతలు మాట్లాడుతూ ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన పాటలకు చిత్ర టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈ సినిమా థియేటర్‌లో యూత్‌ఫెస్టివల్‌లా వుంటుంది. కొత్తవాళ్లతో చేసిన మా సినిమా కొత్తగా వుండటంతో పాటు చాలా పెద్ద సినిమా క్వాలిటీతో వుంటుంది అన్నారు. ఈ సినిమాకు కథే హీరో. ఈ చిత్రానికి జోస్ జిమ్మి అద్భుతమైన పాటలు ఇచ్చాడు.

## మార్చి 7న 'జిగేల్'

త్రిగుణ్, మేఘా చౌదరి జంటగా మల్లి యేలూరి దర్శకత్వం వహిస్తున్న కామెడీ థ్రిల్లర్ 'జిగేల్'. ఈ చిత్రాన్ని Dr Y. జగన్ మోహన్, నాగార్జున అల్లం టాప్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈ మూవీ టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటికే సాంగ్స్ ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమా మ్యూజికల్ హిట్ అయ్యింది. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. మార్చి 7న సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ప్రముఖ హాస్యనటులంతా ముఖ్య పాత్రల్లో రూపొందుతున్న 'జిగేల్' మాస్ క్లాస్ ఆడియన్స్ అంతా రెండున్నర గంటల పాటు ఎంజాయ్ చేస్తారని, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించామని నిర్మాతలు డా.వై. జగన్ మోహన్, నాగార్జున అల్లం తెలిపారు. ప్రముఖ ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు ఈ సినిమాకి పని చేయడం జరిగింది. ఆనంద్ మంత్ర మ్యూజిక్ అందిస్తున్నారు. వాసు డీవోపీగా పని చేస్తున్నారు.






## 'అనగనగా' హార్ట్ వార్మింగ్ టీజర్

సుమంత్ లీడ్ రోల్ లో సన్నీ సంజయ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'అనగనగా'. కాజల్ చౌదరి కథానాయిక. రాకేశ్ రెడ్డి గడ్డం, రుద్రా మదిరెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ తెలుగు సంవత్సరాది కానుకగా ప్రేక్షకులను అలరించనుంది. తాజాగా మేకర్స్ ఈ సినిమా టీజర్ ని విడుదల చేశారు. సుమంత్ ఇందులో చిన్నారులకు ఏ విధంగా పాఠాలు బోధిస్తే అర్థమవుతుందో చెప్పే ఉపాధ్యాయుడిగా కనిపించారు. 'నోటితో విసిరి.. చేతులతో ఏరుకునేది ఏంటి' అంటూ సుమంత్ సంధించిన పొడుపు కథ ఆసక్తికరంగా ఉంది. సుమంత్ తన క్లాస్ పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్నారు. కాజల్ చౌదరి, అవసరాల శ్రీనివాస్ ప్రజెన్స్ కూడా ఆసక్తికరంగా వుంది. డైరెక్టర్ సన్నీ సంజయ్ అందరికీ కనెక్ట్ అయ్యే కథని హార్ట్ టచ్చింగ్ గా ప్రజెంట్ చేశారని టీజర్ చూస్తే అర్థమౌతోంది. మ్యూజిక్, కెమరావర్క్ కథలోని ఎమోషన్ ని మరింతగా ఎలివేట్ చేశాయి. థాట్ ప్రొవొకింగ్ అండ్ హార్ట్ వార్మింగ్ గా ప్రజెంట్ చేసిన టీజర్ సినిమాపై క్యురియాసిటీని పెంచింది.

## రామ్ పోతినేనిని కలిసిన ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

ఉస్తాద్ రామ్ పోతినేని కథానాయకుడిగా యంగ్ అండ్ టాలెంటెడ్ మహేష్ బాబు పి దర్శకత్వంలో టాప్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ ఓ సినిమా నిర్మిస్తోంది. నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. అందుకని రామ్22ను వర్కింగ్ టైటిల్‌గా వ్యవహరిస్తున్నారు. ఇటీవల రాజమండ్రిలో సెకండ్ షెడ్యూల్ మొదలైంది. రాజమండ్రిలో



జరుగుతున్న చరామ్22 చిత్రీకరణకు ఏపీ సినిమాటోగ్రఫీ, టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ విచ్చేశారు. రామ్ పోతినేనిని కలిసి ముచ్చటించారు. సుమారు గంట సేపు చిత్రీకరణలో ఆయన ఉన్నారు. రామ్ డ్యాన్సులు తనకు ఇష్టమని ఏపీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. రబ్బరు స్ప్రింగ్ తరహాలో రామ్ అద్భుతంగా డ్యాన్స్ చేస్తారన్నారు. చిత్ర బృందంతోనూ ముచ్చటించిన కందుల దుర్గేష్... ఏపీలో మంచి పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, గోదావరి నదీ తీర ప్రాంతాల్లో చిత్రీకరణలు చేసిన ఘన విజయాలు సాధించాయని, ఈ సినిమా కూడా ఘన విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. రాజమండ్రిలో రెండు వారాల క్రితం సినిమా సెకండ్ షెడ్యూల్ షూటింగ్ మొదలైంది. చిత్రీకరణకు వెళ్లిన రామ్ పోతినేనికి ఎయిర్ పోర్టులో దిగిన తర్వాత ఘన స్వాగతం లభించింది. అరటి గెలలతో తయారు చేసిన భారీ గజమాలతో అభిమానులు వెల్కమ్ చెప్పారు. రామ్ జంటగా భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్నారు.

### 'బూమరాంగ్' డిఫరెంట్ సైకలాజికల్ థ్రిల్లర్-శివకందుకూరి



పలు భాషలలో 34 చిత్రాలకు డీవోపీగా పనిచేసిన ప్రముఖ సినిమాటో గ్రాఫర్ ఆండ్రూ బాబు, అను ఇమ్మాన్యుయేల్, శివ కందుకూరి లీడ్ రోల్స్‌లో నటి స్తున్న 'బూమరాంగ్' సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, My3 ఆర్ట్స్ బ్యానర్‌లపై లండన్ గణేష్, డా. ప్రవీణ్ రెడ్డి వూట్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సితార ఫిల్మ్స్ లిమిటెడ్ లైన్ ప్రొడక్షన్‌ని నిర్వహిస్తోంది. ఈ రోజు మేకర్స్ 'బూమరాంగ్' గ్లింప్స్‌ని లాంచ్ చేశారు. గ్లింప్స్ లాంచ్ కేఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఆండ్రూ మంచి టెక్నిషియన్. తను ఈ సినిమాని డైరెక్ట్ చేస్తున్నారు. తొలి సినిమాకే కర్మ థీమ్ తీసుకున్నాడు. చాలా ఛాలెజింగ్ కాన్సెప్ట్ ఇది. విజువల్స్ చాలా బావున్నాయి.

## 'భైరవం' థీమ్ సాంగ్

అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్, టీజర్ కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో 'భైరవం'మూవీపై హ్యూజ్ బజ్ నెలకొంది. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు, పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ



చిత్రా నికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు. ఈరోజు, మేకర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భైరవం థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఫిబ్ర వరి 26 రానున్న మహా శివరాత్రి శుభ సందర్భంగా విడుదలైన ఈ పాట ఆధ్యాత్మిక శక్తి, డైనమిక్ ఫోర్స్ బ్లెండ్‌తో అదిరిపోయింది. శ్రీచరణ్ పాకాల వండర్, భక్తి రెండింటి కలయికతో సాంగ్ రూపొందించారు. చైతన్య ప్రసాద్ రాసిన సాహిత్యం, శివుని దైవిక సారాన్ని అందంగా ప్రజెంట్ చేసి, లోతుగా ప్రతిధ్వనించే ఎమోషన్స్‌ని అందించింది. ఈ పాటకు శంకర్ మహదేవన్ అద్భుతమైన వోకల్స్ గొప్ప శక్తిని నింపింది. బెల్లంకొండ శ్రీనివాస్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇస్తూ, శివుని ఫియర్, స్ట్రెంత్ రెండిం టినీ కనబరిచారు. అతని ఎక్స్ ప్రెషన్స్, మూమెంట్స్ డివైన్ ఎనర్జీని అం దించాయి. తన పాత్ర శివ తాండవం ప్రేరణ స్ఫూర్తితో మెస్మరైజ్ చేస్తోంది.

## 'మజాకా' ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే క్లీన్ ఎంటర్‌టైనర్ - సందీప్ కిషన్

ఎక్స్‌పీరియన్స్ మజాకా మాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్– సందీప్ కిషన్, త్రినాధ రావు నక్కిన, రాజేష్ దండా, ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ 'మజాకా' ట్రైలర్ లాంచ్. పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ మోస్ట్



ఎవైటెడ్ 30వ చిత్రం 'మజాకా' ఇప్పటికే హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ధమాక బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఎంటర్ టైనింగ్ అండ్ ఎంగేజింగ్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ మాస్ ఎంటర్‌టైనర్ ఎకె ఎంటర్‌టై న్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు, బాలాజీ గుత్తా సహ నిర్మాత. మేకర్స్ ఈ మూవీ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. రావు రమేష్, సందీప్ కిషన్ తండ్రీ కొడుకులు. ఎటువంటి కట్టుబాట్లు, బాధ్యతలు లేకుండా జీవితాన్ని బ్యాచిలర్స్ లా హాయిగా గడుపుతుంటారు. సందీప్‌కు రీతు వర్మపై ప్రేమ కలుగుతుంది, అతని తండ్రి రావు రమేష్ అన్నుని ఇష్టపడతాడు. దీంతో సాఫీగా వున్న వీరి జీవితం ఊహించని మలుపు తిరుగుతుంది. ట్రైలర్ మజాకా మాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ యొక్క గ్లింప్స్ ని అందిస్తుంది, సినిమాలో వుండే వినోదం, ఉత్సాహాన్ని రుచి చూపిస్తుంది. త్రినాధ రావు నక్కిన నలుగురు ప్రధాన పాత్రల చుట్టూ హిలేరియస్ కథను రూపొందించారు, పుష్కలంగా హ్యూమర్ ని క్రియేట్ చేశారు. బాలయ్య బాబు డైలాగ్స్ ట్రైలర్‌కు హ్యూమరస్ ముగింపును ఇస్తుంది.

## 'సారంగపాణి జాతకం' సమ్మర్ రిలీజ్




సకుటుంబ సపరివార సమేతంగా చూడదగ్గ వినోదాత్మక చిత్రాలకి పేరొందిన శ్రీదేవి మూవీస్ పతాకంపై మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించిన పూర్తి నిడివి హాస్య చిత్రం 'సారంగపాణి జాతకం' వేసవి సెలవుల్లో నవ్వులు పంచడానికి సిద్ధంగా ఉంది. ప్రియదర్శి, రూప కొడువాయూర్ జంటగా నటించిన ఈ చిత్రం నుండి ఇటీవల విడుదలైన టైటిల్ సాంగ్ 'సారంగో సారంగా', 'సంచారి సంచారీ' పాటలు ట్రెండ్ అవుతుండగా, టీజర్ లోని మాటలు, హాస్య సన్నివేశాలు అందరి దృష్టిని ఆకర్షించాయి. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' విజయాల తర్వాత భారీ అంచనాల మధ్య మోహనకృష్ణ ఇంద్రగంటి, శ్రీదేవి మూవీస్ కలయికలో మూడో చిత్రంగా విడుదలవ్వనున్న 'సారంగపాణి జాతకం' గురించి నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... వేసవి సెలవుల్లో కుటుంబమంతా కలిసి వెళ్ళి చూసే పరిపూర్ణ హాస్యరస చిత్రం మా 'సారంగపాణి జాతకం'. మా దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి అద్భుతంగా తీశారు. ఇటీవల విడుదలైన టీజర్ లో ప్రేక్షకులకు మా సారంగపాణి ప్రపంచం ఎలా ఉంటుందో పరిచయం చేసాం. సినిమా చిత్రీకరణ, డబ్బింగ్ కార్యక్రమాలు సైతం పూర్తయ్యి పోస్ట్ ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయి.

## 'శివంగి' సెన్సేషనల్ టీజర్



ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలలో దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వంలో ఫస్ట్ కాపీ మూవీస్ బ్యానర్ పై నరేష్ బాబు పి. నిర్మించిన పవర్ ఫుల్ విమెన్ సెంట్రిక్ ఫిల్మ్ శివంగి. జాన్ విజయ్, డాక్టర్ కోయ కిషోర్ కీలక పాత్రల్లో నటించారు. ఇటివలే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ సినిమా 'శివంగి' బోల్డ్ అండ్ సెన్సేషనల్ టీజర్‌ని రిలీజ్ చేశారు. ఒక క్రైమ్ సీన్‌ని ప్రజెంట్ చేస్తూ ఓపెన్ అయిన టీజర్ ఆద్యంతం గ్రిప్పింగ్‌గా సాగింది. వరలక్ష్మి శరత్‌కుమార్‌కు ఆనందిని విచారించడంతో అసలు కాన్ఫ్లిక్ట్ తెరపైకి వస్తుంది. ఆనంది జీవితంలో జరిగిన రెండు ముఖ్య విషయాలు తనని వెంటాడుతాయి.

## డాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్ షో



ఓంకార్ హోస్ట్ గా ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న సెన్సేషనల్ డ్యాన్స్ షో డ్యాన్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్ పేరుకు తగినట్లే రోజు రోజుకూ హీటెక్కుతోంది. సెకండ్ ఎపిసోడ్ నామినేషన్స్ తో కార్యక్రమం మరింత ఉత్కంఠగా మారింది. టాప్ ప్లేస్ కోసం ఎవరు పోటీ పడతారు అనేది ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. గాలి, నీరు, ఆకాశం, అగ్ని, భూమి పేర్లతో పంచభూతాల్లాంటి ఐదుగురు కంటెస్టెంట్స్ విపుల్ కాండ్పాల్, సాధ్వి మజుందార్, బినితా చెత్రీ, షోనాలి మరియు బర్కత్ అరోరా తమ పర్ ఫార్మెన్స్ లు ఆకట్టుకుంటుండగా..వీరికి ఐదుగురు మెంటార్స్ గా మానస్, దీపిక, జాను లైరి, ప్రకృతి, యష్ మాస్టర్ వ్యవహరిస్తున్నారు. డాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్ సెకండ్ ఎపిసోడ్ నామినేషన్స్ ఉత్కంఠ కలిగిస్తూ సాగాయి. టీమ్ ఎర్త్ మెంటార్ ప్రకృతి కంబం.. మానస్ నాగులపల్లి టీమ్ 'ఫైర్' ని నామినేట్ చేసింది. రివేంజ్ గా ప్రకృతి మెంటార్ గా ఉన్న ఎర్త్ ని మానస్ నామినేట్ చేయడం హీట్ పెంచింది. యష్ మాస్టర్, దీపికా జానులైరి 'వాటర్' ను నామినేట్ చేయగా, ప్రతీకారంగా జనులైరి, దీపిక 'ఎయిర్' ను నామినేట్ చేసింది. యశ్ మాస్టర్ 'స్కై' మాత్రం నామినేషన్స్ నుంచి బయటపడింది. ఈ నామినేషన్స్ ప్రక్రియ రాబోయే రోజుల్లో డాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్ మరింత సస్పెన్స్ గా ఉండబోతున్నట్లు హింట్ ఇస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.